ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-7-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 157, పేజీలు : 12 వెల : 6.50


అసెంబ్లీ ఎన్నికలపై ఖర్గే రాజస్థాన్ నేతలతో భేటీ

గెహ్లాట్‌పై కేంద్రమంత్రి పరువునష్టం దావా

9లో

## ● కోర్టు కేసులతో ఆగిన వారికి
# ప్రత్యామ్నాయ స్థలాలు

### రాష్ట్రంలో ఆగస్టు నాటికి 5 లక్షల మంది పేదలకు ఇళ్లు అప్పగింత
### ఇప్పటిదాకా 71,542 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు: సిఎం జగన్



**విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదలకు కోర్టు కేసుల కారణంగా ఇళ్ల స్థలాల పంపిణీ నిలిచిపోయిన చోట ప్రత్నామయ ఏర్పాట్లు యుద్ధప్రతిపాదికన చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. వారికి నివేశన స్థలాలకోసం ప్రత్యేకంగా భూములు గుర్తించాలన్నారు. వారికి పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్లు రానివ్వకూడదని కొన్ని దుష్ట శక్తులు జట్టు కట్టి అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. ఈ విషయంలోనే కాదు పేదల సంక్షేమాన్ని అందించే పథకాలకు ఇబ్బందులుకలిగించాలని చూస్తున్నారు. పేదలు కడుపు కొట్టడానికి అందరు ఏకమవుతున్నారు, పేదలకు సొంత ఇళ్లు రాకూడదని వారి ప్రయత్నం అన్నారు. గట్టి సంకల్పంతో ఇళ్ల నిర్మాణం చేద్దామన్నారు. దీని కోసం న్యాయ పోరాటం విషయంలో వెనుకడుగు వేయకూడదన్నారు. అధికారులు అందించిన సమాచారాన్ని అనుసరించి ఇప్పటికి 4,2,220 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. ఆగస్టు 1 నాటికి 5లక్షల ఇళ్లు పూర్తవుతాయన్నారు. ఇప్పటి వరకు 71,452 టీడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించామని తెలిపారు. ఈ నెలలో మరో 29,496 ఇళ్లను లబ్దిదారులకు అప్పగిస్తామన్నారు. గృహ నిర్మాణం శాఖ, టిడ్కో ఇళ్ల నిర్మాణంపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం సమీక్షను నిర్వహించారు.

ఇళ్ల నిర్మాణంపై, టీడ్కో ఇళ్లపైన ఆయన అధికారుల నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్‌మాట్లాడుతూ పూర్తయిన ఇళ్లను వెంటనే పేదలకు నిర్దిష్ట సమయానికి అప్పగించాలన్నారు. వాటిలో గృహప్రవేశాలు జరగాలన్నారు. అధికారులు అందించిన నివేదికను అనుసరించి ఈ ఆర్థిక సంవత్సరంలో ఇళ్ల నిర్మాణాకి ఇప్పటికి రూ.2201 కోట్లు ఖర్చుచేయడం సంతోషించదగ్గ పరిణామన్నారు. రూఫ్‌లెవెల్ స్థాయిలో, ఆపై స్థాయిలో 5,68,517 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని అధికారుల నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. ఇవికాక వివిధ స్థాయిల్లో ≫2

## 16 రాష్ట్రాల్లో భారీ వర్షాలు
### వాతావరణ శాఖ హెచ్చరిక



**న్యూఢిల్లీ, జులై 6:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. రుతుపవనాల రాక ఈసారి కాస్త ఆలశ్యం అయినప్పటికీ క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించాయి. దీనితో పలు రాష్ట్రాల్లో భారీనుంచి కుంభవృష్టి వర్షాలు పడుతున్నాయి. రానున్న 24 గంటల్లో గోవా, మధ్యమహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. వీటితోపాటు ఒడిశా, గుజరాత్, చత్తీస్‌ఘర్, కోస్తా, కర్ణాటక, కేరళలోకూడా పలుజిల్లాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఇక బీహార్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, హర్యానా, ఛండీఘర్, ఢిల్లీ, రాజ ≫2

### ఎపి, తెలంగాణకు
# కొత్త సిజెలు



ధీరజ్‌సింగ్ ఠాకూర్



అలోక్ అరాధే

## కొలీజియం సిఫారసు
## రాష్ట్ర హైకోర్టుకు ధీరజ్ సింగ్ ఠాకూర్, తెలంగాణకు అలోక్ అరధే
## మరో ఐదు రాష్ట్రాలకూ కొత్త సిజెలు

**నూఢిల్లీ /విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల హైకోర్టుకు పూర్తిస్థాయి ప్రధాన న్యాయమూర్తుల నియామకంఖరారైంది. కొలీజియం నూతనంగా ఆంధ్ర,తెలంగాణా హైకోర్టులకు చీఫ్ జస్టిస్‌లను కొలిజియం సిఫార్సు చేసింది. ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ధీరజ్ సింగ్ ఠాకూర్, తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా అలోక్ అరాధేలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజీయం సిఫారుసు చేసింది. బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను ఎపి హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమించాలని సూచించింది. ఎపి హైకోర్ట సిజెగా ఉన్న జస్టిస్ పికె మిశ్రా మే నెలలో సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమితులవ్వడంతో రాష్ట్రంలో ఖాళీ ఏర్పడింది.

ప్రస్తుతం ఎపి తాత్కాలిక న్యాయమూర్తిగా ఆకుల వెంకట శేష సాయి వ్యవహరిస్తున్నారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేను తెలంగాణ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని కొలీజీయం సూచించింది. మధ్య ప్రదేశ్‌కు చెందిన జస్టిస్ అలోక్ 2009 డిసెంబరులో అదే రాష్ట్ర హైకోర్టుకు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018 నుంచి కర్ణాటక హైకోర్టులో న్యాయ మూర్తిగా పని ≫2



గురువారం భోపాల్‌లో బాధితుడి కాళ్లు కడుగుతున్న మధ్యప్రదేశ్ సిఎం చౌహాన్

### ఆదివాసీపై మూత్ర విసర్జన ఘటన..
## బాధితుడి కాళ్లు కడిగి..
## క్షమాపణలు చెప్పిన సిఎం చౌహాన్

2లో



సిఎం జగన్‌తో తెలంగాణ కాంగ్రెస్ నేత పొంగులేటి

# సిఎం జగన్‌తో పొంగులేటి భేటీ
### ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన తెలంగాణ నేత

**విజయవాడ,జులై 6, ,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో తెలంగాణా కాంగ్రెస్ నేత, కాంట్రాక్టర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం సాయంత్రం బేటీ అయ్యారు. ఇటీవలే ఖమ్మంలో ఎఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడాయన సిఎం జగన్‌తో తాడేపల్లిలోని ఆయన వ్యక్తిగత కార్యాలయంలో భేటీ కావడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. పొంగులేటి కాంగ్రెస్‌లో చేరడంతో పాటు బీఆర్ఎస్, బిజెపిల నుంచి పలువురు నాయకులను కాంగ్రెస్‌లోకి రప్పించే యత్నాల్లో ఉన్నారన్నది కీలకాంశంగా తెలంగాణా రాజకీయ కబురుల్లో ధ్వనిస్తోంది. ఈ క్రమంలో సిఎం జగన్ సోదరి వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తారనే వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఆమె ఈ విషయమై కర్ణాటక పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్‌ను కలిసిన పరిస్థితి. ఆమెకు మద్దతుగా ఉంటారనుకున్న పొంగులేటి కాంగ్రెస్‌లో చేరారు. ఆయనను అనుసరించి షర్మిల కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం విస్తృతమవుతున్న దశలో సిఎం జగన్ స్వయంగా ఆమెను వారించినట్లు చెబుతున్నారు. ఇది వైఎస్సార్ కుటుంబ ప్రతిష్టకు సంబంధించిన విషయంగా ఆయన షర్మిలతో వ్యాఖ్యానించారంటున్నారు.


ఈ నేపథ్యంలో ఎపిలో పలు కాంట్రాక్టులు చేసిన పొంగులేటికి వ్యక్తిగతంగా జగన్‌తో సన్నిహిత సంబంధాలున్నాయి. 2014లో వైకాంగ్రెస్ తరుపున ఆయన ఎకైక ఎంపీగా గెలిచారు. తరువాత క్రమంలో కెసిఆర్ పక్షాన చేరారు. అయితే జగన్‌తో ఉన్న సంబంధాల రీత్యా షర్మిల విషయంలో అభ్యంతరం చెప్పవద్దని జగన్ వద్దకు పొంగులేటి వచ్చినట్లు రాజకీయంగా ప్రచారం జరుగుతుంది, అయితే తన నూతన రాజకీయ ప్రయాణం, ఎపి ప్రభుత్వం నుంచి తనకు రావాల్సిన బిల్లుల విషయం మాట్లాడేందుకు వచ్చారనే కథనం కుడా ప్రచారంలోకి వచ్చింది.



# 'ముందస్తు' రాదు..
### ప్రభుత్వ సలహాదారు సజ్జల

**విజయవాడ,జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ముందస్తు ఎన్నికల గురించి చంద్రబాబు, పవన్ కల్యాణ్ ముఠా చేస్తున్న ప్రచారమంతా ఒట్టిదేనన్నారు. అలిపిరి సంఘటనను అడ్డుపెట్టుకుని ముందస్తు ఎన్నికలకు చంద్రబాబు వెళ్లారన్నారు. ఆయన మాదిరిగా సానుభూతిని ఓట్లుతో గెలవచ్చుననే ఆలోచన తమకు లేదన్నారు. చిన్న అవకాశం దొరికినా దానికి కొండంత ప్రచారం చేసుకుని ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టుకోవాలనే ఆరాటం ఆయనదన్నారు. తాము ముందస్తు ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటామన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లోను మళ్లీ సిఎంగా జగనే వస్తారన్నారు. గురువారం సజ్జల మీడియాతో మాట్లాడుతూ ముందస్తు ఎన్నికల ప్రచారం చేస్తున్న విపక్షాలు, వాటి అనుకూల మాధ్యమాలపై విరుచుకుని పడ్డారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి అనుహ్య స్పందన వస్తోంన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి జగన్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రతి ఎంఎల్‌ఏకు ప్రజలు ఈ విషయాన్నే నేరుగా చెబుతున్నారన్నారు. ఏ ప్రభుత్వంలోను సీఎంతో సహా ప్రజలతో కలిసి నడిసిన పరిస్థితులు లేవన్నారు. ఇంటి ముంగిటకే ప్రభుత్వం సేవలు వస్తున్నా ≫2



ఫ్రాన్స్ అధ్యక్షుని సలహాదారు ఇమ్మాన్యుయెల్ బాన్ గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన దృశ్యం

# కొత్త సిజెలు

≫ చేస్తున్నారు. సుప్రీంకోర్టు కొలీజియం ఎపి, తెలంగాణాతో సహా ఏడు రాష్ట్రాల హైకోర్టులకు కొత్త చీఫ్ జస్టిస్‌లను సిఫార్సు చేసింది. గుజరాత్‌కు సునీతా అగర్వాల్, బాంబేకి దేవేంద్రకుమార్, మణిపూర్‌కు సిద్దార్థ్ మృదుల్, కేరళకు ఆశిష్ దేశాయ్, ఒరిస్సాకు సుభాసిస్ తల్‌పాత్ర నియమితులయ్యారు.

**మరో ఐదు రాష్ట్రాలకూ సిజెలు**

సుప్రీంకోర్టు కొలీజియం ఏడు రాష్ట్రాల హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తుల నియామకానికి సిఫార సులు చేసింది. వీటినికేంద్ర న్యాయమంత్రిత్వశాఖ ఆమోదించి నోటిఫై చేసింది. డాక్టర్ డివై చంద్ర చూడ్, జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్, సంజీవ్‌ఖన్నా లతో కూడిన కొలీజియం ఈ మేరకు సిఫారసులు చేసింది. బాంబే, గుజరాత్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మణిపూర్, ఒడిశా, కేరళ రాష్ట్రాల హైకోర్టు లకు న్యాయమూర్తులను నియమించింది. గుజరాత్ హైకోర్టుకు మొట్టమొదటి మహిళా చీఫ్ జస్టిస్‌గా సునీత అగర్వాల్ నియమితులవుతున్నారు. అంతేకాకుండా అలహాబాద్ న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్రకుమార్ ఉపాధ్యాయను బాంబే హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గాను, జస్టిస్ అలోక్ అరాధేను కర్ణాటక హైకోర్టులో ఉన్న న్యాయమూర్తిని తెలంగాణ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గాను నియమించింది. ఇక ఆంధ్రప్రదేశ్‌కు బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌ను నియమించింది. ఢిల్లీహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిద్ధార్థ్ మృధుల్‌ను మణిపూర్ చీఫ్ జస్టిస్‌గాను, ఒడిశా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుభాసిస్ తల్‌పాత్రను అదే కోర్టు చీఫ్ జస్టిస్‌గాను నియమించింది.

జస్టిస్ ఆశీస్ జెదేశాయి ప్రస్తుతం గుజరాత్ హై కోర్టులో ఉన్నారు. ఆయన్ను కేరళ హైకోర్టు చీఫ్‌జస్టిస్‌గా నియమించారు. జస్టిస్ సునీత అగర్వాల్ అలహాబాద్ హైకోర్టులో న్యాయమూర్తిగా 2011 నవంబరులో నియమితులయానయరు. ఆమె ఇప్పటివరకూ సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. 11ఏళ్లకుపైబడి న్యాయశాఖలో ఉన్నందున ఆమెను గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సిఫారసుచేసారు.

# భారీ వర్షాలు

≫ స్థాన్‌లలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణశాఖ హెచ్చరించింది. దీనితో సముద్రతీరప్రాంతాలప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఢిల్లీలోకనిష్ట ఉష్ణోగ్రతలు ఇప్పటికే 26.5 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. ఈ సీజన్‌లో సగటు ఉష్ణోగ్రతల కంటే తక్కువగా ఉంది. కాగా వర్షాల కారణంగా ఢిల్లీలోని పలుప్రాంతాల్లోట్రాఫిక్‌జామ్‌లు ఏర్పడ్డాయి. ఇక ముంబయిలో రాత్రినుంచి వర్షాల తీవ్రతపెరిగింది. దాదర్, మహిమ్, ఖార్, మాతుంగా, కుర్లా వంటిపలుప్రాంతాల్లో గడచిన 12 గంటల్లో 40 నుంచి 70 మిల్లీమీటర్లమేర వర్షం కురిసింది.

ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కేరళలోని కొట్టాయంలో ఇళ్లలోకి నీరుచేరింది. మరోవైపు కక్కాడ్‌నది పొంగి పొర్లడంతో కన్నూర్‌కు వరద పోటెత్తింది. మరో 24 గంటలపాటు హెచ్చరికలు జారీచేయడంతో లోతట్టు ప్రాంతాలన్నింటినీ అధికారులు ఖాళీచేయిస్తున్నారు.

# ప్రత్యామ్నాయ స్థలాలు

≫ 9,56,369 ఇళ్లు ఉన్నాయన్నారు. తగిన గురి పెడితే డిసెంబరు నాటి 10లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి స్థాయిలో జరుగుతుందన్నారు. అందుకు అధికారులు లబ్ధిదారులకు అండగా నిలవాలన్నారు. సీఆర్‌డీఏ పరిధిలో ఇళ్ల నిర్మాణానికి 45,101 మంది ఆప్షన్-3ని ఎన్నుకున్నారని అధికారులు ఈ సమావేశంలో వివరించారు. ఆ దిశలోనే తక్షణం ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని సిఎం జగన్ ఆదేశించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి కాంట్రాక్టర్ల ఎంపిక పూర్తయినట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యత లోపించకూడదని సిఎం జగన్ ఆదేశించారు. పేదలకు ఇళ్లస్థలాలను, సొంత ఇళ్ళను అందించడంతో ప్రభుత్వం లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. జగనన్న కాలనీల్లో కేవలం మౌలిక సదుపాయాల కోసం రూ.32.909 కోట్లుకుపైగా ఖర్చు చేసామన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల కింద 28,554.64 ఎకరాలు కేటాయించామని, వాటి విలువరూ.17,132.8 కోట్లు అని తెలిపారు. పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి, అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను, అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్ సదుపాయం, పారిశుద్యంకోసం ప్రత్యేక శ్రద్ద వహించాలని సిఎం జగన్ అన్నారు. ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు, కాలనీలంటే ఇళ్ల సుముహంగా ఉండటం కాదన్నారు, అవసరాన్ని బట్టి వీటిని ఊళ్లగా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు. ఇవి మున్ముందు గ్రామాలు, నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందే దిశలో చర్యలుండాలన్నారు. ప్రతి కాలనీలో విద్యాసంస్థ, విలేజీ క్లినిక్, బస్‌బేలు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు. ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాససింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. ప్రతి వీధి చివరల్లో తడి, పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. దాదాపు 63 లే అవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్లు వివరించారు. విశాఖలో ఇచ్చిన 1.24 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభానికి సిద్దమవుతున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. అక్టోబరు చివరి నాటికి ఈ ఇళ్ల నిర్మాణాన్ని అధికారులు చెప్పినట్లుగా ప్రారంభించాలని సీఎం జగన్ ఆదేశించారు. అంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి, అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. ల్యాండ్ సర్వేని పూర్తి చేయడానికి తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు. సర్వేకు సంబంధించి డేటా భద్రతపైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు, సంస్థలతో మాట్లాడాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఈ మాసాంతానికి కల్లా కోర్టు కేసుల వివాదాల్లోని ఇళ్లపట్టాలపై స్పష్టతకోసం ప్రయత్నించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారుసమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు కీలకంగా మురుగునీటి పారుదల వ్యవస్థ, మంచినీటి సదుపాయం. అందుబాటులో విద్యా, వైద్యవంటి సౌకర్యాలు అత్యావసరం ఏర్పాటు కావాలన్నారు. ఇటుకల తయారీ యూనిట్లు కాలనీలకు దగ్గరలో ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లును వ్యయమవుతుందన్నారు, ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు. మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406కోట్లు అంచనా అవుతుందన్నారు విశాఖలో 1.43 లక్షల మందికి పట్టాలు ఇచ్చేందుకు సర్వం సిద్ధమన్నారు. విశాఖలో మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా జరగాల్సి వుందన్నారు, ఆ దిశలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.

ఈ సమావేశంలో గృహనిర్మాణ శాఖామంత్రి జోగిరమేష్,, ఏపీ స్టేట్ హౌసింగ్ బోర్డు కార్పోరేషన్ లిమిటెడ్ చైర్మన్ దవులూరి దొరబాబు, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ ఎస్పీసీఎస్ అజయ్‌జైన్, గృహ నిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ మైదిన్, గృహనిర్మాణ సంస్థ ఎండి లక్ష్మీషా, టిడ్కో ఎండి సిహెచ్ శ్రీధర్, గనులు భూగర్భశాఖ డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



స్పార్క్-2022 అవార్డును సిఎం జగన్‌కు చూపిస్తున్న అధికారులు

## రాష్ట్ర పట్టణ పేదరిక నిర్మూలన సంస్థకు

# స్పార్క్- 2022 అవార్డు

**విజయవాడ, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ జాతీయస్థాయిలో స్పార్క్-2022 అవార్డును గెలుచుకుంది. అవార్డు కింద జ్ఞాపికతో పాటు రూ.20 కోట్ల నగదు బహుమతిని కేంద్ర ప్రభుత్వం అందజేసింది. స్పార్క్ అవార్డును అధికారులు సిఎం జగన్‌కు చూపించారు. సిఎం కార్యాలయంలో అధికారులు ఈ అవార్డు చూపించి, సంబంధిత వివరాలను తెలిపారు, వారిని సిఎం జగన్ అభినందించారు. మెప్మా సాధిస్తున్న విజయాలు అభినందనీయమన్నారు. పేదరిక నిర్మూలన, స్వచ్ఛ రంగాల్లో మరింత ప్రగతిని సాధించాలన్నారు. ప్రజారోగ్యం, పరిసరాల కాలుష్య నివారణ తదితరంశాలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. స్వయం శక్తిసంఘాల అభివృద్ధికి సహకరించాలన్నారు.

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, మెప్మా ఎండి విజయలక్ష్మి, మెప్మా స్టేట్‌మిషన్ మేనేజర్ ఆదినారాయణ, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్‌లు సిఎం జగన్‌ను కలుసుకున్న వారిలో ఉన్నారు.

# జిఎస్టీ స్కామ్‌లో రూ.10 వేల కోట్లు హాంఫట్

## 2,600 బోగస్ కంపెనీల గుర్తింపు

## హైదరాబాద్‌లోనే 326 నకిలీ కంపెనీలు

**హైదరాబాద్, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన జీఎస్టీ కుంభకోణానికి సంబంధించి అధికారుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశ వ్యాప్తంగా 2.600 బోస్ కంపెనీలు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో హైదరాబాద్ కేంద్రంగా 326కు పైగా బోగస్ కంపెనీలు నకిలీ పత్రాలతో జీఎస్టీ సొమ్మును స్వాహా చేసినట్లు తేల్చారు. ఈ విధంగా ఢిల్లీ కేంద్రంగా దాదాపు 10 వేల కోట్ల రూపాయలకు పైగా కుంభకోణానికి పాల్పడినట్లు తేల్చారు. రాత్రికి రాత్రే బోగస్ గోదాంలను జీఎస్టీ ఫేక్ బిల్లింగ్ మాఫియా సృష్టించారు. ఇతరుల ఆధార్, పాన్ కార్డులతో నిందితులు నకిలీ జీఎస్టీ రిజిస్ట్రేషన్లు జరిపినట్లు వెల్లడైంది. బోగస్ కంపెనీల నుండి వ్యాపారులు బిల్లులు కొనుగోలు చేస్తున్నట్లు అధికారులు కనుగొన్నారు. ఎలాంటి నిల్వలు లేకుండా 4 నుండి 6 శాతానికి బోగస్ కంపెనీల నుండి వ్యాపారవేత్తలు బిల్లులు కొనుగోలు చేస్తున్నారు. బోగస్ కంపెనీల నుండి కొంటున్న బిల్లులను 15 నుండి 18 శాతానికి వ్యాపారవేత్తలు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. బిల్లులు లేకుంటే కంపెనీలు స్టాక్ రిజెక్ట్ చేస్తుండటంతో జీఎస్టీ మాఫియా బోగస్ కంపెనీలు సృష్టించి సొమ్ము దండుకుంటున్నాయి. బోగస్ కంపెనీల పేరిట జీఎస్టీ మాఫియా పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నట్లు తేల్చారు. పెద్ద ఎత్తున కుంభకోణానికి పాల్పడిన బోగస్ కంపెనీలపై దాడులకు జీఎస్టీ అధికారులు సన్నద్ధమవుతున్నట్లు తెలియవచ్చింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:06/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 273241
2nd Prize Rs.7000/- 00329
3rd Prize Rs.3500/-
02707 24037 42057 42286 43039
47044 48744 54569 65444 85047
4th Prize Rs.200/-
0227 0413 1821 2299 3821 4458 7498
7621 8699 9602
5th Prize Rs.100/-
2659 3481 4032 5013 5577 7899 8092
8214 8545 9178
6th Prize Rs.50/-
0023 1938 3478 4796 6514 7166 9007
0098 1982 3582 5054 6541 7212 9092
0220 2105 3622 5108 6544 7243 9381
0302 2173 3633 5129 6572 7357 9453
0543 2380 3670 5211 6606 7377 9641
0558 2573 3804 5233 6619 7538 9681
0696 2635 3810 5357 6738 7942 9691
1001 2757 3867 5916 6861 8056 9779
1359 2782 4080 6066 6881 8115 9781
1518 2942 4357 6069 7016 8283 9819
1530 3128 4540 6103 7031 8425
1640 3168 4670 6191 7032 8482
1791 3249 4690 6195 7034 8567
1851 3321 4737 6285 7089 8641
1924 3410 4762 6360 7118 8877

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 185697
2nd Prize Rs.7000/- 80608
3rd Prize Rs.3500/-
03142 27888 32314 35547 47905
56161 72718 95633 96488 98056
4th Prize Rs.200/-
0011 0617 0680 0891 3715 5500 6746
8425 8761 9982
5th Prize Rs.100/-
0408 1235 3324 3426 5840 6079 6620
7120 7833 7901
6th Prize Rs.50/-
0076 2114 3234 4756 6021 7257 9035
0228 2359 3253 4888 6057 7312 9068
0334 2472 3387 4907 6120 7371 9160
0599 2505 3557 4949 6159 7651 9218
0742 2529 3704 5076 6365 7931 9262
0913 2547 3754 5104 6459 7959 9366
0967 2771 3774 5239 6522 8143 9406
0969 2984 3781 5264 6523 8178 9483
0996 2985 3967 5323 6551 8193 9843
1099 2990 4094 5349 6659 8303 9845
1466 3002 4239 5393 6717 8654
1577 3039 4390 5426 6722 8860
1588 3068 4660 5536 6772 8974
1730 3126 4667 5638 6847 8992
1895 3165 4704 5981 6921 9018

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:06/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 529259
2nd Prize Rs.7000/- 16065
3rd Prize Rs.3500/-
17019 18241 18602 24415 26745
30833 40000 62303 70586 73836
4th Prize Rs.200/-
0786 1877 1991 3020 5041 7275 7488
7883 8708 9404
5th Prize Rs.100/-
0214 1501 2586 2895 3546 3597 5857
6655 8362 9481
6th Prize Rs.50/-
0098 1192 2765 4417 5816 7496 9083
0287 1199 2858 4422 5879 7568 9095
0434 1201 3029 4487 5918 7701 9134
0449 1215 3195 4583 5954 7766 9301
0478 1238 3376 4695 5991 7880 9395
0567 1243 3601 4736 6054 7928 9626
0664 1421 3630 5006 6198 8235 9636
0739 1593 3643 5016 6443 8329 9693
0860 1690 3690 5049 6651 8371 9943
0959 1759 3742 5082 6735 8375 9965
0961 1783 3829 5097 6809 8469
1129 1856 3919 5308 7093 8540
1133 2035 4036 5362 7435 8614
1138 2275 4277 5737 7470 8660
1164 2631 4297 5796 7479 9017

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 453126
2nd Prize Rs.7000/- 80066
3rd Prize Rs.3500/-
15739 22506 33588 34631 56130
58424 69786 70434 76643 82339
4th Prize Rs.200/-
2572 3341 4041 4680 5615 5695 6337
7797 8155 8664
5th Prize Rs.100/-
0150 1118 1256 2510 4572 5624 6941
9126 9399 9416
6th Prize Rs.50/-
0213 1549 3272 4545 6382 7171 9011
0283 1671 3357 4830 6413 7288 9191
0384 1817 3494 4908 6419 7404 9581
0441 1986 3646 5140 6452 7446 9684
0526 2152 3667 5156 6487 7468 9722
0538 2169 3814 5296 6541 7604 9749
0575 2247 4153 5431 6597 7637 9806
0637 2376 4213 5703 6602 8003 9830
0676 2456 4290 5831 6655 8040 9921
0686 2462 4304 5833 6723 8132 9961
0792 2514 4404 5913 6855 8136
0922 2534 4413 5982 6924 8233
1435 2540 4425 6076 6929 8262
1441 2722 4447 6128 6948 8288
1496 3001 4506 6141 6982 8979

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:06/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 811645
2nd Prize Rs.7000/- 92240
3rd Prize Rs.3500/-
06412 29178 33377 38172 40250
49351 73032 85575 91805 99136
4th Prize Rs.200/-
1409 1938 2985 4666 4756 7015 7847
8048 8097 8663
5th Prize Rs.100/-
1614 2541 3048 3488 4688 4977 7441
8817 9017 9279
6th Prize Rs.50/-
0176 1216 2642 3921 5466 7422 9214
0521 1289 2793 3942 5658 7444 9396
0614 1452 2820 3949 5708 7474 9447
0643 1636 2856 3994 5769 7599 9484
0709 1642 2963 3999 6104 7610 9621
0758 1824 3033 4509 6146 7637 9702
0772 1835 3087 4672 6530 8142 9874
0853 1845 3143 4731 6559 8218 9924
0883 2006 3174 4831 6573 8321 9928
0914 2220 3231 4838 6748 8494 9933
0946 2332 3608 4851 6868 8539
0954 2333 3635 4920 7037 8564
1023 2362 3638 4960 7231 9037
1134 2404 3868 4967 7327 9159
1155 2631 3880 5151 7407 9196

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 516278
2nd Prize Rs.7000/- 96647
3rd Prize Rs.3500/-
01116 18995 34492 44889 53058
53277 67050 72530 89354 96054
4th Prize Rs.200/-
2467 3431 4634 4836 5527 7077 7093
8845 9304 9814
5th Prize Rs.100/-
0055 0152 2299 2339 3394 4401 6587
6627 7840 9593
6th Prize Rs.50/-
0065 1156 3332 4507 5531 7610 8847
0137 1202 3338 4508 5907 7698 8882
0228 1284 3345 4528 6124 7776 8916
0375 1692 3758 4546 6232 7845 9002
0424 1878 3813 4672 6356 7856 9075
0443 1960 3914 4705 6510 7974 9136
0496 2016 3929 4732 6614 8173 9243
0545 2022 4075 4742 6699 8195 9727
0583 2083 4121 4750 6713 8234 9758
0584 2124 4136 4860 6797 8303 9967
0629 2198 4170 4977 6939 8324
0718 2471 4183 5165 7258 8506
0777 2601 4288 5246 7281 8547
1053 2826 4371 5258 7493 8625
1064 3170 4383 5399 7521 8769

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:06/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 728709
2nd Prize Rs.7000/- 85250
3rd Prize Rs.3500/-
08961 22779 34479 38147 54654
61853 85119 86620 87873 98303
4th Prize Rs.200/-
1324 1549 4452 4480 5516 5882 6227
6635 7785 8230
5th Prize Rs.100/-
0745 0936 3009 3407 5621 6236 7337
7663 8803 9320
6th Prize Rs.50/-
0043 2236 4291 5884 7384 8168 9270
0055 2250 4309 5895 7556 8173 9343
0076 2319 4468 5897 7578 8475 9401
0241 3182 4486 5965 7586 8589 9419
0340 3383 4637 6001 7622 8592 9686
0392 3500 4731 6029 7668 8647 9716
0453 3594 4853 6033 7838 8681 9731
0573 3698 4978 6266 7850 8746 9866
0599 3712 5066 6302 7895 8853 9877
0655 3739 5074 6484 7902 8860 9892
0819 3767 5312 6713 8023 9022
0967 3850 5470 7031 8053 9110
1186 3899 5639 7103 8060 9113
1413 4095 5726 7132 8087 9146
2027 4269 5855 7201 8116 9230

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 152260
2nd Prize Rs.7000/- 75209
3rd Prize Rs.3500/-
01877 13059 18883 19725 31335
35780 82199 83717 92198 93769
4th Prize Rs.200/-
2135 5011 6495 7326 7468 7514 7648
7948 8671 9092
5th Prize Rs.100/-
0177 1039 1338 2141 2297 4545 6752
7180 8523 9314
6th Prize Rs.50/-
0260 1933 2947 4246 5484 7114 9060
0370 2084 3021 4453 5489 7153 9181
0687 2096 3166 4474 5565 7189 9418
0943 2099 3173 4548 5869 7444 9535
0961 2242 3293 4639 5914 7604 9603
1048 2324 3373 4677 5926 7954 9644
1089 2386 3391 4751 5956 7985 9833
1180 2472 3445 4936 5990 8004 9940
1184 2507 3508 5212 6023 8079 9980
1438 2697 3517 5221 6151 8245 9994
1455 2730 3613 5265 6184 8357
1483 2757 3808 5282 6246 8661
1837 2793 3881 5318 6735 8679
1869 2805 4112 5320 6944 8728
1893 2877 4220 5483 7009 8832

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:06/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 639396
2nd Prize Rs.7000/- 28528
3rd Prize Rs.3500/-
10275 32120 41391 46247 50480
54064 61611 64552 81292 84003
4th Prize Rs.200/-
0307 1909 4292 5052 6478 7569 8723
9153 9556 9663
5th Prize Rs.100/-
1468 2372 3101 5468 5682 6148 6518
6729 8947 9207
6th Prize Rs.50/-
0037 1071 3518 5386 6501 7656 9185
0064 1214 3569 5405 6520 7672 9365
0136 1570 3654 5509 6642 7689 9529
0174 1999 3675 5606 6750 7745 9586
0225 2126 3783 5754 6788 7797 9591
0261 2190 3793 5776 6873 7838 9594
0294 2323 3868 5828 6911 8100 9600
0444 2342 3880 5838 6922 8178 9692
0503 2642 3902 5937 6986 8226 9831
0638 2665 4114 6147 7000 8233 9893
0760 3109 4123 6169 7017 8427
0770 3312 4331 6258 7147 8617
0952 3378 4621 6278 7235 8836
1008 3436 4995 6380 7588 8983
1068 3514 5332 6468 7638 9028

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 943909
2nd Prize Rs.7000/- 64801
3rd Prize Rs.3500/-
07739 15524 17046 38536 82398
83012 84421 88238 89051 92014
4th Prize Rs.200/-
0079 0840 1687 2375 3181 4059 5302
7625 8768 9567
5th Prize Rs.100/-
2679 2855 4536 5707 6152 6311 6855
7574 7761 8257
6th Prize Rs.50/-
0186 2332 3785 5406 6444 7441 9132
0396 2408 3949 5492 6562 7519 9394
0452 2427 4007 5505 6722 7532 9488
0565 2660 4243 5603 6786 7618 9542
0665 2883 4282 5606 6800 7759 9605
1126 2884 4398 5655 6941 7811 9701
1210 2958 4632 5695 6974 7880 9708
1377 2967 4788 5791 7051 8091 9789
1399 3102 4894 5849 7065 8427 9909
1413 3241 5067 5868 7079 8470 9921
1467 3385 5156 6089 7084 8505
1488 3415 5193 6260 7145 8586
1592 3494 5214 6350 7272 8876
1949 3501 5220 6354 7283 8923
2205 3527 5369 6363 7322 9050

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:06/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 396802
2nd Prize Rs.7000/- 85196
3rd Prize Rs.3500/-
17829 28208 39901 41623 52545
63539 74487 85468 96100 96307
4th Prize Rs.200/-
0119 1495 1539 3321 3517 4988 5443
7604 8081 8161
5th Prize Rs.100/-
0973 1520 3645 3761 4685 4920 8168
8999 9133 9202
6th Prize Rs.50/-
0037 1776 3028 4385 6036 7884 9115
0296 1805 3111 4509 6119 7908 9124
0393 1871 3147 4596 6168 8016 9662
0428 1874 3218 4716 6191 8106 9721
0430 1946 3326 4723 6196 8126 9740
0576 1985 3346 4856 6299 8465 9744
0681 2055 3632 4926 6372 8516 9751
0731 2325 3633 5054 6670 8541 9762
0820 2352 3685 5349 6713 8659 9771
0898 2497 3713 5458 6740 8707 9819
0989 2525 3980 5645 6893 8710
1108 2559 4069 5681 6944 8724
1147 2687 4256 5889 6963 8956
1185 2888 4349 5897 6985 8995
1536 2939 4382 5906 7080 9016

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 795832
2nd Prize Rs.7000/- 73981
3rd Prize Rs.3500/-
16505 27818 38156 49353 49688
51894 62418 73590 84323 95124
4th Prize Rs.200/-
0301 0853 1973 3493 4789 5368 5430
6190 7295 9702
5th Prize Rs.100/-
0259 4062 5185 5664 6589 6727 7257
7539 8566 9113
6th Prize Rs.50/-
0155 1392 2675 3931 5655 6904 9232
0167 1548 2687 4105 5694 7014 9297
0218 1562 2706 4233 5695 7147 9541
0399 1597 2951 4259 5842 7249 9687
0419 1656 2969 4321 5867 7556 9736
0425 1688 2980 4366 5954 7559 9824
0440 1819 3123 4733 5964 7714 9834
0452 1838 3190 4772 6089 7960 9908
0461 1853 3216 4827 6181 8026 9924
0464 1892 3444 4956 6345 8342 9994
0865 2320 3610 5061 6394 8639
0965 2471 3813 5149 6435 8661
1016 2480 3878 5209 6546 8787
1244 2502 3890 5266 6731 9150
1263 2520 3899 5453 6894 9164

## ఆదివాసీపై మూత్ర విసర్జన ఘటన..

# బాధితుడి కాళ్లు కడిగి.. క్షమాపణలు చెప్పిన సిఎం చౌహాన్

**భోపాల్, జులై 6:** ఆదివాసీ యువకుడిపై మూత్రం పోసిన ఘటన మధ్యప్రదేశ్‌లో తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంది. నిందితుడు ప్రవేశ్ శుక్లాను అరెస్టు చేయడంతోపాటు అతడి ఇంటిని ప్రభుత్వం కూల్చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బాధితుడి కాళ్లు కడిగారు. గురువారం బాధితుడిని భోపాల్‌లోని తన నివాసానికి పిలిపించిన సిఎం చౌహాన్, స్వయంగా అతడి కాళ్లు కడిగారు. అనంతరం అతడిని పరామర్శించారు. ఇలాంటి చర్యలను సహించేది లేదన్నారు. 'ఘటనకు సంబంధించి విడియో నన్నెంతో బాధించింది. ఈ విషయమై క్షమాపణలు కోరుతున్నా. ప్రజలే నాకు దేవుడితో సమానం' అని అతనితో అన్నారు. ఈ తరహా దుశ్చర్యలను సహించేదే లేదని, రాష్ట్రంలోని ప్రతి పౌరుడి గౌరవం తన గౌరవమేనని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఇక్కడి సీధీ జిల్లాలో జరిగిన ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిందితుడిపై పోలీసులు జాతీయ భద్రతా చట్టం కింద కేసు నమోదు చేశారు. మరోవైపు ఈ ఘటనను ప్రతిపక్షాలు ఖండించాయి. నిందితుడికి బిజెపితో సంబంధం ఉందని, కాంగ్రెస్ ఆరోపించింది. ఈ దాడులు మానవతకు సిగ్గుచేటని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. బిజెపి విద్వేష సంస్కృతికి ఇది అద్దం పడుతోందన్నారు.



బాబూ జగజ్జీవన్‌రామ్ వర్ధంతి పురస్కరించుకుని గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు (అమరావతి-ప్రభాతవార్త ప్రతినిధి)

## ఎబివి విదేశయాత్రకు

# హైకోర్టు అనుమతి

**విజయవాడ, జూలై6, ప్రభాతవార్తప్రతినిధి:** ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు(ఎబివి)కు అర్జిత సెలవుపై విదేశాలకు వెళ్లేందుకు హైకోర్టు అనుమతి నిచ్చింది. ప్రభుత్వ ఉద్యోగులకు విదేశాలకు వెళ్లాలంటే కచ్చితంగా ఆయా శాఖల ద్వారా ప్రభుత్వం నుంచి అనుమతిని తీసుకోవాల్సి ఉంది. పలు వివాదాల్లోను, కేసుల్లో ఉన్న ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావుకు విదేశాలకు అర్జిత సెలవుపై వెళ్లేందుకు ఆయన ప్రభుత్వ అనుమతిని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.

అయితే పలు అంశాలను కీలకంగా పరిగణిస్తూ ఎబి వెంకటశ్వరరావుకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చేందుకు ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి నిరాకరించారు. తన అభ్యర్ధనను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తిరస్కరించడంతో ఎబి వెంకటేశ్వరరావు హైకోర్టును ఆశ్రయించారు. తనకు ఉద్యోగి హక్కులకు అనుగుణంగా తనను విదేశాలకు అర్జిత సెలవులపై వెళ్లేందుకు అనుమతించాలని ఎబివి హైకోర్టును అభ్యర్ధించారు. ఈ ఫిర్యాదుపై వాదోపవాదాలు విన్న ఏపీ హైకోర్టు ఎబివి విదేశాలకు వెళ్లేందుకు అనుమతిని నిరాకరిస్తూ ఎపి ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలను కొట్టివేసింది. ఆయనకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతినిచ్చింది.

# 'ముందస్తు' రాదు..

≫ యన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రజలకు బాగా అందుతున్నాయన్నారు., అందుకే ప్రజలు కుడా తమపై సానుకూలరీతిలో ఉన్నారన్నారు. అమరావతిలో పేదలకు ఇళ్లు రాకూడదని ఇప్పటికి చంద్రబాబు కుట్రలు చేస్తునే ఉన్నారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు.

## వారం - వర్జ్యం

**7-7-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె పునర్వసు
చవితి ఉ.08-00; త.పంచమి తె.05-33
శతభిషం తె.03-51
వర్జ్యం మ.12-12 ల 01-41
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు అంతంత మాత్రంగా ఉంటుంది. అధికారులను సందర్శిస్తారు.

**వృషభం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మిథునం:** ఆకస్మిక ధన లాభం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**కర్కాటకం:** విద్యార్థులకు విజయం. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**సింహం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**కన్య:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఉద్యోగులకు ఉన్నతాధికారుల ప్రశంసలు.

**తుల:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**వృశ్చికం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలు. వృత్తి వ్యాపారులకు లాభాలుంటాయి.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**మీనం:** ఆర్థికంగా బాగుంటుంది. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 14న చంద్రయాన్‌కు సిద్ధమవుతోన్న షార్



## ముచ్చటగా మూడోసారి షార్ నుంచి చంద్రయాన్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), జూలై 6 ప్రభాతవార్త:** ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో చంద్రునిపై ఉపగ్రహాలు పంపించడం ఎప్పటికప్పుడు కొత్తగా ఉంటుంది. ప్రస్తుతం చంద్రయాన్-3 కూడా అంతే. ఇతర దేశాలు చంద్రునిపై కాలుమోపి ఎన్నో పరిశోధనలు చేపట్టినప్పటికీ భారత్ ఈ చల్లని గ్రహంపై ఇంకా ఉపగ్రహాన్ని సాఫ్ట్‌గా దింపలేకపోతోంది. అయినప్పటికీ ప్రస్తుతం చంద్రయాన్-3పై అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాతో పాటు ప్రపంచంలోని ఇతర దేశాల అంతరిక్ష శాస్త్రవేత్తలు కూడా ఆసక్తి కనబరుస్తున్నారు. భారత్ ఇప్పటికి రెండుసార్లు ఈ దిశలో అవాంతరాలు ఎదుర్కొన్నప్పటికీ ప్రస్తుతం చంద్రయాన్-3లో ఉపయోగిస్తున్న ఉపకరణాలు అత్యంత శక్తివంతమైనవి. చంద్రుని కక్ష్య నుంచే భూమిపై పరిశోధనలు చేస్తే సామర్థ్యం కలిగి ఉన్నాయి. పైగా చంద్రుని దక్షిణ ధ్రువంపై ఇప్పటికి ఏ దేశమూ చేయని పరిశోధనల కోసం చంద్రయాన్-3ని ప్రయోగిస్తున్నారు.

**షార్‌లో కొనసాగుతున్న ఏర్పాట్లు**

శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో చంద్రయాన్-3 ప్రయోగం కోసం తుది ఏర్పాట్లు జోరందుకున్నాయి. భారత్‌కు ఇటీవల ఎంతో కలిసి వచ్చిన ఎల్‌వీఎం-3 రాకెట్‌ను చంద్రయాన్-3 ఉపగ్రహం ప్రయోగానికి ఉపయోగిస్తున్నారు. ఎల్‌వీఎం3-04 పేరుతో ఈ రాకెట్‌ను రూపొందించగా, 3900 కిలోల బరువైన చంద్రయాన్-3ని అలవోకగా చంద్రుని సమీపం వరకు మోసుకెళ్లే సామర్థ్యాన్ని ఈ భారీరాకెట్ కలిగి ఉంది. అంతా అనుకూలిస్తే ఈ నెల 14న మధ్యాహ్నం 2.35 గంటలకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరగనుండగా, 40 రోజుల అనంతరం ఆగస్టు 23న చంద్రునిపై ఉపగ్రహం లోని ల్యాండర్ సాఫ్ట్‌గా దిగాల్సి ఉంది. అది జరిగిన తర్వాత ల్యాండర్‌లో అమర్చిన రోవర్ 14 రోజుల పాటు చంద్రునిపై నిర్దేశించిన ప్రదేశంలో పరిశోధనలు జరిపి ప్రపంచ శాస్త్రవేత్తలకు సమాచారం అందిస్తుంది. శ్రీహరికోటలో ఎల్‌వి ఎం3-04 రాకెట్ రెండవ వెహికల్ అసంబుల్ బిల్డింగ్ నుంచి గురువారం ఉంబ్లికల్ టవర్‌కు చేరుకుంది. ఇక ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఈ నెల 9న షార్‌కు రానున్నారు. అప్పటినుంచి ఆయన రాకెట్ ప్రయోగం దాకా ఇక్కడే ఉండి ప్రయోగ ఏర్పాట్లు పర్యవేక్షిస్తారు.

**21 దాకా లాంచ్ విండో**

మనకు, చంద్రునికి దగ్గరగా ఉండే రోజుల్లోనే చంద్రయాన్ ఉపగ్రహాన్ని ప్రయోగించాల్సి ఉంది. ఈ నెల 13 నుంచి 21వ తేదీ వరకు చంద్రుడు భూమికి దగ్గరగా వస్తాడు. దీనినే లాంచ్ విండో అంటారు. ఈ సమయాన్ని మనం ఉపయోగించుకొని చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తే అనుకున్న లక్ష్యానికి దాన్ని ప్రవేశపెట్టవచ్చు. అలా జరిగితే ఉపగ్రహంలోని ఇంధనం కూడా కలిసి వస్తుంది. ఈ లాంచ్ విండో కాలం వెళ్లిపోయిన తర్వాత మరో ఆరునెలల పాటు చంద్రయాన్ ఉపగ్రహ ప్రయోగం జరిపే అవకాశం లేదు. ఈ కారణంగా శాస్త్రవేత్తలు ఈ నెల 13, 19 తేదీల మధ్యనే షార్ నుంచి చంద్రయాన్-3ని ప్రయోగించాలని శ్రమిస్తున్నారు.



సిఎం జగన్ డైరీని ఆవిష్కరిస్తున్న ఆదిత్యనాథ్‌దాస్,దేవులపల్లి అమర్ తదితరులు

# 'ప్రతిదినం ప్రజాహితం' సిఎం డైరీ ఆవిష్కరణ

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సిఎం జగన్‌పై సమగ్రంగా ఒక డైరీ తరహాలో పుస్తకాన్ని తీసుకుని రావడం అభినందనీయమని ఢిల్లీలో ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ ఆదిత్యనాథ్‌దాస్ అన్నారు.ప్రజల కోసం పరిశ్రమించే సిఎం జగన్ దినచర్య,ఆయన కృషిని వివరించాలనే ప్రయత్నం మంచి పరిణామన్నారు. ఎపి జాతీయ మీడియా, అంతరాష్ట్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయం 'ప్రతి దినం ప్రజాహితం' వికాస-4వ సంవత్సరం పుస్తకాన్ని ఆయన గురువారం ఢిల్లీలో ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ ఆదిత్యనాథ్‌దాస్ ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమ వివరాలను సమాచార పౌర సంబంధాల శాఖ మీడియాకు విడుదల చేసింది. పుస్తక ఆవిష్కరణ సందర్భంగా ఆదిత్యనాద్‌దాస్ మాట్లాడుతూ ఈ పుస్తకం ముఖ్యమంత్రి జగన్ రోజు వారి కార్యక్రమాలను వివరిస్తుందన్నారు. సిఎం జగన్ ఒక నిర్దిష్టమైన దిన చర్యను కలిగి ఉంటారన్నారు. తదనుగుణంగా రోజు వారి కార్యాచరణ రూపొందించుకుంటారన్నారు. ఆయన రోజు వారి అధికారిక కార్యక్రమాలను సేకరించి ఒక క్రమ పద్ధతిలో సంకలనం చేసిన విధానం అద్భుతమన్నారు.

జాతీయ మీడియా సలహాదారు కార్యాలయం ఈ పుస్తకాన్ని చక్కగా రూపొందించిందన్నారు. జాతీయ మీడియా సలహాదారుడు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ తన కార్యాలయ రోజు వారి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి దిన చర్యను కుడా అనుసరిస్తూ ఒక బాధ్యతగా తీసుకుని,గత నాలుగు సంవత్సరాలుగా ఈడైరీని రూపొందించడం జరుగుతుందన్నారు. డైరీ ముద్రణకు సహకరించిన సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పుస్తక రచయిత పాలెపు రాజశేఖర్‌ను అభినందించారు.జాతీయ మీడియా సలహాదారు కార్యాలయ మీడియా సమన్వయకర్త బిఎస్ రామకృష్ణ, ఏపీఆర్వో గురవయ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### హుండీ తరలింపులో

# అజాగ్రత్త

## మహాద్వారం గేట్‌వద్ద జారిపడిన హుండీ కానుకలు

**తిరుమల, జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి భక్తులు విశ్వాసంతో సమర్పించే కానుకల హుండీని పరకామణికి తరలించే సమయంలో ఆలయం వెలుపల వమద్వారంగేట్ వద్ద క్రిందజారిపడింది. దీంతో హుండీలోని కానుకలు క్రిందపడ్డాయి.ఆలయంలోపల దేవదేవుని హుండీలో భక్తులు నిరంతరాయంగా కానుకలు సమర్పిస్తుంటారు. ఈ కానుకలు హుండీలో నిండుకుంటే వాటిని మార్చి నిండిన హుండీని లెక్కింపుకు పరకామణి భవనానికి తరలిస్తారు. ఆలయం వెలుపల పరకామణి ఉండటంతో ఆలయం వెలుపల వరకు హుండీలను శ్రీవారి సేవకులు, టిటిడి ఉద్యోగులు తీసుకువచ్చి లారీల్లో తరలిస్తారు. ఇలా ప్రతిరోజూ ఎంతో భక్తివిశ్వాసాలతో జరిగే ప్రక్రియ. గురువారం ఉదయం ఇలాతరలిస్తున్న సమయంలో లారీలో ఎక్కించేముందు మహద్వారం గేట్ వద్ద ఓ హుండీ జారి అందులోని కానుకలు క్రిందపడ్డాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది, భక్తులు కానుకలను హుండీలో వేశారు.

# గురుదక్షిణామూర్తికి ప్రత్యేక అలంకరణలు



## పారవశ్యంలో భక్తులు

**శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్య పూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేషపూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రధానార్చకులు కరుణా కర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు.

శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యం ేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

అనంతరం పాలు,పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్ర మాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్ మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఎపిఆర్ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్ స్థానిక భక్తులువిశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# నందిగామ శివారుల్లో క్రికెటర్ ధోనీ

# 77 అడుగుల భారీ కటౌట్

**విజయవాడ,జూలై 6,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ క్రికెట్ క్రీడాకారుల సత్తాను అంతర్జాతీయ స్థాయిలో చూపించిన ఇండియన్ టీమ్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన 44వ జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ శివారు అంబారుపేట గ్రామంలో 67వ జాతీయ రహదారి పక్కగా 7 అడుగుల ధోనీ భారీ కటౌట్‌ను ఏర్పాటు చేసారు. ఆయనప తమ అభిమానాన్ని వారు చాటుకున్నారు. నందిగామ ప్రాంతంలో క్రికెట్ ఆట పట్ల మక్కువ కలిగిన వారు ఎక్కువ ఉన్నవారు అధికం.ఈ ప్రాంతం నుంచి అండర్19 జాతీయ స్థాయి జట్టులో క్రికెట్ క్రీడాకారులుగా రాణిస్తున్నవారున్నారు,విదేశాల్లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్నవారున్నారు.వారిలో అత్యధికులు ధోనికి అభిమానులుగా ఉన్నారు. ఈ క్రమంలో పట్టణ శివారు గ్రామం అంబారుపేటలోని ధోనీ అభిమానులు తమకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఆయన జన్మదినాన్ని ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు.గత ఏడాది ఆయన భారీ కటౌట్‌ను జాతీయ



రహదారిపై ఏర్పాటు చేసారు.ఈ ఏడాది 100 అడుగుల ధోని కటౌట్‌ను ఏర్పాటు చేయాలనుకున్నారు.అయితే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 77 అడుగులకే కటౌట్ ఎత్తును పరిమితం చేసారు.ఈ భారీ కటౌట్ పాదచారులు, వాహనాల ప్రయాణికులు,చోదకులను విశేషంగా ఆకట్టుకుంది.

# నేడు డయల్ యువర్ ఇఒ రద్దు

**తిరుమల, జులై 6, ప్రభాతవార్తప్రతినిధి:** భక్తులు తమ సూచనలుసలహాలతోబాటు ఎదురయ్యే సమస్యలను నేరుగా టిటిడి ఇఒ దృష్టికి తీసుకువచ్చేందుకు నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"(నేడు)శుక్రవారం రద్దుచేసినట్లు టిటిడి తెలిపింది. పరిపాలన కారణాలతో ఈ కార్యక్రమం వాయిదా వేసినట్లు వెల్లడించింది. సాధారణంగా దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు ఇక్కడ సౌకర్యాలు, సమస్యలపై సూచనలు ,సలహాలతోబాటు ఫిర్యాదు చేయడానికి వీలుగా ప్రతినెలా మొదటి శుక్రవారం నిర్వహించే "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం తిరుమలలో జరుగుతుంది.

ఆయా తేదీల్లో ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో ఏర్పాటు చేసిన 0877--2263261 నంబర్‌కు భక్తులు ఫోన్‌చేసి నేరుగా ఇఒ ఏవి ధర్మారెడ్డికి తమ సమస్యలు తెలియజేసే అవకాశం ఉంది. అయితే నేటి కార్యక్రమం వాయిదా వేసినట్లు తెలిపింది.

# వినాయకునికి సంకటహర చతుర్థశి హోమాలు

**శ్రీకాళహస్తి,జూలై 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెడితే ముక్కోటి దేవతలను ఒక్కసారిగా దర్శించుకున్నంత భావం కల్గుతుంది. ఆలయంయంలో అడుగుపెట్టినప్పటి నుంచి ఏదో తెలియని తన్మయత్వం చోటు చేసుకుంటుంది. అంతేకాక ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి ప్రత్యేక పూజలు జరపటంతో భక్తుల కోలా హలం కనబడుతుంది.ఈ నేపధ్యంలో నెలకొక మారు నిర్వహించే పూజా కార్యక్రమాలకుకూడా ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంటుంది. ఈ నేపధ్యంలో బుధవారం సంకటహర చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద పూజలు,హోమాలు నిర్వహించారు.ఈ హోమాల్లో భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. వినాయకునికి పూజలు, హోమాలు, భక్తులకు వరాలు అవకాశం కల్గింది.

**వినాయకునికి హోమాలు:భక్తుల సంబరాలు:**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి వేసవి సెలవుల సందర్భంగా భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపధ్యంలో బుధవారం సంకటహర చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది.

**సంకట హర చతుర్దశి పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయం ముక్కంటీ దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపధ్యంలో అంజంజి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ద మైనది. బుధవారం 'సంకట హర చతుర్థశి సందర్భంగా ' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత 'అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహర చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలను 'సేవగా ' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహర చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది.ఈ నేపధ్యంలో మంగళవారం సంకట హర చతుర్థశి సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్య అతిధిగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు. తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా హోమాలు నిర్వహించారు.ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. తరువాత పూర్ణాహుతి జరిపించారు.

# రూ.14లక్షల విలువైన వాహనం విరాళం



**తిరుమల,జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి ఓ దాత 14లక్షలు రూపాయలు విలువైన వాహనాన్ని విరాళంగా ఇచ్చారు. బెంగుళూరుకు చెందిన కోదండరెడ్డి గురువారం ఉదయం ఫోర్స్ ట్రావెలర్ వాహనాన్ని తిరుమలకు తీసుకువచ్చారు. ఆలయం ముందు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వాహనం తాళాలను,డాక్యుమెంట్స్‌ను దాత టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అప్పగించారు. ఈకార్యక్రమంలో తిరుమల డిఐ జానకిరామిరెడ్డి, అన్నప్రసాదం ప్రత్యేక అధికారి శాస్త్రి ఉన్నారు.

# వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు నరకం



గురువారం మీడియాతో మాట్లాడుతున్న టిడిపి సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు

## అన్నపూర్ణ వంటి ఆంధ్రప్రదేశ్ నేడు 'అన్నమో రామచంద్రా' అంటోంది..

## రైతుల కన్నీళ్లు తుడవటానికి సిఎం, మంత్రులకు తీరికలేదు

## మీడియా సమావేశంలో పల్నాడు టిడిపి సీనియర్ నేత 'యరపతినేని'

**అమరావతి, జూలై6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైఎస్సార్సీ నాలుగేళ్ల అధికారంలో ప్రజలు నరకం అనుభవిస్తున్నారని పల్నాడు టిడిపి సీనియర్, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పరిపాలన చేతగాని ఆర్థికనేరస్థుడి చేతిలో రాష్ట్రం విలవిల్లాడుతోందని అన్నారు. అన్నపూర్ణ వంటి ఆంధ్రప్రదేశ్ నేడు అన్నమో రామచంద్రా అనే దుస్థితికి తీసుకొచ్చిన ఘనత సిఎం జగన్‌దే అని అన్నారు. గురువారం టిడిపి జాతీయ పార్టీ కార్యాలయంలో యరపతినేని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యంగా రైతుల పరిస్థితి మరింత దారుణంగా మారిందన్నారు. వారి వేదన, రోదనను వినేనాథుడు లేకుండా పోయాడన్నారు.. పంట నష్టపోయిన రైతుల వద్ద వెళ్లి ఎంత పంటనష్టం జరిగింది? ఎంత పెట్టుబడి పెట్టారనే వివరాలు అధికారులు కానీ, ప్రభుత్వ ప్రతినిధులు గానీ సేకరించలేదని అన్నారు. రైతుల వెన్నుతట్టి, వారి కన్నీళ్లు తుడవటానికి సిఎం, మంత్రులకు తీరికలేకుండా పోయిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో రైతులకు విత్తనాలు నుంచి సబ్సిడీ రుణాలు, ఎరువులు, సూక్ష్మప్రోషకాలు, యంత్ర పరికరాలు అందించామని అన్నారు. సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ, పంట బీమాసాయం, పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించామని చెప్పారు. వైఎస్సార్సీ పాలనలో దళిత, బడుగు, బలహీనవర్గాలు, మైనారిటీలపై దాడులు, వేధింపులు నిత్యకృత్యం అయ్యాయని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో భూమి కొనుగోలు పథకం కింద భూమిలేని దళిత కుటుంబానికి 3ఎకరాల భూమి ఇచ్చిందని, ఈ పథకాన్ని జగన్ సిఎం అయ్యాక రద్దుచేశారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లిచారని ఆరోపించారు. అన్నిరోగాలకు నవరత్నాలే మందని, ప్రజల జీవితాలను రోడ్డునపడేశారని అన్నారు. జగన్ గొప్పగా చెప్పిన నవరత్నాలు ఒక్కొక్కటిగా ఇపుడు నేలరాలుతున్నాయని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువులను జగన్‌రెడ్డి మద్యం దుకాణాల వద్ద కాపాలా పెట్టారన్నారు.. 'నాడు-నేడు' పేరుతో వారిపై పనిభారం పెంచి, వారి మరణాలకు ప్రభుత్వం కారణమవుతోందని అన్నారు. జగన్‌కు విద్యనేర్పిన మహానుభావుడు ఎవరా అని ఆలోచిస్తున్నామని, జగన్ ఇలా ఉన్మాదిలా తయారవుతాడని ఆయన కూడ ఊహించి ఉండరని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక, ప్రభుత్వ నోటిఫికేషన్లు లేక రాష్ట్ర భవిష్యత్‌కు ఆశాకిరణాలుగా నిలవాల్సిన యువత పెడదారిపడుతోందని అన్నారు. జగన్ పాలనలో పల్నాడులో జరిగిన దారుణాలు, రాయలసీమలో కూడ జరిగి ఉండవని అన్నారు. పట్టపగలే హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొమ్మీలు జరగుతున్నా సిఎం స్పందించరని అన్నారు.

పల్నాడులోని స్థానిక ఎమ్మెల్యే అక్రమ మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలు తీస్తున్నాడని ప్రశ్నించినందుకు గురజాల నియోజకవర్గంలో దోమతోటి విక్రమ్‌ను హతమార్చారని అన్నారు.. దళితుల రక్షణకోసం తీసుకొచ్చిన అట్రాసిటీ చట్టాన్ని వారిపైనే వినియోగిస్తూ, వారిని హింసిస్తున్నారని అన్నారు. ఒకరిని హతమార్చి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన వైఎస్సార్సీ ఎమ్మెల్సీ జైలు నుంచి వచ్చేటపుడు ఘనస్వాగతాలు పలికారని అన్నారు. కాగా మహిళలపై జరిగే దాడులకు లెక్కేలేకుండా పోయిందని అన్నారు. జరిగే దారుణాల వెనుక అధికార పార్టీ నేతలు, కార్యకర్తలున్నా సిఎంలో చలనం ఉండదని అన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యానికి 60 నుంచి 70వేల మంది చనిపోయారని, దాదాపు 2 లక్షల మంది కాళ్ల చేతులు చచ్చుబడి మంచాలకు పరిమితం అయ్యారని అన్నారు. ఎపి పోలీసులను అవమానించిన జగన్‌రెడ్డి కోసం రాష్ట్ర పోలీసు శాఖ ఎందుకు పనిచేస్తోందని ప్రశ్నించారు.

తన అవసరం, స్వార్థం కోసం జగన్‌రెడ్డి ఎవరినైనా బలిచేస్తారని, ఆయన నవ్వు వెనుక ఉండే విషాన్ని, దుర్మార్గపు ఆలోచలను అధికారులు గ్రహించాలని కోరారు. రాష్ట్రంలో జరిగిన దారుణాలపై పోలీసుశాఖ కూడ చోద్యం చూడటం బాధాకరమని అన్నారు. సిఎం తాజాగా ఢిల్లీకి వెళ్లి ముందస్తు ఎన్నికలకు వెళతామని చెప్పడానికి కారణం ప్రజల్లో తన పరువు పోయిందనే అన్నారు. ఎన్నికలు ఎపుడు జరిగినా జగన్‌రెడ్డి ఇంటికెళ్లటం ఖాయమని, ఇంట్లోకి వెళ్లేవారి గురించి ఆలోచించాలిగానీ, ఇంటి నుంచి బయటకు వెళ్లేవారి గురించి కాదన్నారు. ఏస్థాయి అధికారులైనా సైకో సిఎంను నమ్మి, నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తూ తగినమూల్యం చెల్లించుకుంటారని అన్నారు. అప్పుల ఊబినుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించటం కోసం ప్రజలంతా చంద్రబాబుతో కలిసి నడవాల్సిన సమయం వచ్చిందన్నారు.

## అణగారినవర్గాలను వృద్ధిలోకి

# తీసుకొచ్చిన మహనీయుడు

### టిడిపి కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతి సభలో నేతల నివాళి



గురువారం టిడిపి కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, రాజకీయాలంటే అణగారినవర్గాలను వృద్ధిలోకి తీసుకురావటమేనని నమ్మి, ఆచరణలో చేసి చూపించిన మహనీయుడు జగజ్జీవన్‌రామ్ అని టిడిపి నేతలు నివాళులర్పించారు అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌ల బాటలోనే చంద్రబాబునాయుడు శ్రమిస్తున్నారని అన్నారు.. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్లరామయ్య, ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి, మాజీ మంత్రులు ఆలపాటి, ప్రత్తిపాటి, మాజీ ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, చిరంజీవులు, శ్రీరామ్ తాతయ్య, మాజీ ఎమ్మెల్సీ జగదీశ్, పార్టీ సీనియర్ నేతలు బేబీ నాయన, ఏవీ రమణ, బొద్దులూరి వెంకటేశ్వరరావు, కోడూరి అఖిల్, పరుచూరి కృష్ణ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర తదితరులున్నారు. ఈసందర్భంగా టిడిపి ఎమ్మెల్యేడోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ, మహనీయుల అడుగుజాడల్లో తెలుగుదేశం పార్టీ దళిత, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తీవ్రమైన కృషిచేస్తోందని అన్నారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, బలహీనవర్గాల ఆశాజ్యోతి వర్ధంతిని జరుపుకుంటున్న తరుణంలో ఆయన చేసిన సేవలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ఇతర వర్గాలతో సమానంగా దళితులకు స్వేచ్ఛ, గౌరవం కల్పించేందుకు జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ, రాజకీయాలంటే అన్నివర్గాలకు సమాన న్యాయం చేయటమేనని నమ్మి, ఆచరణలో చూపించిన గొప్పవ్యక్తి జగజ్జీవన్‌రామ్ అని చెబుతూ, టిడిపి ఎస్సీవర్గంలోని మాదిగల కోసం ప్రత్యేక రిజర్వేషన్లు తీసుకొచ్చిందన్నారు.

వార్త

ఎలా పొందాలో తెలుసుకుంటే, అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.

-ఆడమ్స్ బెక్

# దేవుళ్లకీ 'శఠగోపాలు'

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు వేలాది కోట్లరూపాయల ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు కూడా నోచుకోలేక, కనీసం దీపంపెట్టే దిక్కులేక కళావిహీనంగా ఎన్నో దేవాలయాలు మిగిలిపోతున్నాయి. జీర్ణావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుళ్ని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుంచి దేవాదాయ వ్యవస్థ పతనం ప్రారంభమైందని చెప్పొచ్చు. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్న కొద్దీ దేవుళ్లకు, భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. ఎన్నోసార్లు ఈ విషయంలో హిందూ ధర్మాచార్యులు, పీఠాధిపతులు ఆందోళన వ్యక్తం చేశారు. దేవాలయాల్లో వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని పలువురు పీఠాధిపతులు, మఠాధిపతులు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశారు. దేవాలయాల ఆస్తులు కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని కూడా అభిప్రాయపడ్డారు. ఎందరో భక్తులు, మరెందరో పాలకులు దేవాలయాల ఆస్తులను కాపాడడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని హామీలిచ్చారు. వాగ్దానాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ దేవుళ్ల మంత్రి దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోబోతున్నట్లు మంగళవారం ప్రకటించారు. దేవుళ్ల ఆస్తులను అక్రమించేవారికి దుర్వినియోగపరిచేవారిని వదిలిపెట్టమని క్రిమినల్ చర్యలకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. గతంలో కూడా ఎందరో మంత్రులు, ముఖ్యమంత్రులు సైతం హెచ్చరికలు జారీ చేసిన సందర్భాలున్నాయి. కానీ ఎవరు ఎంత అరిచిగీ పెట్టినా, ఎన్ని హెచ్చరికలు చేసినా నివారించలేకపోతున్నారు. ఒర్లిఒర్లి వారుపోతారు వండకతిని వీరుపోతారన్నట్లుగా ఉంది పరిస్థితి. గతంలో ఎన్నో విదేశీ దాడులను ఎదుర్కొని, మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీలను నివారించలేకపోతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ముప్ఫైఆరువేలకుపైగా దేవాలయాలున్నట్లు అందులో పదిశాతం దేవుళ్లు నిత్యపూజలు అందుకోలేకపోతున్నారని చెప్పొచ్చు. ఆస్తులను ఆక్రమించడమే కాదు వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన అపూర్వ శిల్పఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో ఉన్న విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడినా అంతంత మాత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను పరిరక్షించాల్సిన దేవాదాయశాఖ కానీ, పాలకులు కానీ శ్రద్ధతీసుకోవడం లేదేమోననిపిస్తున్నది. రెండు తెలుగురాష్ట్రాల్లో వాస్తవంగా దేవాదాయ భూములు ఎన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? తదితర వివరాలు దేవాదాయ శాఖవద్ద స్పష్టంగా లేవనిచెప్పొచ్చు. తెలిసినా బయట పెట్టరు. తెప్పిస్తున్నాం, పరిశీలిస్తున్నాం అంటూ నెలలు, సంవత్సరాలుకాలం గడుపుతున్నారే తప్ప అసలు లెక్క తేల్చడం లేదు. గతంలో ఈ భూముల రికార్డులు ఎంతో పకడ్బందీగా నిర్వహించేవారు. వాటిపై వస్తున్న ఆదాయమెంత? ఎంత ఖర్చుపెడుతున్నారు? తదితర వివరాలన్నీ రికార్డుల్లో నమోదు చేయడమేకాదు జమాబందిరూపంలో తనిఖీలు కూడా చేసేవారు. ఇప్పుడు రికార్డులు రాస్తున్నారేమోకానీ అవి ఏమేరకు వాస్తవమో అనేది ప్రశ్నార్థకమే. వందలాది ఎకరాల భూములు ఉన్న దేవుళ్లకు నిత్యపూజలు జరగడంలేదంటే ఏమనుకోవాలి? ఏదో నామమాత్రపు కౌలు ఇచ్చే సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇటీవల కాలంలో ఇటు తెలంగాణలో కానీ, అటు ఆంధ్రప్రదేశ్‌లో కానీ భూముల విలువ ఎంత పెరిగాయో అందరికి తెలుసు. వాస్తవంగా ఈ భూముల రికార్డులకు సంబంధించి నిజాం కాలం నుంచి ఒక నిర్దిష్టపద్ధతిలో నమోదుచేసేవారు. తెలంగాణ రెగ్యులేషన్స్ కింద 1349 ఫస్లీ నుంచి తెలంగాణలోని మొత్తం దేవాలయ భూముల రికార్డులు, వాటిపై వస్తున్న ఆదాయం, తదితర అంశాలను నమోదు చేసేవారు. ఆదాయ, ఖర్చులకు సంబంధించి కూడా ఆర్డీఓఅధికారితో జమాబంది పేరుతో పరిశీలించే వారు. ఏమాత్రం దేవుడిసొమ్ము భోంచేసినట్లు తేలినా శిక్షలు తీవ్రంగాఉండేవి. అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌లో మద్రాసుయాక్టు అమలులోఉండేది. ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం పాతచట్టాన్నే అమలుచేశారు. 1966లో 17/66 చట్టంద్వారా తెలంగాణ, ఆంధ్ర దేవాలయశాఖలను కలిపివేశారు. కానీ రానురాను దేవుళ్ల భూములు అన్యాక్రాంతం కావడం ఆక్రమణలు పెరిగిపోయాయి. దీనికితోడు సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టానుసారంగా దేవుళ్లభూములను కేటాయించడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఇక భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు పక్కదారిపడుతున్నాయి. దేవుళ్ల హుండీలకు కన్నాలు వేస్తున్నారు. ఇప్పటికైనా దేవుళ్ల ఆస్తులను కాపాడే విషయంలో పాలకులు శ్రద్ధ చూపాలి. దేవాలయాలకు సంబంధించి ఎక్కడెక్కడ భూములున్నాయి? వాటిపై వస్తున్న ఆదాయమెంత? ఆక్రమణలకు గురైనవి ఎన్ని? తదితర వివరాలను బయటకు తీసి చర్యలు తీసుకోగలిగితే దేవుళ్లకు ఎంతోసేవ చేసినవారవుతారు. అలాగే సేవాధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయాల ఆస్తులను పరిరక్షించేఉద్యమంలో భాగస్వాములు అవుతారన్న విశ్వాసం ఉన్నవారినే ధర్మకర్తలుగా నియమిస్తే కొంతవరకైనా ఈ ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది.

సర్వశక్తి నీలో నిగూఢమై ఉంది. నీవు ఏదైనా చేయగలవు. అన్నీ చేయగలవు.




స్వామి వివేకానంద

మానవుడు పక్షిలా ఎగరడం, చేపలా ఈదడం నేర్చుకున్నాడు కాని, మనిషిగా భూమి మీద బతకడం నేర్చుకోలేదు.



బెర్ట్రాండ్ రస్సెల్

# ప్రజావాక్కు



## విలువ లేని నోటా

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరికీ ఓటు వేయడం ఓటరుకు ఇష్టం లేకపోయిన సందర్భంలో నోటా ఐచ్ఛికాన్ని అతనుఎంపిక చేసుకోవచ్చు అని కేంద్రఎన్నికల సంఘం 2013లో నోటాను ప్రవేశపెట్టింది. ఇటీవల జరుగుతున్న ఎన్నికల్లో భారీగా నోటాకు ఓట్లు పడుతున్నాయి. కొంతమంది పార్టీ అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువఓట్లు పడుతున్నాయి. నోటాకు ఎక్కువగా ఓటు పోలైనప్పటికీ వాటితో సంబంధం లేకుండా అభ్యర్థులకు వచ్చిన ఓట్లలో ఎవరికి ఎక్కువ వస్తే వారినే విజేతగా ప్రకటిస్తామని ఎన్నికలసంఘం పేర్కొంది. దీనివల్ల నోటా ఐచ్ఛికాన్ని ఎంచుకున్న ఓటర్ల ఓట్లు శూన్యం అవు తాయి. దీని ద్వారా ఎన్నికల ఫలితాల్లో, వ్యవస్థల్లో మార్పేమిరాదు. కాబట్టి ఎన్నికల సంఘం సంస్కరణలు చేపట్టి అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే ఆ అభ్యర్థుల ఎన్నికను రద్దు చేసి కనీసం ఐదు నుంచి పది సంవత్సరాలు వరకైనా ఎన్నికల్లో పోటీ చేయకుండా నిలువరించాలి.

-సోమేష్, సోగనూర్, కర్నూల్‌జిల్లా

## పెరుగుతున్న అవినీతి

బిజెపి జాతీయ నాయకులు ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లి జగన్ పాలనఅంతా అవినీతిమయంఅంటారు. తెలంగాణకు వచ్చి కెసిఆర్ పాలనను అదే మాట అంటారు. ఇంతటి అవినీతి ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలోను లేదని అంటారు. మరో ప్రతిపక్ష పార్టీపాలిత రాష్ట్రానికి వెళ్లినా అంతే. ఎన్నికలు జరిగే ముందు వారి నోటి నుంచి వచ్చే మాట ఇదే. అయితే నిన్నమొన్నటివరకు వారి పాలనలో ఉన్న కర్ణాటకలో బహిరంగంగా అవినీతి కార్యకలాపాలు జరిగాయి. బొమ్మై ప్రభుత్వం 40 శాతం కమిషన్ల ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది. ఈ కారణంతోనే ఆ రాష్ట్రంలో బిజెపి అధికారాన్ని కోల్పోయింది. ఇక మూడు దశాబ్దాలకు పైగా అధికారంలో ఉన్న గుజరాత్‌లో చాపకింద నీరులా అవినీతి జరుగుతోంది. వీటిగురించి మాత్రం మాట్లాడరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అర్హులకు పింఛన్ అందించాలి

చాలామందికి అర్హత ఉన్నప్పటికీ కొత్తగా పింఛన్‌లు మంజూరు కావడంలేదు. ప్రభుత్వ యంత్రాంగంనూతన పింఛన్‌ల కొరకు నిధులు విడుదల చేయాలి. అర్హత కలిగిన పింఛన్‌దారులు ఎలాంటి షరతులు లేకుండా పింఛన్‌లు మంజూరు చేయాలి. నూతనంగా పింఛన్‌లు మంజూరు చేస్తే చాలామంది. ఏ ఆధారం లేనివారికి ఆర్థిక చేయూత అవుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## భగ్గుమంటున్న టమోటా

ఎవ్వరూ ఊహించనిరీతిలో ఈ మధ్యకాలంలో ఉల్లిని తలదన్నే రీతిలోటమోటాధరలు ఒక్కసారిగా ఆకాశాన్నిఅంటాయి. దాంతో సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం భగ్గుమంటున్న టమోట ధరను చూసి బేంబేలు ఎత్తిపోతున్నారు. ముఖ్యంగా ఈ టమోట ధరలు కనీవిని ఎరుగని రీతిలో గతంలో ఎన్నడూలేని విధంగా కిలో టమోట ధర ఏకంగా 160 రూపాయలకు చేరుకొని దేశవ్యాప్తంగా ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది అనే మాట సత్యదూరం కాదు. అదే విధంగా మనం తినే ఆహారంలోకి ఏ కూర వండుకోవాలన్నా టమోట అన్నది అత్యంత అవశ్యకం. దీంతోతప్పనిసరి పరిస్థితుల్లో కొంతమంది సామాన్య ప్రజానీకం టమోటను ఏ పావుకిలోనో అరకిలోనో కొంటూ ఎలాగోలా సర్దుపాటు చేసుకొనే ధోరణిలో ముందుకు వెళుతున్నారు. మరి కొంత మంది ఏమో ఈ టమోట ధర ధాటికి తట్టుకోలేక టమోటను వాడటం సైతం మానివేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అంతేకాదు ఒక్క టమోట ధరనే కాదు బజారులో దొరికే అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఇలాగే అసాధారణ రీతిలో పెరిగిపోయి ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులపాలు చేస్తున్నాయి.

-బి.మధుసూదన్‌రెడ్డి, నంద్యాలజిల్లా

## వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులు ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగి ఉంటుంది. ఈ భూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి. ఈ భూమిపై ఉన్న ప్రతి జీవికి పర్యావరణ వ్యవస్థలో పాత్ర ఉంది.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

## ఖాళీల భర్తీ మాటేమిటి?

గత నాలుగు సంవత్సరాలలో ఒక్కఉపాధ్యాయుని కూడా నియమించలేదు. అలాగే అనేక ప్రభుత్వ కళాశాలల్లో అధ్యాపకులను నియమించలేదు. సరైన బోధనలేక పేద విద్యార్థులు మధ్యలోనే బడి మానేస్తున్నారు. వారికిచ్చే పుస్తకాలు సకాలంలో అందవు. ఉన్న ఉపాధ్యాయులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. అనేక పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవు. మంచినీటి సౌకర్యం లేని పరిస్థితి. పేదలకు అందుబాటులో ఉన్న అనేక బడులు అర్థాంతరంగా మూసివేశారు.

-జి.రామకృష్ణ, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రభుత్వ ఆదాయ వనరు, ప్రజారోగ్యం చేజారు

**ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలిలో మద్యం తాగడం బాగా అధికమవుతుంది. ఎంతగా అంటే అది అన్‌లిమిటెడ్‌గా, అన్‌స్టాపబుల్‌గా, తీవ్రంగా, భయానకంగా ఉంది. ముఖ్యంగా పిల్లలు, స్త్రీలలోను తాగేవారి సంఖ్య ఎక్కువైపోతుంది. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని తెలిసి కూడా తాగాలనే కంటిసాకులతో ప్రజలు తమ ఆరోగ్యాన్ని నష్టపరుచుకుంటున్నారు. ఎక్కువ, తక్కువ అనే తేడా లేకుండా తాగే వారిలో రోగనిరోధక శక్తి బాగా తగ్గుతుంది. బిపి పెరుగుతుంది. షుగర్, గుండె సమస్యలు, కడుపులో అల్సర్లు, ఇన్ఫెక్షన్లు, న్యూమోనియా, మెదడు, కాలేయానికి సంబంధించిన సమస్యలు ఏర్పడతాయి. దీనికి బాని సగా మారిన కొంత మందిలో ఆ మత్తులో హింసాప్రవృత్తి పెరిగి పోతుంది. నేడు సమాజంలో జరిగే హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దుర్మార్గాలు, వాహన ప్రమాదాలు తదితర ఘటనలకు ప్రధాన కారణం మద్యం తాగడం వల్లనేనని ఎన్నో నివేదికలు తెలిపినాయి.**



మేకిరి దామోదర్

మనిషి ప్రశాంత జీవనాన్ని చెడగొట్టి అనర్థాలకు, అనారోగ్యానికి గురిచేసే మద్యపాన వ్యసనాన్ని తక్షణమే నియంత్రించుకుంటూ పూర్తిగా మానివేయాలని దుర్భర పరిస్థితులు హెచ్చరిస్తున్నాయి. సామాజిక బాధ్యతతో ప్రభుత్వాలు కూడా వెనువెంటనే నిషేధించాల్సి ఉంది. తాత్కాలికంగానో, సరదాల పేరుతో మద్యపాన వ్యసనానికి బానిసై కుటుంబ బాధ్యతలను, బంధాలను సామాజిక బాధ్యతలను విస్మరించి వయో(లింగ) బేధాలు మరిచి చిత్తుగా తాగేస్తూ ఇల్లును, ఒల్లును గుల్ల చేసుకుని అనారోగ్యం పాలవుతున్నారు. మనసును, నాలుకను అదుపు చేసుకొనలేని స్థితిలో మద్యానికి బానిసగా మారి పోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. మద్యం అమ్మకాలపై ప్రభుత్వ నివేదికలే ప్రస్తుత దుర్భర పరిస్థితిని రూఢీ చేస్తున్నాయి. గుడి, బడి అనే తేడా లేకుండా ఇలా అడుగడుగునా ఎక్కడపడితే అక్కడ మద్యం షాపులు దర్శనమిస్తున్న వాస్తవాన్ని కాదనగలమా! వ్యక్తులు, వ్యవస్థలు మద్యం వినియోగం(వ్యాపారం) జోరుపెంచుకుంటూ ఆ ఆదాయంతోనే నేడు ప్రభుత్వాలు నడుస్తున్నాయంటే పరిస్థితి ఎంతగా దిగజారిపోయిందో అర్థమవుతుంది. ఇలా తప్పుల మీద తప్పులు చేస్తూ అబ్బే తప్పు చేశామని చింతిస్తూ, తిరిగి మళ్లీ అదే తప్పులు చేస్తుంటే దానిని పశ్చాత్తాపమంటారా! ఆ పశ్చాత్తాపానికి విలువేముంది. ప్రజారోగ్యానికి పట్టం కట్టాల్సిన ప్రభుత్వాలు, వ్యక్తుల తొందరపాటు నిర్ణయాలు, చర్యల మూలంగా రేపటి సమాజం ఎన్నో అనర్థాలు, మానసిక బలహీనతలతో రోగగ్రస్తంగా మారబోతుందని గమనించండి. ఆ సమాజం ముందు నేటి వ్యక్తులు, వ్యవస్థలు దోషులుగా నిలబడాల్సి వస్తుంది. ప్రభుత్వాలు, మనుషులు సమష్టిగా ఈ మద్యం వల్ల జరిగే అనర్థాలు, నష్టాల నుండి చైతన్యవంతులై అవగాహన పెంచుకుంటూ క్రమేణా నియంత్రిస్తూ, నిషేధించే విధానాలు రావాలి. ఈ ప్రశ్న అడిగేవారు లేరు. ఎందుకంటే క్రమక్రమంగా అందరినీ ఈ ఊబి (మద్యం వ్యసనం)లోకి ప్రభుత్వాలు నెట్టి వేస్తున్నాయి. బాధితులు ఊగిపోతున్నారు. వీరు, వారు ఎలా సమర్థించుకుంటారంటే అబ్బే నేనేమీ ఎక్కువ మద్యం తాగడం లేదు. తినే ముందు రోజుకు ఒక పెగ్ వేస్తుంటా అంతే! కొందరు అదీ అప్పుడప్పుడే చుట్టాలు, స్నేహితులు వస్తే కొద్దిగా మరి తప్పదుగా అంటారు. ఇంకొందరు ధనవంతులు, ధనవంతులని నమ్మించాలని నేనైతే చాలా ఖరీదైన మద్యం తాగుతాను అంటారు. నేనైతే ఫారెన్ సరుకునే తీసుకుంటానంటారు. రెక్కాడితే కానీ డొక్కాడని పేదవారు పొద్దస్తమానం కాయకష్టం చేసి రాత్రి ఆ బాధను మర్చిపోవడానికి చీప్ లిక్కర్‌తో పూటగడిపేస్తారు. మనుషులు వారి వారి స్థాయిలను బట్టి ప్రతిరోజు మద్యం తాగడం



పరిపాటిగా మారిపోతుంది. మద్యం లేని పెళ్లిలేదు. పుట్టుక లేదు, పండుగ లేదు. కాలక్షేపం లేదు. చివరకు చావుకు కూడా అది లేకుండా అంతిమయాత్ర సాగదు. ఇది ఎవరు కాదనలేని పచ్చి నిజం. ఈ పరిస్థితి మార్చలేమా? మద్యం తాగడం వల్ల జరిగే అనార్థలు, అనారోగ్యాలకు ముమ్మాటికీ మనమే కారణం. వైద్యులు ఒకవైపు మద్యం కొంత తాగినా ఎంత తాగినా ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. అందులో భాగంగా ఈ మద్యం తాగడం మూలంగా అనర్థాలు, అనారోగ్యంపై అంతర్జాతీయ పరిశోధన ద్వారా వెల్లడైన కీలక అంశాలు ఇలా ఉన్నాయి. తాజాగా ఆక్స్‌ఫర్డ్ పాపులేషన్ హెల్త్ పేకింగ్ యూనివర్సిటీ పరిశోధకులు చాలా కాలంగా సుమారు ఐదు లక్షల మంది మద్యం బాధితులపై కీలక పరిశోధన చేసి విస్తుపోయే నిజాలను వెల్లడించారు. గతంలో ప్రపంచ ఆరోగ్యసంస్థ మద్యం 28 రోగాలకు కారణం అవుతుందని తేల్చి చెప్పింది. కానీ నేడు మద్యం తాగడం వల్ల ప్రత్యక్షంగా 61 రోగాలకు, పరోక్షంగా 206 వ్యాధులకు కారణమవుతుందని తాజా పరిశోధన స్పష్టం చేయడం గమనార్హం. మద్యం ఎక్కువ తాగినా తక్కువ తాగినా మనిషి శరీరంలోని అన్ని అవయవాలపై దాని దుష్ప్రభావం ఉంటుందని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా మద్యం తాగడంవల్ల యేటా 30లక్షల మంది చనిపోతున్నారని కోట్ల మంది అనారోగ్యం, అంగవైకల్యానికి గురవుతున్నారని తెలిపింది. ఈ తాజా అధ్యయనం నేచర్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురితమైనది. వివిధ వయసులకు చెందిన 5,12,724 మంది పై చైనాలో ఐదేళ్లపాటు అధ్యయనం చేశారు. సుమారు లక్ష మందికిపైగా మద్యం తాగిన బాధితుల ఆరోగ్య సమస్యలను పరిశీలించారు. వారి జీవనశైలి, ప్రవర్తన, మద్యం అలవాటు, జరుగుతున్న చికిత్స వివిధ అవయవాలపై దాని దుష్ప్రభావం, క్రమం తప్పకుండా తాగేవారిని, అప్పుడప్పుడు తాగేవారిని ఇలా 12యేళ్ల ఆస్పత్రుల రికార్డులు అనుసంధానం చేసి అంచనా వేశారు. జన్యు విశ్లేషణ కూడా చేశారు. మద్యం తాగే వారు 35 ఏళ్ల నుంచి 84 ఏళ్లలోపు ఆస్పత్రుల్లో చేరడమో, మరణించడమో జరిగిందని గుర్తించారు. చివరగా తెలిసి వచ్చే అంశం ఏమిటంటే మద్యం తాగడం వల్ల మనకై మనమే అనారోగ్యాన్ని కొని తెచ్చుకోవడమే అని తెలుస్తుంది. ఆధునిక కాలంలో మారుతున్న జీవనశైలిలో మద్యం తాగడం బాగా అధికమవుతుంది. ఎంతగా అంటే అది అన్‌లిమిటెడ్‌గా, అన్‌స్టాపబుల్‌గా, తీవ్రంగా, భయానకంగా ఉంది. ముఖ్యంగా పిల్లలు, స్త్రీలలోను తాగేవారి సంఖ్య ఎక్కువైపోతుంది. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదని తెలిసి కూడా తాగాలనే కంటిసాకులతో ప్రజలు తమ ఆరోగ్యాన్ని నష్టపరుచుకుంటున్నారు. ఎక్కువ, తక్కువ అనే తేడా లేకుండా తాగే వారిలో రోగనిరోధక శక్తి బాగా తగ్గుతుంది. బిపి పెరుగుతుంది. షుగర్, గుండె సమస్యలు, కడుపులో అల్సర్లు, ఇన్ఫెక్షన్లు, న్యూమోనియా, మెదడు, కాలేయానికి సంబంధించిన సమస్యలు ఏర్పడతాయి. దీనికి బానిసగా మారిన కొంత మందిలో ఆ మత్తులో హింసాప్రవృత్తి పెరిగిపోతుంది. నేడు సమాజంలో జరిగే హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దుర్మార్గాలు, వాహన ప్రమాదాలు తదితర ఘటనలకు ప్రధాన కారణం మద్యం తాగడం వల్లనేనని ఎన్నో నివేదికలు తెలిపినాయి. అయినా పాలకుల్లో పాలితుల్లో మార్పురాలేదు. రోజురోజుకు మద్యం తాగడం పెరిగిపోతూనే ఉంది. ఇలా అయితే ఎలా? మద్యంసృష్టించే విధ్వంసం అణువిస్ఫోటనం కన్నామిన్నగా స్లోపాయిజనై ఆరోగ్యాన్ని నాశనం చేస్తుందనే సోయి కూడా లేదు. కావున పాలకులు, పాలితులు మద్యాన్ని నిషేధించాలి. మద్యం ప్రియులు దీన్ని మానేయడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని, మానేయడమే పరిష్కారమని భావించాలి. పాలకులు మానవీయ కోణంలో ఆలోచించి నియంత్రిస్తూ, నిషేధంవైపు అడుగులువేయాలి. పాలకులు ప్రజారోగ్యాన్ని నిర్ణయానికి కట్టుబడాలి. ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు. ఆనందానికి మించిన ప్రశాంతత లేదు. ●

# జనాభా పెరుగుదలను అరికట్టలేరా?



మునిగంటి శతృఘ్నచారి

మనకు స్వాతంత్ర్యం లభించే 1947 నాటికి మన దేశ జనాభా 38 కోట్లు ఉండేది. ఈ సంవత్సరం జనవరి నాటికి 142కోట్లు దాటి ప్రపంచంలోని 196 దేశాలలో అగ్రగామిగ నిలిచింది. జనాభాను అరికట్టడంలో చైనా జాగ్రత్తపడుతూ ఉంది. కాబట్టి ప్రథమస్థానం నుండి రెండో స్థానంలోకి వచ్చింది. ఈ 75 సంవత్సరాల కాలంలో ఇంత వేగంగా ఎందుకు అభివృద్ధి చెందింది. మనం పారిశ్రామిక రంగంలో, నీటి పారుదల రంగంలో, వ్యవసాయరంగంలో విద్యా, వైజ్ఞానిక రంగాలలో చివరకు అణు అంతరిక్ష రంగాలలో కూడా ఎంతో అభివృద్ధి చెందుతూ వస్తున్నాం. కాని ఏంలాభం? అన్నింటి కంటె జనాభా పెరుగుదలలో వాయువేగంతో అభివృద్ధి చెందుతున్నాం. ఈ అధిక జనాభా వల్ల మానవుని మనుగడ అన్ని రంగాలలో కష్టాల్ని ఎదురుకొక తప్పదు. ఉదాహరణకు పద శతాబ్దంలో మన దేశ జనాభా పదికోట్లు ఉండేదట. వర్షాలతో కురిసిన నీరు కాలువలుగా పారుతూ, వాగులలో కలిసేవి. ఆ తరువాత వాగులు నదులలో కలిసేవి. ఆ నదులు పారుతూ సముద్రంలో కలిసేవి. అయితే ఈ కాలువలుగా, వాగులుగా, నదులుగా పారే నీళ్లు మనం వాడుకునే వాళ్లం. స్నానాలకు, బట్టలు ఉతుక్కోవడానికి, తాగడానికి, వ్యవసాయానికి వాడుకున్నాం. అందుకే గ్రామాలన్నీ కూడా ఈ పారే నీటి సమీపంలోనే ఏర్పడ్డాయి. 15వ శతాబ్దం వచ్చేవరకు మన జనాభా 20 కోట్లు దాటింది. ఈ పారేనీళ్లు సరిపోక వర్షంనీటిని అదిమిపట్టుకొని చెరువులు తవ్వుకొని బంధించుకున్నాం. మన అవసరాలన్నింటికి ఆ నీళ్లు వాడుకోవడమే కాకుండా చిన్నచిన్న కాలువలు తవ్వుకొని వ్యవసాయానికి కూడా వాడుకున్నాం. 19వ శతాబ్దం వచ్చేవరకు మన జనాభా 35 కోట్లు దాటింది. నీటి వాడకం ఎక్కువై చెరువులు ఎండిపోవడం మొదలైంది. అప్పుడే వ్యవసాయానికి మోటబావులు, మన అవసరాలకు చేద బావులు తవ్వుకోవడం మొదలైంది. అంటే భూమిలో ఇనికిన నీరునుమనం వాడుకోవడం ప్రకృతి విరుద్ధమేకదా. 1950 నాటికి జనాభా



40కోట్లకు చేరింది. ఆ బావులు ఎండిపోవడం మొదలయ్యాయి. బోరింగులు తవ్వడం మొదలయ్యాయి. ప్రస్తుతం మన జనాభా 142 కోట్లు దాటింది. ఇల్లు కట్టుకోవాలంటే ముందు బోరింగులు వేసుకుంటున్నారు. ఇలాగే జనాభా పెరుగుతూఉంటే బోరింగులలో నీళ్లురావు నదులు కూడా ఎండిపోతాయి. అధిక జనాభా వల్ల ఇంకా ఎన్నో నష్టాలు కలుగుతాయి. అందరికి జీవనోపాధి లభించదు. వసతికై ఇళ్లు లభించవు. లభించినా విపరీతమైన రద్దీ ఉంటుంది. యాభైగజాల ఇంట్లో ఇరవై, ముప్ఫైమంది ఉండవలసి ఉంటుంది. ఇందుకు ఉదాహరణ ముంబైలోని దారాలి ప్రాంతం. ఒక చదరపు కిలోమీటరు ప్రాంతంలో మూడున్నర లక్షల మంది నివసిస్తున్నారట. ప్రపంచంలోనే రికార్డు. విస్తీర్ణంలో మనదేశానికి రెట్టింపు ఉంటుంది ఆస్ట్రేలియా దేశం. కానీ అక్కడి జనాభా కేవలం రెండు కోట్ల ఎనభై లక్షలు. అంటే ఒక్క ముంబాయి నగర జనాభా కంటే తక్కువ. జనాభా పెరిగే కొద్దీ ఇళ్ల నిర్మాణాలు పెరుగుతాయి. జనాభా పెరుగుతున్నకొద్దీ గ్రామాలు కూడా బాగా విస్తరిస్తున్నాయి. దీనివల్ల అడవులు, చెట్లు తగ్గిపోతున్నాయి. జలకాలుష్యాలు, వాతావరణ కాలుష్యాలు సర్వసాధారణమైనాయి. వాహనాలు విపరీతంగా పెరిగి రోడ్లన్నీ రద్దీగా ఉంటున్నాయి. నిత్యం యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. వీటన్నింటికి అధిక జనాభానే కారణం. ప్రపంచంలో చాలా దేశాలు జనసాంద్రత పాటిస్తున్నాయి. ఆ జనసాంద్రత విషయమై మన భారతదేశంలో 50కోట్లలోపే జనాభాఉండాలి. కాని 2024 వరకు 150కోట్లు అవుతుంది. జనాభా పెరుగుతుంటే మనుషుల మధ్యపోటీతత్వం పెరుగుతుంది. స్వార్థం పెరుగుతుంది. దొంగతనాలు, రౌడీయిజం, గుండాయిజం పెరుగుతుంది. అంతేకాకుండా రకరకాల రోగాలబారిన పడుతుంటారు. ఏదిఏమైనా ఈ అధికజనాభాను నియంత్రించాలి తప్పదు. ఈవిషయంలో కొంత మతపిచ్చి కూడా తోడైందని చెప్పవచ్చు. హిందువుల గ్రోత్‌ఆఫ్ పాపులేషన్ 12.3 శాతం ఉంటే ముస్లింలది 25.7 శాతంఉంది. అంటే హిందూవుల కంటే రెట్టింపు కన్నఎక్కువ. ఈ అధిక జనాభా విషయంలో కేంద్రం ఇప్పటికైనా కఠిన నిర్ణయాలు తీసుకోకతప్పదు. ఇద్దరికంటె ఎక్కువ మంది సంతానం ఉన్న వాళ్లకు ప్రభుత్వం నుండి ఎటువంటి రాయితీలు ఇవ్వదు. కఠిన నిర్ణయాలు తీసుకుంటేతప్పఅధిక జనాభాను నియంత్రించలేము. అందువలన పాలకులు రాజకీయపార్టీలు దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలి. ప్రజలను చైతన్యపరచాలి. ●

(రచయిత: కార్యదర్శి రాష్ట్ర బిసి సంఘం)

# ఏకరీతి పౌరస్మృతి అమలు సాధ్యమేనా?

జి.అశోక్ కుమార్

ఒకే దేశం, ఒకే చట్టం. అసలు ఈ ఏకరీతి పౌరస్మృతి అంటే ఏంటి? మనం అనుకునేంత సులువు కదా! అసలు రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏం సూచిస్తున్నాయి. ఈ చట్టాన్ని అమలు పరిస్తే మతం స్వేచ్ఛకు ఏమైనా భంగం కలిగిస్తుందా? ఈ యూనిఫాం సివిల్ కోడ్‌పై ఎందుకు వ్యతిరేకత వస్తోంది. దీనిపై ఎందుకింత అపోహలు, మత సంస్థలు ఎందుకు ఒప్పుకోవడం లేదు. పౌరస్మృతి వల్ల కలిగే ప్రయోజనాలేంటి? తలెత్తబోయే సమస్యలేంటి? కేంద్ర సర్కార్ యూనిఫామ్ సివిల్ కోడ్‌ని ఎందుకింత సీరియస్‌గా తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం 1998, 2019లో తమ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా దీనిని అమలు చేస్తుందా. ప్రస్తుత సమయంలో దీనిపై వేడివేడిగా చర్చ జరుగుతుంది. ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం 22వ లా కమిషన్ రెండూ కలిపి ఈచట్టాన్ని అమలు చేయాలని అనుకుంటున్నారు. కానీ మేధావి వర్గం మాత్రం అభివృద్ధి చెందిన దేశాలలో ఇది బాగా పనిచేస్తుంది. అది కూడా ఒకే మతం అమలులో ఉన్న దేశాలలో మాత్రమే విజయవంతంగా పనిచేస్తుంది. అన్యమతస్తులు కలిసి జీవిస్తున్న మనదేశంలో అంతగా ప్రభావం చూపకపోవచ్చని అభిప్రాయపడుతున్నారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, ఆర్టికల్ 25,30లను ఫ్రీడమ్ ఆఫ్ రిలీజియన్ వైలేషన్ చేస్తుందని కొందరి వాదన. దేశంలో రెండూ న్యాయవ్యవస్థ ప్రధానంగా రాజ్యాంగ ద్వారా నడుస్తున్నాయి. క్రిమినల్ లా, సివిల్ లాస్ ద్వారా న్యాయవ్యవస్థలో చట్టాలను అమలుపరుస్తున్నాయి. అయితే క్రిమినల్ లా అనేది మొదటి నుండి కులం, మతం, ప్రాంతాలతో సంబంధం లేకుండా భారతీయులందరికీ సమానంగా చట్టాలను వర్తింపబడతాయి. కానీ సివిల్ లాస్ మాత్రం మతం, కులాల ప్రాతిపదికన ఏ మతం ఆచరణలు ఎలా ఉన్నాయో ఆ విధంగా వర్తించేలా చూస్తుంది. కానీ ఇప్పుడు తీసుకువచ్చే చట్టం మాత్రం మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా భారత భూభాగం పరిధిలో ఉన్న పౌరులందరికీ ఒకే చట్టాన్ని వర్తింపచేయడం. దీన్ని హుటాహుటిన ఏం తీసుకురాలేదు. గుర్తింపు పొందిన మత సంస్థలు అభిప్రాయాలను కోరుతూ 22వ లా కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2018 ఆగస్టు 21న చేసిన సూచనల మేరకే ఈ ప్రక్రియను ఇప్పుడు ప్రారంభించడం అనీ జస్టిస్ రితురాజ్ అవస్తీ అధ్యక్షతన ఉన్నటువంటి 22వ లా కమిషన్ పేర్కొంది. అత్యున్నత న్యాయస్థానం అయినటువంటి సుప్రీంకోర్టు కూడా ఎన్నో సందర్భాల్లో ఈ ఏకరీతి పౌరస్మృతిని తీసుకురావాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. వివాదంలో సుప్రీంకోర్టు ఎన్నో పరిశీలనల తర్వాత ఒక్క వ్యక్తి తన మతం ఆచరణతో సంబంధం లేకుండా భారతీయులంతా ఒకే చట్టం వర్తిస్తుంది అని తన తీర్పులో పేర్కొంది. దాని ప్రకారం ఈ దేశంలో పెళ్లిళ్లు, విడాకులు, వారసత్వంగా వచ్చే ఆస్తులు, పిల్లలను దత్తత తీసుకోవడం, జీవనభృతి లాంటి విషయాలకు సంబంధించి చట్టాలు అందరికీ ఒకేలా లేవు. పౌరులు ఆచరించే మతం, విశ్వాసాల ఆధారంగా ఒక్కో వ్యక్తికి చట్టం ఒక్కోలా ఉంది. అయితే మతంతో సంబంధం లేకుండా, లింగబేధాల్లేకుండా, భారత పౌరులందరికీ ఒకే చట్టం వర్తింపచేయడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచే ఉంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 కూడా ఇదే చెబుతోంది. దేశ పౌరులకు యూనిఫాం సివిల్‌కోడ్ తీసుకొచ్చేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలంటూ ఆదేశిక సూత్రాల రూపంలో రాజ్యాంగం సూచిస్తోంది. ఈ చట్టాన్ని 2019లో చట్టసభల్లో ఆమోదం కోసం ప్రవేశపెట్టిన దానికి అంత మెజారిటీ రాక వివాదాలు తలెత్తడంతో దానిని విరమించుకున్నారు. 2020లో మళ్లీ చర్చలోకి వచ్చింది. ఎన్నో వివాదాల్లో కోర్టు లింగం, కులం, మతంతో సంబంధం లేకుండా భారతీయులంతా భారత రాజ్యాంగం సూచించిన విధంగా అందరూ సమానమైన హక్కులను కలిగి ఉంటారని పేర్కొన్నాయి. భారత రాజ్యాంగంలోని 25వ అధికరణంలోని కొన్ని అంశాలతో ఏకరీతి పౌరస్మృతి విభేదిస్తుందనే వాదనలు కూడా ఉన్నాయి. ఇక క్రైస్తవులు మెజార్టీగా ఉండే నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలు తమకంటూ ప్రత్యేకమైన సివిల్ చట్టాలను రూపొందించుకున్నాయి. వాటికి ఆధారం వారి సంప్రదాయాలే కానీ మతం కాదు. గోవాలో 1867 నాటి కమాన్ సివిల్ కోడ్ అమల్లో ఉంది. కానీ క్యాథలిక్స్, ఇతర మతస్థులకు భిన్నమైన నియమాలున్నాయి. భారత్‌లో పౌరస్మృతులు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. అందువల్ల 1970ల నుంచి రాష్ట్రాలు తమకుంటూ సొంత సివిల్ కోడ్‌ని రూపొందించుకుంటూ వస్తున్నాయి. హిందువుల్లో కొడుకులతో సమానంగా కూతుళ్లకు వారసత్వ ఆస్తిలో వాటా పొందేలా 2005లో చట్టాలను సవరించారు. కానీ దీనికంటే ముందే ఐదు రాష్ట్రాలు మహిళలకు వారసత్వ ఆస్తిలో వాటా హక్కును కల్పిస్తూ చట్టాలు చేశాయి. ఏకరీతి పౌరస్మృతి మతపరమైన ప్రాతిపదికన వివక్షను తొలగిస్తుంది. ప్రతి మతం సమానంగా పరిగణించబడుతుందని నిర్ధారిస్తుంది. కానీ ప్రతి మతం స్వయంప్రాతిపదికన వారి వారి ఆచారాలను నిర్మించుకున్నారు. దాన్ని ఒకేసారి రద్దు చేయడం అనేది ఒక్క ప్రశ్నార్థకమే. ఇది మహిళలందరికీ సమాన హక్కులను కల్పిస్తుంది. వారిపై మతపరమైన దురాగాతాలను ఆపడానికి సహాయపడుతుంది. మైనారిటీల మనుగడ కొనసాగింపు అనేది ప్రశ్నార్థకమే అని కొందరు భావిస్తున్నారు. ఎందుకంటే దానికి కేంద్ర ప్రభుత్వమే కారణం అనుకోవచ్చు. ఇప్పటివరకు ఏకరీతి పౌరస్మృతి అంశంపై కోర్టులు కూడా స్పష్టమైన ఆదేశాలివ్వలేదు. గడిచిన 40ఏళ్లలో భిన్న తీర్పుల్లో భాగంగా దేశ సమైక్యత కోసం యూనిఫాం సివిల్ కోడ్ తీసుకురావాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాలకు సూచిస్తూ వచ్చింది. అయితే తీవ్రమైన పరిణామాలకు దారి తీసే ఏకరీతి పౌరస్మృతిని తీసుకురావడం కంటే లింగ అసమానతలను తొలగించేందుకు పౌరస్మృతులను సవరణ చేస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. కానీ ఆ పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పుడు యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించి 22వ లా కమిషన్ చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ ముగిశాక ఎలాంటి పరిణామాలు తలెత్తుతాయన్నది ఆసక్తిగా మారింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చెప్పినమాటలు ఈ సందర్భంలో గుర్తుచేసుకోవాలి. భారత రాజ్యాంగం ఎంత మంచిదైనా దానిని అమలుపరిచే వ్యక్తుల మీద ఆధారపడి ఉంటుంది. దానిని మంచి మార్గంలో ఉపయోగిస్తే అది మంచిగానే కనిపిస్తుంది. అదే అమలు చేసే వ్యక్తి దానిని చెడుకోసం ఉపయోగిస్తే అది మనకు చెడుగా కనిపిస్తుంది. ఈ ఏకరీతి పౌరస్మృతి చట్టం కూడా అంతే. ఈ చట్టం మంచిదైనప్పటికీ అమలుపరిచే వ్యక్తుల మీద ఆధారపడి ఉంటుంది. ●

# నాక్ డబల్ ప్లస్‌కు కృషిచేయాలి: వీసి రాజశేఖర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై6, ప్రభాతవార్త: వర్సిటీ కొద్ది రోజుల్లో నాక్ రీ-అక్రిడిటేషన్‌కు సిద్ధమౌతుందని, నాక్ ర్యాంకు డబల్ ప్లస్ వచ్చేలా ప్రతీ అధ్యాపకుడు, ఉద్యోగి కృషి చేయాలని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆదేశించారు. వర్సిటీలో గురువారం అధ్యాపక, ఉద్యోగులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధ్యాపకులు, ఉద్యోగులు సమిష్టిగా కృషిచేస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ప్రతీ విభాగం సెల్ఫ్ స్టడీ రిపోర్ట్(ఎస్ఎస్ఆర్)ను సిద్ధంచేయాలన్నారు. నాక్‌లో ఉత్తమ ర్యాంకు వస్తే వర్సిటీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. నివేదికల తయారీలో సందేహాలుంటే అధికారులను



సంప్రదించాలని సూచించారు. సీనియర్ అధ్యాపకులు, కాంట్రాక్ట్ అధ్యాపకులు, గెస్ట్ ఫ్యాకల్టీలుఅందరూ తమవంతు సహకారం అందించి ఎస్ఎస్ఆర్‌ను రూపొందించాలన్నారు. ముందుగా ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్, డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సంధ్యాకోల్, డాక్టర్ గోపీకృష్ణలు ఎస్ఎస్ఆర్ నివేదిక రూపకల్పన విషయాలను వివరించారు. ఈ సమావేశంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య గంగాధరరావు, స్వరూపరాణి, ప్రమీళారాణి, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# సమసమాజస్థాపనకు జగ్జీవన్‌రామ్ కృషి : వీసి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై6, ప్రభాతవార్త: దేశంలో సమసమాజ స్థాపనకు జగ్జీవన్‌రామ్ కృషి చేశారని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. నాగార్జున యూనివర్సిటీలో బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వీసి జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య



సమరయోధునిగా, తొలి ఉపప్రధానిగా దేశానికి విలువైన సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, ఆచార్య బి.కరుణ, సిడిసి డీన్, జగ్జీవన్‌రామ్ చైర్ కోఆర్డినేటర్ ఆచార్య కె.మధుబాబు, ఓఎస్‌డి ఆచార్య కె.సునీత, ప్రిన్సిపాల్స్ ఆచార్యులు గంగాధరరావు, స్వరూపరాణి, శ్రీనివాసరెడ్డి, ప్రమీళారాణి, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు, పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ సోమశేఖర్, ఆచార్యులు అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, సరస్వతీ రాజు అయ్యర్, త్రిమూర్తిరావు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త



# ఏసి లా కళాశాల ప్రిన్సిపాల్‌గా గురవయ్య బాధ్యతల స్వీకారం

గుంటూరు విద్య, జూలై 6, ప్రభాతవార్త : ఏసి లా కళాశాల ప్రిన్సిపాల్‌గా మరోసారి అమర్తలూరి గురవయ్య బాధ్యతలు స్వీకరించారు.గౌరవ హైకోర్టు ఉత్తర్వుల అనంతరం అధికారికంగా ఏసి లా కళాశాల ప్రిన్సిపాల్ గా గురవయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కళాశాల్లోని ప్రిన్సిపాల్ చాంబర్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో గురవయ్య మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ఏసి లా కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎన్నో ప్రణాళికలతో కళాశాల అభివృద్ధికి నిరంతరం శ్రమించానని తనపై ఐదుగురు కరస్పాండెంట్ లను నియమించినా లా కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎటువంటి ఆరోపణలకు తావులేకుండా బాధ్యతలు నిర్వర్తించానని తెలిపారు.ఏఈఎల్‌సీ లోని కొన్ని గ్రూపుల తగదాలలో తనను బలిపశువును చేశారని ఎఈఎల్‌సీ ప్రెసిడెంట్ పరదేశిబాబు అకారణంగా తనను అకారణంగా విధుల నుండి తొలగించారని ఎన్నిసార్లు ప్రాధేయపడిన పరదేశి బాబు కనికరించేదంటూ ఆవేదన వ్యక్తంచేశారు.చట్ట వ్యతిరేకంగా లా కాలేజి ప్రిన్సిపల్‌ను నియమించారని తనకు జరిగిన అన్యాయంపై గౌరవ హైకోర్టును ఆశ్రయించానని,హైకోర్టు ఆదేశాలతో నేడు ప్రిన్సిపల్‌గా బాధ్యతలు స్వీకరించానని ఆయన వివరించారు.ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించిన గురువయ్యను ఈ సందర్భంగా బహుజన దళిత చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమర్తలూరి వెంకటేశ్వరరావు,దైవరాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాల దస్తగిరి మరియు పలువురు ప్రముఖులు కళాశాల సిబ్బంది విద్యార్థులు అభినందించారు.

# పాస్టర్ బెంజిమెన్‌కు ఘననివాళి

గుంటూరు విద్య, జూలై 6, ప్రభాతవార్త : వెంగళాయపాలెం,అంకిరెడ్డిపాలెం ఏఈఎల్‌సి చర్చి పాస్టర్‌గా సేవలందిస్తూ మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించిన పాస్టర్ జంగం బెంజిమన్‌కు పలు క్రైస్తవ సంఘాల అధినేతలు, పారిస్‌పాస్టర్లు, సంఘస్తులు ,శ్రేయోభిలాషులు, బంధువులు,క్రైస్తవ భక్తులు ఘన నివాళుల ర్పించారు.కుగ్లర్ హాస్పటల్ ప్రాంగణంలోని చర్చి కమ్యూనిటీ హాల్లో గురువారం జరిగిన జంగం బెంజిమన్ ఆరాధన కూడిక కార్యక్రమంలో పలు ప్యారీష్ పాస్టర్లు పాల్గొని బెంజిమన్ దైవపరంగా అందించిన సేవలను కొనియాడారు. అంకిరెడ్డి పాలెం,వెంగళాయపాలెం సంఘస్తులు ఈ ప్రత్యేక ఆరాధన కూడికలో పాల్గొని బెంజిమన్ మరణానికి



సంతాపం ప్రకటిస్తూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు.ఆ కుటుంబానికి ఆదరణ వాక్యాలను అందించారు.కుగ్లర్ హాస్పటల్ చర్చి స్థానిక పాస్టర్ రెవ.దైవాశీర్వాదం,వెస్ట్ ప్యారిష్ సంఘ కాపరి చేబ్రోలు రవి,రెవ.డి.చక్రధర్,రెవ.దేవదానం,రెవ.కే.చంద్రశేఖర్,మాజీ ఎఈఎల్‌సీ కోశాధికారి రెవ.జ్యోతి.దీన సుకుమారీ,పాస్టర్ గోవాతోటి రజనీకాంత్,డి.సాల్మన్‌రాజు,సమాజ చైతన్య సంఘం అధ్యక్షులు గుంటూరు పరిశుద్ధరావు తదితరులు పాల్గొని పాస్టర్ బెంజిమన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు.

vaartha.com

# యువతి అదృశ్యంపై కేసు నమోదు

మేడికొండూరు, జూలై 6, ప్రభాతవార్త : యువతి కనబడటం లేదని మేడికొండూరు పోలీస్టేషన్‌లో గురువారం కేసు నమోదు చేయబడింది.ఈ కేసు విషయమై సీఐ వాసు తెలిపిన వివరాల మేరకు మేడికొండూరు మండలం కొరపాడు గ్రామానికి చెందిన తాడిగిరి బాలస్వామి రెండో కుమార్తె స్వాతి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది.ఈనెల 3వ తేదిన తన కుమార్తె ఇంటి నుండి పరీక్ష రాసి వస్తానని వెళ్ళింది,కానీ ఆరోజు రాత్రి వరకు ఇంటికి తిరిగి రాలేదని బంధువుల వద్ద మరియు స్నేహితుల వద్ద చుట్టుపక్కల ఎంత వెదకినా స్వాతి ఆచూకి కనబడలేదని బాలస్వామి మేడికొండూరు పోలీసులను ఆశ్రయించాడు.వెనువెంటనే మేడికొండూరు సిఐ వాసు కేసు నమోదు చేసి స్వాతి ఆచూకి కోసం గాలింపు చర్యలు తన సిబ్బందితో కలసి చేపట్టారు.తప్పిపోయిన స్వాతి రంగు చామనఛాయ,ఎత్తు 5.2అడుగులు,ముఖం గుండ్రంగా ఉంటుందని ఆచూకీ తెలిసినవారు 8688831380, 868883182 నంబర్లను సంప్రదించాలని ప్రజలను సిఐ వాసు కోరారు.

# యువతి అనుమానాస్పద మృతిపై పేరేచర్లలో ధర్నా

## --డిఎస్పీ హామీ మేరకు శాంతించిన మృతురాలి బంధువులు

మేడికొండూరు, జూలై 6, ప్రభాతవార్త : మండల పరిధిలోని పేరేచర్ల గ్రామ శివారులోని నల్లపాడు పోలీస్టేషన్ పరిధిలో బుధవారం అనుమానాస్పద స్థితిలో యువతి మృతి చెందడంపై గురువారం పేరేచర్లలో యువతి మృతదేహంతో కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు .ట్రాక్టర్‌లో మృతదేహాన్ని బంధువులు తీసుకొని వచ్చి పేరేచర్ల జంక్షన్ వద్ద రోడ్డుపై బైఠాయించారు.ఈ సంఘటనపై సౌత్ డిఎస్పీ మెహబూబ్ భాష తెలిపిన



వివరాలు ప్రకారం బుధవారం పేరేచర్ల తెల్లక్వారీ నందు సంధ్య అనే యువతి అనుమానాస్పదస్థితిలో మృతి చెందిందని ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ గురువారం పోస్టుమార్టం చేసి బంధువులకు మృతదేహాన్ని అప్పగించగా మృతురాలి బంధువులు నేరుగా పేరేచర్ల జంక్షన్ వద్ద సంధ్య



మృతదేహంతో పెద్దఎత్తున ధర్నా చేశారు.ఈ సంఘటనను డిఎస్పీకి నల్లపాడు సిఐ శ్రీనివాసరావు విషయం తెలియపరచగా వెంటనే ధర్నా జరుగుతున్న ప్రదేశానికి వచ్చి మృతురాలి బంధువులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో డిఎస్పీ హామీ మేరకు బంధువులు ఖననం చేసేందుకు మృతదేహాన్ని ఇంటికి తీసుకొని వెళ్ళారు.ఈ ధర్నాతో గుంటూరు హైదరాబాద్ ప్రధాన రహదారి అవడంతో ఐదు కిలోమీటర్లు మేర పూర్తిగా ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది.మేడికొండూరు పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

# పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు

మేడికొండూరు, జూలై 6, ప్రభాతవార్త : మండల పరిధిలోని పేరేచర్ల జంక్షన్‌లో గురువారం విధులు నిర్వహిస్తున్న పోలీస్టేషన్ ఏఎస్ఐ శ్రీనివాసరాజు మరియు కొంతమంది పోలీస్ సిబ్బందిపై కొందరు వ్యక్తులు అసభ్యకరమైన మాటలతో పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తూ దురుసుగా ప్రవర్తించారు.ఏఎస్ఐ శ్రీనివాసరాజు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం గురువారం పేరేచర్ల సెంటర్ నందు ట్రాఫిక్ విధులు



నిర్వర్తిస్తుండగా సుమారు మధ్యాహ్నం 12గంటల సమయంలో పేరేచర్ల తెల్లక్వారీకి చెందిన కొంతమంది వ్యక్తులు గుంపులుగా ఒక్కసారిగా పేరేచర్ల సెంటర్‌కు ఒక ట్రాక్టర్ ట్రాలీతో కలిగి ఉన్న ట్రక్కులో నల్లపాడు పోలీస్టేషన్ నందు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన కేసులు చనిపోయిన మృతురాలుఅయిన తమ్మిశెట్టి సంధ్య అను ఆమె మృతదేహాన్ని తీసుకొని వచ్చి పేరేచర్ల సెంటర్‌లో గుంటూరు వైపు నుండి మరియు నరసరావుపేట వైపు మరియు సత్తెనపల్లి వైపు మరియు పలకలూరు వైపు వచ్చే వాహనాలను వెళ్ళనీయకుండా రోడ్డుకు అడ్డంగా మానవహారంగా నిలబడి మృతురాలి మరణానికి కారణమైన ముద్దాయిని శిక్షించాలని నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి వాహనాల రాకపోకలను అడ్డుకొన్నారు.తీవ్రమైన ఎండలో పలు వాహనాలు ఆర్టీసీ బస్సులు,108అంబులెన్స్‌లు,ప్రైవేటు అంబులెన్స్‌లు పోనివ్వకుండా అడ్డుకొన్నారు.విధుల్లో ఉన్న ఏఎస్ఐ రాజు వెంటనే అంబులెన్స్‌లకు దారి ఇవ్వమని అంబులెన్స్‌లకు దారి ఇవ్వమని అంబులెన్స్‌లోని రోగులు ఇబ్బంది పడుతున్నారని మరియు ప్రయాణీకులు చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారని ఎంత చెప్పినా వినకుండా ఏఎస్ఐ పై దురుసుగా ప్రవర్తిస్తూ అసభ్యకరమైన బూతులు తిడుతూ నెట్టివేసినాలు,మిగిలిన పోలీసుల సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించి వారి విదులు చేయనివ్వకుండా ఆటంకపరిచారు.దాదాపు మూడు గంటలు సదరు వ్యక్తులు రాష్ట్ర రహదారిపై వాహనాల రాకపోకలు అడ్డుకొని ప్రయాణీకులకు తీవ్ర అంతరాయం కలిగించారు.రాష్ట్ర రహదారిపై వాహనా రాకపోకలు జరగనీయకుండా ధర్నా నిర్వహించిన వ్యక్తులు,పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులైన తమ్మిశెట్టి బెంజిమెన్,తమ్మిశెట్టి రాజు,తిరుపతి బాలయ్య,వేముల దావీదు,తమ్మిశెట్టి వెంకటస్వామి,తమ్మిశెట్టి రాములు,తమ్మిశెట్టి టెర్రస్ శీను,బత్తుల మహేశ్వరరావు,కొంతమంది వ్యక్తులు,సదరు గుంపులుగా చేరి రోడ్డుపై బైఠాయించి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించి పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై మేడికొండూరు పోలీస్టేషన్ ఏఎస్ఐ శ్రీనివాసరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడికొండూరు సిఐ వాసు కేసు నమోదు చేశారు.

**'ప్రజలకు ఆటంకం కలిగిస్తే తాటతీస్తా'**

సిఐ వాసు ప్రజలకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తాటతీస్తానని మేడికొండూరు సిఐ వాసు అన్నారు.గురువారం పేరేచర్ల జంక్షన్ వద్ద జరిగిన ధర్నా వల్ల ప్రయాణీకులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని భవిష్యత్తులో ప్రజలకు,ప్రయాణీకుల కు ఇబ్బంది కలిగించే విధంగా ఇలాంటి ఘటనలు పునరావృతమైన ఎడల కఠిన చర్యలు తీసుకుంటామని మేడికొండూరు సిఐ వాసు హెచ్చరించారు.పోలీసులపై దురుసుగా ప్రవర్తించి ప్రజలకు ప్రయాణీకులకు ఆటంకం కలిగించిన కొందరు వ్యక్తులను వీడియో ఫుటేజ్ ఆధారంగా గుర్తించి వారిని అదుపులోనికి తీసుకొని,వారిపై క్రిమనల్ కేసులు నమోదు చేయడం జరిగిందని,వారిని కోర్టులో మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టనున్నట్లు,మరికొందరు వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సిఐ వాసు తెలిపారు.






## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమం

**మంగళగిరి, జూలై 6, ప్రభాతవార్త :** మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సలీం మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ కేంద్రమంత్రిగా, రక్షణ, రైల్వే తదితర శాఖలో ముందుచూపుతో దేశ ప్రజల



ఆహార భద్రత కొరకు సివిల్ సప్లయి గోడౌన్ నిర్మించి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. మనమందరం ఆయన అడుగుజాడల్లో నడిచి 2024లో రాహుల్‌గాంధీని దేశప్రధానిగా చేయాలని యువతకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార ్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గోలి సాంబశివరావు, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బాబూ జగజ్జీవన్‌రామ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

**అమృతలూరు, జూలై 6, ప్రభాతవార్త :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్‌రామ్ స్ఫూర్తితో యువత అభివృద్ధి పథంలో ముందుకుసాగాలని మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ అన్నారు. గురువారం దివంగత మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్‌రామ్ 37 వర్ధంతి సందర్భంగా



అమృతలూరులో ఆయన చిత్రపటానికి అమృతలూరు జడ్‌పి ఉన్నతపాఠశాల హెచ్‌ఎం కనపర్తి నిరీక్షణరావు, గ్రామస్థులు పూలమాలలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అత్తోట రమేష్, కొండమూరి భాస్కర్, కోటేశ్వరరావు, కొల్లిపర సుబ్బారావు, చలువోల్లంక రామచంద్రరావు, ఆర్‌ఎంపి బాషా, ఇంటూరి విజయభాస్కర్, ఇంటూరు బాబూరావు, మానుకొండ నాయుడమ్మ, కొల్లూరు రవి, తదితరులు పాల్గొన్నారు.

## తటాకమా....రహదారా!!!

**పొన్నూరు, జూలై 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాల్లోని రోడ్లు కుంతల మయంగా మారి తటాకాన్ని తలపించే విధంగా ఉన్నాయి. మండల పరిధిలోని కసుక్రు, నండూరు, వడ్డిముక్కల, జడవల్లి తదితర గ్రామాలకు వెళ్ళే రోడ్లు, గ్రామాల్లోని రోడ్లు చిన్నపాటి వర్షానికే తటాకాలుగా మారాయి. రోడ్లన్నీ గుంతల మయంగా



మారాయి. ఈ రోడ్లపై ప్రయాణించాలంటేనే వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షపునీరు బయటకు వెళ్ళేందుకు సైడు కాలువలు లేకపోవడంతో వర్షపునీరు అంతా రోడ్లపై నిలిచి రోడ్లు పాడైపోయేందుకు కారణమవుతున్నాయి. కసుక్రు గ్రామంలోని రోడ్లు మోకాలు లోతు గుంతలతో దర్శనమిస్తున్నాయి. అధికారులు రోడ్లకు కనీసం మరమ్మత్తులు కూడా చేయాలనే తలంపు రాకపోవడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు పాడైన రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఈ రోడ్లపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామీణ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**పొన్నూరు, జూలై 6, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అరుంధీయుల సంక్షేమ సమితి, లీఫ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు కె.కృపారావు అన్నారు. స్థానిక రేపల్లె బస్టాండ్ సెంటర్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి 37వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలోపలువురునాయకులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

**పొన్నూరు, జూలై 6, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటిలోని అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలో డిపార్టుమెంట్ ఆఫ ఇంగ్లీష్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉత్పల శ్రీరంగనాథ్‌కు విజ్ఞాన్స్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉమెన్ అండ్ నేచర్



ఎ స్టడీ ఆఫ్ ద కాన్సెప్ట్స్ ఆఫ్ ఎకోఫెమినిజమ్ ఇన్ ద సెలెక్ట్ నోవల్స్ ఆఫ్ కమల మార్కండేయ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఇంగ్లీష్ డిపార్టుమెంట్ ప్రొఫెసర్ గోమఠం మోహనాచార్యులు గైడ్‌గా వ్యవహరించారని తెలిపారు. పీహెచ్‌డీ పట్టా పొందిన ఉత్పల రంగనాథ్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించండి

### -మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, జూలై 6, ప్రభాతవార్త:** ప్రజలకు సుపరిపాలన అందించలేని వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దింపాలని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని కట్టెంపూడి గ్రామంలో గురువారం ఇదేం ఖర్మ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చా ఎలాంటి అభివృద్ధి చేయకపోగా వివిధ రకాల పన్నులతో పేద ప్రజల వెన్ను విరిచిందన్నారు. టిడిపి పాలనలో ఒక్కసారి కూడా విద్యుత్ చార్జిలను పెంచకుండా



నాణ్యమైన విద్యుత్‌ను అందించామని, వైకాపా అధికారంలోకి వచ్చాక ఏడు సార్లు విద్యుత్ చార్జిలను పెంచి నడ్డివిరించిందన్నారు. ప్రస్తుతం విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో కూడా తెలియని పరిస్థితి అన్నారు. విద్యుత్ చార్జిలు పెంచడం తెలిసిన ప్రభుత్వానికి నాణ్యమైన విద్యుత్‌ను అందించడం తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రోడ్లు సక్రమంగా లేవని, టిడిపి ప్రభుత్వంలో వేసిన రోడ్లే తప్ప ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వేసిన రోడ్లు ఏమీ లేవన్నారు. 2024ఎన్నికల్లో వైకాపాకు సరైన రీతిలో బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యక్కటి పద్మారావు, మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, చలమశెట్టి సీతారామయ్య, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### - అర్బన్ సిఐ మాతంగి బాబి

**పొన్నూరు, జూలై 6, ప్రభాతవార్త:** వాహనదారులు నిబంధనలు ఉల్లంఘింస్తే చర్యలు తప్పవని అర్బన్ సిఐ మాతంగి బాబి హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడపవద్దని చెప్పారు. లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం, మైనర్లకు వాహనాలను ఇవ్వడం, ట్రిబుల్ రైడింగ్ చేయండం నేరమన్నారు. మైనర్లకు వాహనాలను ఇవ్వడం వల్ల ప్రమాదాలకు కారణమవుతున్నారని, తద్వారా అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వాహనదారులు వాహనానికి సంబంధించిన పత్రాలను తప్పని సరిగా దగ్గరుంచుకోవాలన్నారు. రహదారి భద్రతా నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలను కొంత వరకు నివారించుకోవచ్చన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణించకూడదన్నారు. పరిమితికి మించి ప్రయాణిస్తే ఆటోలకు జరిమానా విధిస్తామన్నారు. ఆటోలలలో లౌడ్ స్పీకర్లు పెట్టి ధ్వనికాలుష్యానికి కారణమవుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకొంటామన్నారు. అక్రమ రవాణా చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. పోలీసువారి సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## మండల గ్రామాల్లో ఎమ్మెల్యే శివకుమార్ విస్తృత పర్యటన

### వివిధ కార్యక్రమాలు ప్రారంభం

**తెనాలి, జులై 6, ప్రభాత వార్త :** రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సంక్షేమం అందాలన్న లక్ష్యంతో ఏ కారణం చేత పేదవాడు ఇబ్బంది పడకూడదని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మండలంలోని అంగలకుదురు గ్రామంలో సచివాలయ పరిధిలో



గురువారం జగనన్న సురక్ష కార్యక్రమ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని 11 రకాల సరిఫికేట్లకు అప్లై చేసిన వారికి కుల ఆదాయ ధృవీకరణ పత్రాలకు దరఖాస్తు చేసుకున్న వారికి జగనన్న సురక్ష క్యాంపులో ఎమ్మెల్యే శివకుమార్ సర్టిఫికెట్లకు అందజేశారు. అదే విధంగా మండలంలోని గుడివాడ గ్రామంలో నాడు నేడు కార్యక్రమం ద్వారా షుమారు 19.77లక్షలతో అభివృద్ధి చేసి ఆధునీకరించిన మండల ప్రాధమికోన్నత పాఠశాలను ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో షుమారు రూ.20లక్షలతో అభివృద్ధి చేసిన అన్నాబత్తుని సత్యనారాయణ హిందూ స్మశాన వాటిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ పాల్గొన్నారు. అనంతరం రూ.9లక్షలతో గ్రామంలో అభివృద్ధి చేసిన కమ్యూనిటీ హాలును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఏ లక్ష్యంతో పేదల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారో ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటుగా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు తగు ప్రాధాన్యం కల్పిస్తున్నామని అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రయోజనాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 39, 40వార్డుల్లో జగనన్న సురక్ష సేవలు

**తెనాలి, జులై 6, ప్రభాత వార్త :** క్షేత్రస్థాయిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేసే దిశగా అధికారులు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమిష్టి బాగస్వామ్యంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంలో సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. గురువారం స్థానిక ఐతానగర్ పరిధిలోని 39,40వార్డుల



సచివాయాల నిర్వహణలో జగనన్న సురక్ష కార్యక్రమం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కుల ధృవీకరణ పత్రాలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఇతర సర్టిఫికెట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఎమ్మెల్యే శివకుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఐతానగర్‌లోని పొట్టి శ్రీరాములు పార్కు ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వైస్ ఛైర్మన్ 2 అత్తోట నాగవేణి, 39వ వార్డు కౌన్సిలర్ గడ్డేటి ఝాన్సీ వాణి, సచివాయల కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచ్ ప్రభాకర్‌రెడ్డి నోరు అదుపులో ఉంచుకో

### దళిత నాయకుల హెచ్చరిక

**తెనాలి, జులై 6 ప్రభాత వార్త :** దళితుల పట్ల ఏహ్యాభావంతో ఇష్టానుసారంగా నోరుపారేసుకుంటే పర్యవసానం చాలా ప్రమాదకరంగా ఉంటుందని పంచ్ ప్రభాకర్‌రెడ్డి వీడియోలు విడుదల చేసి దళిత జాతిని అవమానకరంగా మాట్లాడటం పట్ల తెలుగుదేశం పార్టీ దళిత సంఘాల నాయకులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల విదేశాల నుండి పంచ్ ప్రభాకర్ ఒక వీడియోను విడుదల చేశారు. ఆ వీడియో ద్వారా దళిత నాయకులను ముఖ్యంగా మహాసేన రాజేష్, వర్ల రామయ్యలను ఉద్దేశించి



నీచమైన బాషతో దుర్భాలాడిన పంచ్ ప్రభాకర్ తీరును నిరశిస్తూ గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళిత నాయకులు తమదైన శైలిలో పంచ్ ప్రభాకర్‌ను హెచ్చరించారు. అంతకు ముందు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగజ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటం చెంత పువ్వులుంచి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కంచర్ల ఏడుకొండలు మాట్లాడుతూ పంచ్ ప్రభాకర్ నోరు అదుపులో పెట్టుకోకుండా వ్యవహరిస్తే దళితుల నిరసన జ్వాలలో మసైపోతావని హెచ్చరించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నలుకుర్తి రమేష్ మాట్లాడుతూ ప్రతి అవసరానికి దళితులను అడ్డుపెట్టుకుని అవసరాలు తీర్చుకునే పంచ్ ప్రభాకర్ వంటి వారు అవసరాలు తీరాక దళితులను దుర్భాషలాడటం పరిపాటి అయ్యిందని ఈ విధానంను మార్చుకోకపోతే పంచ్ ప్రభాకర్ లాంటి వారికి భవిష్యత్ అందకారమేనన్నారు. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అత్తోట శరత్ మాట్లాడుతూ దళితులను చిన్న చూసే పంచ్ ప్రభాకర్‌కు భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఎంతో మంది దళితులు తమ జీవితాలను తీర్చిదిద్దుకుని ఉన్నతమైన ఆశయాలతో ముందుకు వెళుతున్నారని, విషయ పరిజ్ఞానం లేని పంచ్‌ప్రభాకర్ లాంటి వాళ్ళకు ప్రత్యక్షంగా ఎదురొస్తే తగు బుద్ధి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లవరపు విజయ్, జొన్నాదుల మహేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, కుదరవల్లి శ్రీనివాసరావు, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మద్దాలి శేషాచలం జన్మదిన వేడుకలు

**తెనాలి, జులై 6 ప్రభాత వార్త :** సేవాభిలాషి ఆర్యవైశ్య సంఘాల సమన్వయ కర్త మద్దాలి శేషాచలం జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో శేషాచలం అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద ఆశీర్వచనాల అనంతరం ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మద్దాలి శేషాచలం కట్ చేసి అభిమానులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఆర్యవైశ్య సంఘాల ద్వారా పట్టణంలో పలు సామాజిక సేవా



కార్యక్రమాల నిర్వహణలో తమదైన పాత్రపోషిస్తున్న మద్దాలి శేషాచలం ఎమ్మెల్యే శివకుమార్ అభిమాన పాత్రుడిగా ఆర్యవైశ్య సంఘాల సమన్వయ కర్తగా పలు కార్యక్రమాలకు తగు ప్రాధాన్యతను ఇస్తూ తమ ఉనికిని చాటుకుంటున్నారు. ఈ క్రమంలో శేషాచలం జన్మదిన వేడుకలను ఆర్యవైశ్య సంఘాలతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని పలువురు కౌన్సిలర్లు, క్రీయాశీలక నాయకులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. శేషాచలం అభిమానులు దుశ్శాలువలతో, పూలదండలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. క్రీయాశీలక రాజకీయాల్లో కూడా శేషాచలం తమదైన పందాలో ముందుకు రావాలని అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కొల్లా గురునాధగుప్తా, ఎ.పూర్ణచంద్రరావు, చుండూరు సాయి, పాటిబండ్ల రామకృష్ణ చుండూరు శివప్రసాద్, వేమా సురేష్, అచ్యుత సాంబశివరావు, కొత్త రామారావు, తూనుగుంట్ల సుబ్బారావు, వక్కలగడ్డ నాగేశ్వరరావు, తాడిబోయిన రమేష్, బూరెల దుర్గ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, ఆవుల కోటయ్య, వెంకటేశ్వరరావు, కఠారి హరీష్ నల్లగొర్ల నాగేశ్వరరావు, ఏలూరి శేషగిరి, గొడవర్తి సాయిహరేరామ్‌తదితర ఆర్యవైశ్య ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న సురక్షా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### - తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్

**పొన్నూరు, జూలై 6, ప్రభాతవార్త:** జగనన్న సురక్షా కార్యక్రమాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ కోరారు. మండల పరిధి లోని పచ్చలతాడిపర్రు గ్రామంలో గురువారం జరిగిన జగనన్న సురక్షా



కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళి అర్హులందరికీ అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తుందన్నారు. పథకాలకు సంబంధించి అర్హులుంటే వారికి కూడా పథకాల లబ్దిని చేకూర్చేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణ పత్రాలతో పాటు కౌలు రైతులకు రుణ అర్హత కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఈఓపిఆర్డీ వి.జ్యోతి, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, వైకాపా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెరికల కృష్ణమోహన్, సర్పంచి పాల్గొన్నారు.

## గృహాలు నిర్మించుకోండి...మౌళిక వసతులు కల్పిస్తాం

**కొల్లిపర, జూలై 6 ప్రభాతవార్త:** ప్రభుత్వం జగనన్నకాలనీల్లో త్వరలో మౌళిక వసతులు కల్పిస్తుందని..కావున స్థలం పొందిన ప్రతి లబ్ధిదారుడు గృహనిర్మాణం చేసే విధంగా అధికారులు చూడాలని



ఎంపిడిఓ చంద్రమోహన్ అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంటులు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ లబ్ధిదారులు గృహ నిర్మాణం చేసుకున్న వెంటనే ప్రభుత్వం నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుబ్బారావు, ఈఓపిఆర్‌డి పూర్ణశంకరరావు, సీనియర్ అసిస్టెంటు భీమవరపు మధుసూధనరెడ్డి, ఏపిఓ లక్ష్మీపతి, టెక్నికల్ అసిస్టెంటులు రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక ప్రతి ఒక్క విద్యార్థికి అందాలి

**కొల్లిపర, జూలై 6 ప్రభాతవార్త:** జగనన్న విద్యా కానుక ప్రతి ఒక్క విద్యార్థికి అందాలని ఎంఈఓ సాల్మన్‌రాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పుస్తకాలను ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సాల్మన్‌రాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించటం వలన అనేక



ఉపయోగాలున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

### మండల వైద్యాధికారి లక్ష్మీసుధ

**కొల్లిపర, జూలై 6 ప్రభాతవార్త:** గర్భిణీలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు. గురువారం మండల పరిధిలోని దంతలూరులో డాక్టర్ వైఎస్సార్ కుటుంబ వైద్య విధానం కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారులు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా లక్ష్మీసుధ మాట్లాడుతూ ప్రతి నెలా



గర్భిణీలు పరీక్షలు చేయించుకోవాలరన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, హెల్త్ విజిటర్స్ ఆశీర్వాదమ్మ, అత్తోట కవిత, అంగన్‌వాడీ, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఘననివాళి

**చిలకలూరిపేట, జులై6, ప్రభాతవార్త:** టిడిపి కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని బాబు జగ్జీవన్‌రమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ గొప్ప సంఘసంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి,



విద్యా, రాజకీయవేత్త అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం, కులరహిత సమాజం కోసం పోరాడిన గొప్ప ఆదర్శనేత అని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్‌రామ్ ఎనలేని కృషి చేశారన్నారు. పేద కుటుంబంనుంచి వచ్చి జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని జాతీయ స్థాయి రాజకీయాలవరకు ఎదిగి కార్మికశాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా, దేశ ప్రజలకు తన సేవలను అందించారని తెలిపారు. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలకు, ఆలోచనలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా ఆనాడు ఎన్టీఆర్, ఈనాడు చంద్రబాబు నాయుడు అణగారిన వర్గాల అభ్యున్నతికి, పేదరికం లేని సమాజం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారన్నారు. జగ్జీవన్‌రామ్ వంటి మహనీయుల ఆశయాల సాధన దిశగా టిడిపి కృషిచేస్తుందిని, దళిత సమాజాభివృద్ధికి చిత్తశుద్ధితో టిడిపి పోరాడుతుందని అన్నారు. జాబు జగ్జీవన్‌రామ్ ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 2అన్న క్యాంటిన్ల ద్వారా 835 మందికి అన్నదానం

**చిలకలూరిపేట, జులై 6, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గడియారస్థంభం సెంటర్, నరసరావుపేట సెంటర్లలో ఎర్పాటు చేసిన అన్న మొబైల్ క్యాంటిన్ల ద్వారా గురువారం 835 మందికి మంచి రుచికరమైన భోజనాన్ని టిడిపి



నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అన్న కా ్యంటిన్లకు పట్టణంలోని పేదలు, అనాథలు, వలస కార్మికులు నుంచి విశేషమైన స్పందన లభిస్తుందని తెలిపారు. పేదలకు పట్టెడన్నం పెట్టటమే లక్ష్యంగా అన్న క్యాంటిన్లు పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తుపాకుల అప్పారావు, పూర్ణసింగ్, ఉదయ్‌శంకర్‌సింగ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, గొట్టిపాటి బాబు, షేక్ బాజీ, జవ్వాజి బుచ్చిబాబు, జాకబ్‌రాజు, ఇనగంటి జగదీష్ తదితరులు స్వచ్ఛందంగా పాల్గొని తమ సేవలు అందించారు.

## అసిస్ట్, సీడ్స్ సంస్థల ఆధ్వర్యంలో రూ5లక్షల విలువైన నిత్యావసరాలు పంపిణీ

**చిలకలూరిపేట, జులై 6, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ప్రముఖ స్వచ్ఛందసేవా సంస్థ అసిస్ట్ మరియు సీడ్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అసిస్ట్ కార్యాలయం వద్ద గురువారం 250మంది ఒంటరి పేద మహిళలకు రూ 5లక్షల విలువైన నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు మాట్లాడుతూ



ఒంటరి పేద మహిళలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. నిరుపేదలకు చేస్తున్న సాయం మనసుకు సంతృప్తినిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీడ్స్ సంస్థ తరుపున అస్మానిఖత్, అమీనా, అబ్దుల్లా, అసిస్ట్ ఆపరేషనల్ డైరక్టర్ జాష్టి కృష్ణహరీష్, మరియు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరిగా ఉండాలి



**అమరావతి, జూలై 6 ప్రభాతవార్త :** ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని ఎస్.ఐ. అన్నారు. శ్రీ చైతన్య స్కూల్ బస్సులు తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ ఆర్‌సి, ఇన్సూరెన్స్, తప్పనిసరిగా ఉండాలని ఎస్.ఐ. నాగేంద్రరావు తెలిపారు. నిబంధనల ప్రకారం అన్ని రికార్డులు సక్రమంగా ఉండాలని కోరారు. పేరెంట్స్ కమిటీ సభ్యుడు తప్పనిసరిగా స్కూల్ బస్సులో ఉండాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలు పాటించాలని తెలిపారు.

# ఆస్తి తగాదాలే హత్యలకు కారణం : ఎస్పీ



**సత్తెనపల్లి, జూలై 6 ప్రభాతవార్త :** ఆస్తి తగాదాలే హత్యలకు కారణమని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. గురువారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ధూళిపాళ్ళ గ్రామంలో పెద్ద మీరాసాహెబ్, చిన్న మీరాసాహెబ్‌లు అన్నదమ్ముల పిల్లలకు ఆస్తి తగాదాలు ఉన్నాయన్నారు. పెద్ద మీరాసాహెబ్ కొడుకు ఖాశింకు, చిన్నమీరాసాహెబ్ కొడుకు రెహమాన్ రూ.5 వేలు నగదు ఇచ్చారని తెలిపారు. దీని గురించి రెహమాన్ ఖాశిం గట్టిగా అడిగారన్నారు. దీనిని మనస్సులో పెట్టుకొని వారిని చంపితే మిగిలిన ఆస్తి కూడా తమకే వస్తుందని ఖాశిం తన కొడుకు జాకీర్ సహాయంతో ఈ నెల 5న ఉదయం సమయంలో రెహమాన్‌ను హత్య చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ధూళిపాళ్ళ వెళ్ళి రెహమూన్‌ను, ఆమె కుమార్తె మాలింబిని హత్య చేశారని తెలిపారు. డిఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈ కేసులను దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశామని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో సి.ఐ.లు ప్రభాకర్, కోటేశ్వరరావు, శోభన్‌బాబు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన స్తంభాన్ని పునరుద్ధరించండి

**పెదకూరపాడు, జూలై 6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ రాముల వారి గుడి సమీపంలో శిథిలావస్థకు చేరిన కరెంట్ పోల్ స్తంభాన్ని పునరుద్ధరించాలని ఏఈ రామకృష్ణ అన్ని కాలనీవాసులు కోరారు. గత రెండు సంవత్సరాలుగా కరెంట్ పోల్ కింద భాగంగా శిథిలావస్థకు చేరి ప్రమాద భరితంగా ఉందని ఆరోపించారు. ఒకటి రెండు సార్లు ఏఈ రామకృష్ణ కరెంటు పోల్సును పరిశీలించారని తెలిపారు. వర్షాకాలంలో ఈదురు గాలులకు పోల్ ప్రమాద భరితంగా ఉంటుందని తెలిపారు.

# కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ 37వ జయంతి



**సత్తెనపల్లి, జూలై 6 ప్రభాతవార్త :** భారత దేశ ఉప ప్రధాని, రైల్వేశాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. అమరావతి బస్టాండ్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్యాన్‌రాజ్‌పాల్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ ఉప ప్రధానిగా, రైల్వేశాఖామంత్రిగా పని చేస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసిన వారిలో జగ్జీవన్‌రామ్ ఒకరన్నారు. ఆయన ఎంతో మంది బహుజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. ఆయన సిద్ధాంతాలతో మనమందరం ఏకీభవించి అమలు జరపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటా ఆనంద్, టి.రామకృష్ణమూర్తి, జట్టి శేఖర్‌బాబు, గుజ్జర్లపూడి కన్నా, కూచిపూడి జాన్‌బాబు, గుంటూరు ఆశీర్వాదం, జిల్లెల పాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరమ్మ వారికి చీర సమర్పించిన భక్తులు



**పెదకూరపాడు, జూలై 6 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వేంచేసియున్న వాసవి కన్యకా పరమేశ్వరిదేవికి పెదకూరపాడులోని వైశ్య మహిళా భక్తురాలు ఆషాడమాస చిరను సమర్పించేందుకు బయలుదేరారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేసి అనంతరం ఆషాడమాస చీర, పసుపు, కుంకుమతో అమ్మవారి విగ్రహాన్ని అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. మండలంలో పాడి పంటలతో తులతూగాలని అమ్మవారిని కోరుకున్నారు.

# గామాలపాడు రైతు భరోసా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**దాచేపల్లి, జులై 6, ప్రభాతవార్త:** మండలంలోని గామాలపాడు గ్రామ రైతు భరోసా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహనా కార్యా క్రమం గురువారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథులుగా రైతు సాధికార సంస్థ రిజనల్ కో-ఆర్డినేటర్ యన్.వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు చేస్తున్న వ్యవసాయ విధనంలో విచక్షణా రహితంగా ఎరువులు,పురుగుమందులు వాడటం వల్ల భూమిలో వున్న సూక్ష్మజీవులు చనిపోయి భూసారం క్షిణించి నేలలు చౌడు బారుతున్నాయని పెట్టుబడులు ఎంత పెట్టినా దిగుబడులు సధించలేక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని దీనికి ప్రత్యమ్నయంగా ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ సంఘాలలో వున్న మహిళలతో ప్రతి ఇంటి వద్ద కిచెన్ గార్డెన్ వేయించాలని కోరారు.రైతుకు ప్రకృతి వ్యవసాయం చేయాలంటే అవసరమైన ఇన్పుట్ ఘన జీవామృతం,ద్రవ జీవామృతం ,కషాయాలు ,అంతర పంటలకు సబంధించిన విత్తనాలు అన్నీ అందుబాటులో ఉంచాలని అన్నారు.ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.అమల కుమారి మాట్లాడుతూ ఖరీఫ్‌లో వేయబోయే ప్రధాన పంటల ముందు పి.యం.డి.యస్ నవధాన్యాలు 30రకాల విత్తనాలు కలిపి వేసుకోవాలని తెలియజేసారు.పియండియస్ మరియు ఘనజీవామృతం వేయడం వల్ల గట్టిగా వున్న భూమి మెత్తగా సారవంతంగా తయారవుతుందని తద్వారా మొక్కలు ఆరోగ్యంగా పెరిగి దిగుబడులు అత్యధికంగా వస్తాయని తెలియజేసారు.మండల వ్యవసాయాధికిరి డి.పాపకుమారి మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమాల ద్వారా రైతులకు పియండియస్ విత్తనాలు వేయించడం,అంతర పంటలు వేయడం,మంచి వ్యవసాయ పద్దతులు పాటించి ప్రకృతి వ్యవసాయ విధానంలో చేయడం వల్ల రైతులకు తక్కువ ఖర్చుతో అత్యధిక దిగుబడులు సాధించవచ్చునని తెలియజేసారు.ఈ కార్యాక్రమంలో గామాలపాడు సర్పంచ్ జంగా సురేష్,ప్రకృతి వ్యవసాయ ఏడిపియం వి.ప్రేమరాజు,యన్‌ఎఫ్ఏ సైదయ్య,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,రైతుల విఏఏలు పాల్గోన్నారు.

# జీవనది నాగులేరు వాగుకు ప్రక్షాళన చేపట్టాలి...!



**దాచేపల్లి, జులై 6, ప్రభాతవార్త:** నాడు గలగల పారుతూ వేల ఎకరాల పంటలకు జీవం పోస్తూ పశుపక్షాదులకు దాహం తీరుస్తూ ఎండా కాలం వచ్చినా శుద్ధమైన నీటిలో పారే జీవనదిగా పేరుగాంచిన నాగులేరు వాగు నేడు నీరు పారుదల లేక గుబ్బపు డెక్కల ఆకులతో,కొబ్బరి బొండాలతో ప్లాస్టిక్ వ్యర్థాలతో పేరుకుపోయి నాగులేరు వాగు కనిపించకుండా రూపు రేఖలు మారిపోయి దుర్గంధం వెదజల్లుతోంది.పాలకులు అధికారులు చొరవ తీసుకొని జీవనది నాగులేరు వాగుకు ప్రక్షాళన చేపట్టి పూర్వపు వైభవం జీవనది నాగులేరుకు తీసుకురావలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ ఛార్జీలను తగ్గించాలంటూ నిరసన

**నరసరావుపేట టౌన్, జూలై 6 ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల పేర్లతో పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్టేషన్‌రోడ్డులో రిలే దీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయా సంఘాల నాయకులు కె.కృష్ణ, రామకృష్ణ, కంభాల ఏడుకొండలు, కోటా నాయక్, నల్లపాటి రామారావు, మస్తాన్‌వలి, బ్రహ్మం, స్వరూప్, షేక్.మస్తాన్‌వలి తదితరులు మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ప్రజలపై విద్యుత్, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు దారుణంగా మోపారని పేర్కొన్నారు. విద్య, వైద్యం ఉచితంగా అందించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ప్రజలకు సత్వర మేలు చేసే అద్భుత కార్యక్రమం జగనన్న సురక్ష

## : ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త :** ప్రజలకు సత్వర మేలు చేసే అద్భుత కార్యక్రమం జగనన్న సురక్ష అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 28, 12 వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. రూ.11.10 కోట్లతో సి.సి.రోడ్లు, డ్రైన్లు, నాడు - నేడు పథకం ద్వారా తిలక్ స్కూల్ అదనపు తరగతి గదులు, రూ.1.25 కోట్లతో 214 మందికి స్థలాల కేటాయింపు, గడపగడపకు కార్యక్రమం ద్వారా రూ.20 లక్షల అభివృద్ధిని 12వ వార్డులో నిర్వహించామన్నారు. అదే విధంగా స్థానిక 28వ వార్డులో ఆయన మాట్లాడుతూ 11 రకాల ధృవీకరణ పత్రాలు పూర్తి ఉచితంగా అందిస్తున్నారని తెలియజేశారు. రూ.3 కోట్ల 32 లక్షల సంక్షేమ కార్యక్రమాలను వార్డులో అందించామన్నారు. మొత్తం 647 ఇళ్ళు ఉంటే 500 మందికి వివిధ పథకాల ద్వారా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. అదే విధంగా ఎవరైనా కొడుకులు, కూతుళ్ళు ఉద్యోగాలు చేసుకుంటుంటే పెన్షన్ రాకుంటే వారికి సంబంధించి రేషన్‌కార్డులను సపరేటుగా అందించి ప్రభుత్వ పథకాలను అందించే కార్యక్రమం చేస్తున్నామన్నారు. అన్ని పథకాలు తిరిగి కొనసాగాలంటే జగనన్న ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భూమిరెడ్డి కొండారెడ్డి, కోటిరెడ్డి, కమిషనర్ రామ్మోహన్‌రావు, డిఈ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

# శాకాంబరి అమ్మవారిగా భక్తులకు దర్శనం




**రొంపిచర్ల, జూలై 6 ప్రభాతవార్త :** పట్టణంలోని పాతూరు శివాలయంలో ఆషాడమాసం ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజాధి కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. అమ్మవారికి వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేశారు. శాకాంబరిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం నిర్వహించిన ఈ ప్రత్యేక పూజలకు మహిళలు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదే విధంగా స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# కాసు శేషమ్మకు పరామర్శ



**నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి వదిన, జిల్లా పరిషత్ ఛైర్మన్ రాజ్యసభసభ్యులు కాసు వెంగళరెడ్డి సతీమణి కాసు శేషమ్మ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డితో పాటు ప్రముఖులు 157 కరిముల్లా, సాగిరెడ్డి అంజిరెడ్డి, ఫరీద్, యన్నం రవీంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి కాసు శేషమ్మను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాసు శేషమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. శ్వాసకోశ ఇబ్బందిని వారు ఎదుర్కొంటున్నట్లు వైద్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# డిగ్రీ విద్యార్ధులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం




**నకరికల్లు, జూలై 6 ప్రభాతవార్త :** స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో గురువారం డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్ధులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, రిటైర్డ్ కల్నల్ వాసిరెడ్డి రవిశంకర్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్ధులు క్రమశిక్షణతో ఉన్నతంగా ఎదగాలన్నారు. ప్రతి విద్యార్ధి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. అదే విధంగా కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవాలన్నారు. భవిష్యత్తు కార్యాచరణ ఎప్పటికప్పుడు నిర్ణయించుకొని ముందుకు వెళ్ళాలన్నారు. డిగ్రీ విద్యార్ధులకు ఐటీ, ఇతర ఉద్యోగాలు సులభంగా లభిస్తున్నాయని నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# అమ్మవారి దేవస్థాన నిర్మాణ పనులకు రూ.లక్షా 116లు విరాళం

**నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం పునర్ నిర్మాణానికి బండ్లమూరి నరసింహారావు, ఆయన ధర్మపత్ని రత్నకుమారి రూ.లక్షా 116లను విరాళంగా అందజేశారని ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతగా నరసింహారావు కుటుంబసభ్యులు ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో దేవస్థానానికి అందించారని తెలియజేశారు. పునర్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, దాతలు ఇచ్చే విరాళానికి ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దాతలకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి అందజేశారు.

# కోటేశ్వరరావుకు డాక్టరేట్



**నరసరావుపేట టౌన్, జూలై 6 ప్రభాతవార్త :** బిఎడ్ కళాశాల అధ్యాపకులు బి.కోటేశ్వరరావు డాక్టరేట్ సాధించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఎమోషనల్ మెచ్యూరిటీ, సోషల్ మెచ్యూరిటీ ఇన్ రిలేషన్ టూ స్కూల్ అడ్జెస్ట్‌మెంట్ ఆఫ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ అనే అంశంపై ఆయన పరిశోధన పూర్తి చేశారు. ఆంధ్రా లూథరన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్తేరుసునీలా ఆధ్వర్యంలో ఈ పరిశోధనను బి.కోటేశ్వరరావు చేశారు. డాక్టరేట్ సాధించిన ఆయనను పలువురు అభినందించారు.

# దివ్యాంగుని సమస్యకు సత్వరమే పరిష్కారం



**నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త :** ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న దివ్యాంగుని సమస్యకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సత్వరమే పరిష్కారం చూపారు. పట్టణంలోని 12వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆ వార్డులో పర్యటించారు. అనారోగ్యంతో బాధపడుతున్న షేక్.దరియా హుస్సేన్ సమస్యను తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళారు. హుస్సేన్‌ను పరామర్శించారు. పెన్షన్ మంజూరు చేయించాలని ఆయన కోరిన మీదట తక్షణమే సంబంధిత అధికారులు పెన్షన్ ఇప్పించేలా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాలిచ్చారు. అదే విధంగా ఎన్నో ఏళ్ళుగా ఆయనకు దివ్యాంగుల ధృవీకరణ పత్రం ఇవ్వడం లేదని తెలపగా తక్షణమే అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాలిచ్చారు.

# డ్రాగా ముగిసిన క్రికెట్ మ్యాచ్

**నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త :** స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు గురువారం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 19 సంవత్సరాలలోపు బాలుర మూడు రోజుల టెస్ట్ క్రికెట్ పోటీ డ్రాగా ముగిసింది. వివరాలను గ్రౌండ్ ఇన్‌చార్జి ఎన్.సీతాపతిరావు, ఏపి క్రికెట్ కౌన్సిల్ అపెక్స్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావులు తెలిపారు. కృష్ణా జిల్లా జట్టు 326 పరుగులు చేయగా హనుమా 53 పరుగులు, నిఖిల్ 45 పరుగులు చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా జట్టు 195 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. రేవంత్ 51, సూర్య 43 పరుగులు చేశారు. కృష్ణా జిల్లా జట్టులోని చిన్న ఐదు వికెట్లు, గీత్ మూడు వికెట్లు సాధించారు.

# మాలమహానాడు ఈపూరు మండల నూతన కమిటీ ఎన్నిక



**ఈపూరు, జులై6, ప్రభాతవార్త:** మాలమహానాడు జాతీయ, రాష్ట్ర కార్యవర్గం ఆదేశాల మేరకు ఈపూరు మండల నూతన కమిటీ ఎన్నిక వినుకొండ పట్టణంలోని మాలమహానాడు కారా ్యలయంలో గురువారం నిర్వహించారు. అధ్యక్షులుగా పెనుమాల వెంకటరావు, కార్యదర్శిగా పెనుమాల గోపి, ప్రధాన కార్యదర్శిగా మేకల ఆంథోని, కోశాధికారిగా గుడిపూడి వెంకటేష్, యూత్ అధ్యక్షులుగా గుమ్మా వినయ్‌లు ఎన్నికయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కొంద్రు విజయ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొమ్మతోటి కృపయ, గౌరవాధ్యక్షులు దార్ల ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరేడు పళ్ళుతో సంపూర్ణ ఆరోగ్యం

**వినుకొండ, జులై6, ప్రభాతవార్త:** జెర్రీ జాతికి చెందిన నేరేడు పళ్ళుతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ప్రముఖ ఆయుష్ వైద్యులు ఆర్ .శ్రీనివాస్ తెలిపారు. సీజనల్‌గా లభించే ఈ పండులో ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయంటున్నారు. షుగర్, బీపీ, నరాల బలహీనత, ఎసిడిటి, గ్యాస్, అజీర్ణం, మగవారిలో స్పెర్మ్ కౌంట్ తదితర అనారోగ్య సమస్యల నివారణకు ఈ పండు ఎంతో దోహదపడుతుంది. వీటి విత్తనాలు కూడా అనేక రోగాలు నయం చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఈ కాలంలో మాత్రమే లభించే ఈ నేరేడు పండును ప్రతి ఒక్కరు తినాలని సూచిస్తున్నారు.

# కంభంపాడు జెడ్పి స్కూల్ హెచ్‌ఎంగా నరసింహారావు బాధ్యతలు



**నూజెండ్ల, జులై6, ప్రభాతవార్త:** మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులుగా వరికూటి నరసింహారావు బాధ్యతలు స్వీకరించారు. నిజాంపట్నం జెడ్పి స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై కంభంపాడు జెడ్పి స్కూల్‌కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆర్.జె రమేష్, ఎల్. అంజిరెడ్డి, జి. చిన్న గోవిందు తదితరులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# కారుమంచిలో గడప-గడపకు మన ప్రభుత్వం



**శావల్యాపురం, జులై6, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిసు ్తందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని కారుమంచి గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధి వివరాలు తెలియజేశారు. సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి







**వినుకొండ, జులై6, ప్రభాతవార్త:** పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కొనియాడారు. గురువారం బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా స్థానిక ఎన్నార్టీ రోడ్డు నందు గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేంద్రమంత్రిగా, ఉపప్రధానిగా దేశానికి జగ్జీవన్‌రామ్ ఎనలేని సేవలు అందించారని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

**తెదేపా ఆధ్వర్యంలో......** జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర ్భంగా తెదేపా నాయకులు ఎన్నార్టీ రోడ్డు నందు గల జగ్ ్జవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకు జగ్జీవన్‌రామ్ చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పలువురు తెదేపా సీనియర్ నేతలు కొనియాడారు. కార్యక్రమంలో ఆయుబ్‌ఖాన్. పి.వి సురేష్‌బాబు, దాసరి కోటేశ్వరరావు, గన్నమనేని వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ ఆధ్వర్యంలో........** వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్‌ని సీపీఐ నాయకులు మారుతీ వర ప్రసాద్ అన్నారు. స్థానిక ఎన్నార్టీ రోడ్డు నందు గల జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్‌కు ఘననివాళి



**సత్తెనపల్లి, జూలై 6 ప్రభాతవార్త :** బాబు జగ్జీవన్‌రామ్‌కు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. జనం కోసం తన జీవితాన్ని సంపూర్ణంగా ఆయన అంకితం చేశారన్నారు. దేశ స్వాతంత్ర్యం పోరాడుతూ సామాజిక సమానత్వం సాధనగా ముందుకు వెళ్ళారని తెలిపారు. ఆయన మార్గంలో టిడిపి కార్యక్రమాలను నిర్వహిస్తుందని కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**పెదకూరపాడులో.....** మండల కేంద్రం లో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌కు 37వ వర్ధంతి సందర్భంగా పెదకూరపాడు మండల చర్మకారుల సంఘం అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. మంత్రివర్గంలో పని చేసే ఉప ప్రధానిగా ప్రజలకు సేవలు అందించిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అని అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆనందపేట వాసులు పాల్గొన్నారు.

# బ్రహ్మేశ్వరికి ఆర్ధిక సహాయం



**సత్తెనపల్లి, జూలై 6 ప్రభాతవార్త :** మండలంలోని కంకణాలపల్లి బిసి కాలనీలో చట్టు బ్రహ్మేశ్వరి ఇంటర్మీడియట్ చదువుకు రూ.15 వేలను బిసి సంఘాల నాయకులు గురువారం అందజేశారు. నాయకులు గంపా నరసింహా రావు, కె.దస్తగిరి, కంటు వెంకటరామయ్య, పత్తిపాటి హరేకృష్ణ, విప్పర్ల ఏడుకొండలు, పిక్కిలి శివ, షేక్.చిన్నషరీఫ్, బి.కమలాకర్, వీరాంజి, బ్రహ్మం, గోవిందు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీకి చెందిన జనార్ధన్ చనిపోవడంతో ముగ్గురు ఆడపిల్లలు, కుటుంబసభ్యులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వారి కుటుంబానికి బిసి సంఘాలు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు.

# టిడిపి కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ వర్ధంతి

**నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త :** స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలను గురువారం నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులం లేని సమాజం నిర్మాణమే ధ్యేయంగా ఆయన కృషి చేశారని తెలిపారు. బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. పార్లమెంట్‌లో 40 ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు, ఉప ప్రధానిగా సేవలు అందించారని తెలిపారు. సమాజంలో సమానత్వం కోసం ఆయన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించారని, ఆయన మార్గంలో తెలుగుదేశం పార్టీ ముందుకు వెళ్తుందని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పులిమి రామిరెడ్డి, కొల్లి బ్రహ్మయ్య, నాగూర్, ఖాశిం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ప్రోత్సాహకాలు

**సత్తెనపల్లి, జూలై 6 ప్రభాతవార్త :**
విద్యార్థులకు ప్రోత్సాహకాలను గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ అందజేశారు. గన్నమనేని శ్రీనివాసరావును ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు ఆయన అభినందించారు. విద్యార్థులకు అవసరమైన కిట్టులను పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్‌లో అందజేశారు. ఈ సందర్భంగా గన్నమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ సరస్వతీ కటాక్షంతో లక్ష్మి కటాక్షం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.శ్రీధర్, చిన్న సత్యనారాయణ, ఎల్లినేడి రామస్వామి, పూజల వెంకటకోటయ్య, రామకృష్ణ, అజయ్, మేరీగ్రేస్, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్‌కు వైకాపా ఆధ్వర్యంలో నివాళి

**నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త :** మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని వైకాపా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నాయకులు ఎజ్రా, పంగులూరి విజయ్‌కుమార్, మల్లెల అశోక్, రాజేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో బలహీన వర్గాలు ఆర్థికంగా ఎదగాలని ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో వైకాపా వెళ్తుందని నాయకులు తెలియజేశారు.

# ప్రపంచ జూనోసిస్ దినోత్సవ వేడుకలు

**నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త :** ప్రపంచ జూనోసిస్ దినోత్సవ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జంతువులలో పశువులు, కుక్కలతో ఏ విధమైనటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వారు వివరించారు. ర్యాబిస్ వ్యాధి నివారణకు తీసుకోవాల్సినటువంటి వ్యాక్సిన్లను కనిపెట్టిన రోజును ప్రపంచ వ్యాప్తంగా జూనోసిస్ దినోత్సవంగా నిర్వహిస్తారని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. జంతువులు కుటుంబసభ్యులుగా ఉంటాయని వాటిని అంత ప్రేమగా చూడటం జరుగుతుందన్నారు. వాటి నుండి జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకొని తప్పనిసరిగా ఏడాదికి ఒకసారి వ్యాక్సిన్ వేయించాలన్నారు. అదే విధంగా గేదెలు, ఆవులు వంటి వాటికి ఖచ్చితంగా ఆరోగ్యపరమైనటువంటి చర్యలను సంబంధిత వైద్యుల నుండి ఇప్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, జిల్లా పశు వైద్యశాఖ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శిగా నాగలక్ష్మి

**నరసరావుపేట, జూలై 6 ప్రభాతవార్త :** టిడిపి నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శిగా మొగిలిపువ్వు నాగలక్ష్మి నియమితులయ్యారు. కార్యాలయంలో గురువారం నాగలక్ష్మికి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నియామకపత్రం అందజేశారు. అనంతరం డాక్టర్ చదలవాడను ప్రధాన కార్యదర్శి నాగలక్ష్మి శాలువాతో సత్కరించారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆయన సూచించారు. పార్టీకి సేవ చేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. అదే విధంగా అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి తగిన పదవులను కేటాయిస్తామని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేషమ్మ, పులిమి రామిరెడ్డి, ఉదయశ్రీ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు

## కూల్చివేసిన రెవెన్యూ అధికారులు

**కారంపూడి, జూలై 6 ప్రభాతవార్త:** ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేపట్టడంతో రెవెన్యూ అధికారులు దగ్గరుండి కూల్చివేసిన సంఘటన మండల కేంద్రమైన కారంపూడిలో గురువారం జరిగింది. దాచేపల్లి రహదారిలోని సర్వే నంబరు 299-2బి1లోని 1.62 సెంట్ల ప్రభుత్వ భూమి ఉంది. గతం నుంచి ఎస్సీ మాల సామాజిక వర్గం శ్మశాన స్థలంగా ఉపయోగించుకుంటున్నారు. ఇందులో 60 సెంట్ల భూమి ఆక్రమణకు గురైంది. గ్రామానికి చెందిన అన్నపురెడ్డి రాము తనకు 45 సెంట్ల భూమి ఉందని రెవెన్యూ అధికారులకు తెలిపారు. రెండు రోజుల క్రితం అక్రమంగా నిర్మాణం చేపట్టడంతో రెవెన్యూ అధికారులు పనులను నిలిపివేయాలని ఆదేశించారు. పూర్వం నుంచి ఎస్సీ సామాజిక వర్గం శ్మశాన వాటిక భూమిగా ఉండేలా చూడాలని వారు అధికారులను కోరారు. రాత్రికి రాత్రే గోడలు నిర్మించడంతో తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్, సర్వేయర్ సులేమాన్‌ఖాన్, వీఆర్వో కృష్ణ ప్రసాద్ ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని అన్నపురెడ్డి రామును తహసీల్దార్ ఆదేశించారు. ఆక్రమణ తొలగించే ప్రయత్నంలో కొందరు అడ్డుకునేందుకు యత్నించారు. పూర్తిస్థాయిలో సర్వే చేసే వరకు నిర్మాణ పనులు చేపట్టవద్దని జేసీబీతో గోడను తొలగించారు. ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన శ్మశాన భూమిని రక్షించాలని ఎస్సీ మాల సామాజికవర్గానికి చెందిన మర్రి శేషయ్య, సాంబయ్య తదితరులు తహసీల్దార్‌ను కోరారు.



# కొత్త కొత్త హామీలతో ప్రజలను మోసం చేస్తున్న టీడీపీ నేతలు

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే

**కారంపూడి, జూలై 6 ప్రభాతవార్త:** కొత్త బిచ్చగాడు పొద్దు ఎరగడు అన్న సామెతలా కొత్త కొత్త హామీలతో తెలుగుదేశం పార్టీ నేతలు ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి మోసగాళ్లను నమ్మవద్దని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం కారంపూడిలో 13వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. బాబు జగజ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా స్తానిక పాత బ్యాంకు సెంటర్లో ఉన్న జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వినుకొండ రోడ్డులో ఉన్న గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చిన పీర్ల చావిడి వద్ద నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన వారితో గత నాలుగేళ్ల వైసీపీ పాలన గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే తమ ధ్యేయమన్నారు. ఎమ్మెల్యే పీఆర్కేకు పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అక్బర్ జానీబాషా, మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, బొమ్మిన అల్లయ్య, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, చల్లా ప్రసాదరావు, అల్లు వెంకటేశ్వరరెడ్డి, గుండా నరసింహారావు, చీతిరాల వెంకట కోటేశ్వరరావు, మిత్తింటి సాంబశివరావు, మర్రి శేషయ్య, బత్తుల బైరాగి వర్మ, కొమెర పిచ్చయ్య, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస యాదవ్, సీఐ దార్ల జయకుమార్, డీటీ కీర్తి సుధా స్రవంతి, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, పీఆర్ఏఈ శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, కార్యదర్శి కసిన్యా నాయక్, వీఆర్వో కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగజ్జీవన్‌రామ్ వర్ధంతి

**మాచర్ల, జూలై 6 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో గురువారం టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ నేతలు దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. టీడీపీ నేతలు పట్టణంలోని జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి జగజ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, జక్రయ్య, వాసు, పుల్లారావు, వజ్రం నాయక్, వెంకటేశ్వర్లు, రమణ, బాబు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మారెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, జూలై 6 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని నెహ్రూనగర్లో నివాసముంటున్న నెమలి లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గురువారం లక్ష్మారెడ్డి గృహానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధైర్య పడొద్దని, ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# సామాన్యునికి అందుబాటులో జీయో భారత్ ఫోన్

## నరసరావుపేట రాజకీయ పరిశీలకుడు కొమ్మినేని

**గురజాల, జూలై 6 ప్రభాతవార్త:** ప్రముఖ జీయో మొబైల్ కంపెనీ సామాన్యునికి అందుబాటులో జీయో భారత్ ఫోన్ తీసుకొచ్చిందని నరసరావుపేట రాజకీయ పరిశీలకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో ఈ ఫోన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్మార్ట్ ఫోన్ మాదిరిగా ఈ ఫోన్‌లో అన్ని ఫీచర్లు ఉన్నట్లు చెప్పారు. జీయో బ్రాంచ్ మేనేజర్ శీలం వెంకటేశ్వర్లు ఫోన్ ప్రత్యేకతలను వివరించారు. అనంతరం పేద వ్యక్తికి ఒక ఫోన్ డొనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని రవి, డిస్ట్రిబ్యూటర్ హసన్‌జాని, వెంకటేష్, జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

# జగజ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయం

**గురజాల, జూలై 6 ప్రభాతవార్త:** దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు యేసుపొంగు రాంబాబు అన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యక్రమంలో గురువారం జగజ్జీవన్‌రామ్ వర్ధంతిని టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాంబాబు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం జగజ్జీవన్‌రామ్ పోరాటం చేసి ఆదర్శనీయులయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొల్లయ్య, మాజీ ఎంపీటీసీ శరమాల శర్మ, హనుమంతురావు, పోటు నాగేశ్వరరావు, దావీదు, దానయ్య, మరియబాబు తదితరులు పాల్గొన్నారు.



# చర్లగుడిపాడులో జగనన్న సురక్ష కార్యక్రమం

**గురజాల, జూలై 6 ప్రభాతవార్త:** మండలంలోని చర్లగుడిపాడులో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గొని ఈ కార్యక్రమ ఉద్ధేశ్యాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం పలు పత్రాలు కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి మంజూరైన పత్రాలు అందించారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, ఇన్‌చార్జి కొమ్మినేని రవిశంకర్, కావూరి అంజిబాబు, సర్పంచ్ బత్తుల ప్రసాద్‌రావు, పేరుపోగు ముక్కంటి, పోటు సాంబయ్య, గ్రామ సెక్రటరీ శివకోటేశ్వరరావు, బండ్ల సాంబశివరావు, రాయవరపు శ్రీను, మార్కెట్‌యార్డు డైరెక్టర్ బత్తుల యశోద తిమరాజు, కావూరి శ్రీను, పాలకేంద్రం ప్రెసిడెంట్ నల్లూరి శ్రీను, పోటు వేణు, తండా మస్తాన్‌వలి, పేరుపోగు సాగర్, అనిల్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సాయిమార్కొండారెడ్డి


**మాచర్ల, జూలై 6 ప్రభాతవార్త:** రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గన్నవరం రైతు భరోసా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, పురుగుమందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట ఏవో బ్రహ్మారెడ్డి, ప్రతాప్ తదితరులు ఉన్నారు.



# ఉపాధిహామీ పనులు పరిశీలన

## జాబ్‌కార్డు దారులను విచారించిన డ్వామా అసిస్టెంట్ పీడీ సురేంద్రకుమార్

**కారంపూడి, జూలై 6 ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేంద్రకుమార్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డిలు గురువారం పరిశీలించారు. వర్షాలు ప్రారంభం కావడంతో జాబ్ కార్డు దారులు పనులకు వస్తున్నారా లేదా అని ఫీల్డ్ అసిస్టెంట్లతో చర్చించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశమయ్యారు. ఒప్పిచర్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనుల వివరాలను ఏపీవో ఏడుకొండలు, ఫీల్డ్ అసిస్టెంట్ నాగాంజిలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జాబ్‌కార్డులు కలిగిన ఉపాధి వేతన దారులు కార్యాలయానికి వచ్చి పనులు సక్రమంగా చేస్తున్నామని, పనుల్లో ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదని, చేసిన పనులకు వేతనాలు ప్రభుత్వం నుంచి సక్రమంగా అందడం లేదని, పూర్తిస్థాయిలో వేతనాలు అందేలా చూడాలని సురేంద్రకుమార్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన వేతనాలు సక్రమంగా అందిస్తామని, కూలీకి తగిన వేతనం అందిస్తామని హామీనిచ్చారు. గ్రామంలో పలు పనులను విచారించారు. గ్రామానికి సంబంధించిన రికార్డులు, జాబ్‌కార్డులు పరిశీలించారు. పనులు సక్రమంగా ఉండడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ రవీంద్రనాయక్, టీఏలు వెంకయ్య, మీరావలి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# తూబాడులో విజిలెన్స్ దాడిలో 80 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

**నాదెండ్ల,జులై6,ప్రభాతవార్త:** మండలంలోని తూబాడు గ్రామంలో గురువారం అందిన సమాచారం మేరకు గుంటూరు విజిలెన్స్ అధికారులు రెండు వాహనాలలో పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా దాడిచేసి వాటిని పట్టుకున్నారు. ఈ వాహనాలలో 80 క్వింటాళ్ల రేషన్ బియ్యం తమ దాడిలో దొరికాయి. కాగా వాటిని స్వాధినం చేసుకున్నారు. ఆ రెండు వాహనాలను గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీజ్ చేశారు. వాహన యజమానులపై కేసు నమోదుచేశారు. ఆ బియ్యం ఎక్కడినుంచి వచ్చాయో దానిగురించి పూర్తిగా విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలియచేశారు.

# ప్రజా సంక్షేమమే వైకాపా లక్ష్యం

## : మంత్రి విడదల రజని

**యడ్లపాడు, జులై 6, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని, అనేక రకాల సంక్షేమ పథకాలను వివిధ రకాల కార్యక్రమాలను ప్రజల ముగింట్లోనే ప్రజారంజక పాలన అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికే దక్కిందని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు విడదల రజని పేర్కొన్నారు. మండల పరిధిలోని తుర్లపాడు గ్రామంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆమె పాల్గొన్నారు. నాలుగేళ్ల పాలనలో ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి వివరిస్తూ గడప గడపకుతిరిగారు. ఇప్పటికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 98శాతం అమలు చేశారని, ఇంకా చెప్పని హామీలు సైతం అమలు పర్చి చూపించటం జరిగిందన్నారు. ఇంకా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అదనం 108 వాహనాలు అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని, గ్రామీణ ప్రాంతాలలో ఫ్యామిలీ డాక్టర్ వైద్యం అందుబాటులోకి తీసుకు రావటం జరిగిందని, విద్య, వైద్య రంగాల్లో ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా మన ప్రభుత్వంలో జరుగుతున్నాయని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగనన్న వల్ల సాధ్యమైందని, గ్రామ వార్డు సచివాలయాలతో ప్రజల ముంగిటకే ప్రభుత్వం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ, మండల, గ్రామ స్దాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మిగులు భూముల లెక్కలు తేల్చరే

**యడ్లపాడు, జులై 6, ప్రభాతవార్త :** మండలంలో ఉన్నటువంటి మిగులు భూముల లెక్కలు తేల్చరేమని, ఎస్సీ, ఎస్టీలకు పంపిణీ చేయాలని గత కొద్దికాలం నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనికి, పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటికి, మండల తహశీల్దార్ ఎన్ నాగమల్లేశ్వర రావుకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీనునాయక్ తెలిపారు. గురువారం బోయపాలెంలోని బాధిత ఎస్సి,ఎస్టిల ప్రజలతో సమావేశం నిర్వహించిన సందర్భంగా తెలిపారు. అధికారులు భూ సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా త్వరితగతిన పూర్తిచేసి, భూముల లెక్కలు తేల్చి ఎస్సి, ఎస్టిలకు రెండు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేసే విధంగా కసరత్తు చేయాలన్నారు. ఈ నెలలో జరిగే క్యాబినెట్ భేటిలో భూములకు సంబంధించిన విషయమై స్దానిక మంత్రి ప్రస్తావించి తగు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో వి శ్రీనివాస నాయక్, అర్ శివా నాయక్, ఎడ్లూరి నాగేశ్వరరావు, యం పాములు ,నాయకులు పాల్గొన్నారు.



# నర్సరీ చట్టం యొక్క నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**విజయపురిసౌత్, జూలై 6 ప్రభాతవార్త :** నర్సరీ యజమానులు నర్సరీ చట్టం యొక్క నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఉద్యాన అధికారి యన్.సురేష్ అన్నారు. మాచర్ల మండలంలోని కొత్తపల్లిలో ఉన్న షెడ్‌నెట్ నర్సరీలను ఆయన క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ నిర్వాహకులు నర్సరీ చట్టం 2010 ప్రకారం నర్సరీ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నర్సరీ లైసెన్స్ కోసం షెడ్ నెట్ చుట్టూ 8 నుంచి 14 అడుగుల ఎత్తు వరకు ఇన్సెక్ట్ ప్రూఫ్ నెట్టుతో రక్షణ కల్పించాలన్నారు. షెడ్ నెట్ హౌస్‌లో డబుల్ డోర్ సిస్టం కలిగి ఉండాలన్నారు. షెడ్ నెట్ హౌస్‌లో పైన ఉన్న నెట్‌కు గాని ఇన్సెక్ట్ నెట్‌కు గాని కీటకాలు లోపల ప్రవేశించకుండా ఉండుటకు నెట్‌కు ఎక్కడ కూడా రంధ్రాలు లేకుండా చూసుకోవాలన్నారు. మిరప విత్తనాలను ప్రోట్రేలలో నాటి వాటిని ఎత్తయని మడులపై అమర్చాలన్నారు. ప్రోట్రేలలో శుద్ధి చేసిన కోకో పీట్‌ను శుద్ధి చేయుటకు ఒక కేజీ ట్రైకోడెర్మా విరిడి, ఒక కేజీ సూడోమోనాస్ కలపాలన్నారు. నర్సరీ యజమానులు విత్తనాన్ని కొనుగోలు చేసినప్పుడు విత్తనాల ప్యాకెట్ మీద విత్తన రకము, లాట్ నెంబరు, కంపెనీ యొక్క లేబుల్‌ని గమనించి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొన్న ఒరిజినల్ రసీదులను భద్రపరచుకుని నర్సరీ రిజిస్టర్‌లలో నమోదు చేసుకోవాలన్నారు. నర్సరీ లైసెన్సు లేని ప్రతి ఒక్కరూ లైసెన్స్ కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకొని లైసెన్స్ పొందవలసినదిగా తెలియజేశారు. అంతేకాకుండా లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాల్సిన నర్సరీలు ఉన్నట్లయితే ఆ నర్సరీ యజమానులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకొని వారి యొక్క లైసెన్స్‌ను రెన్యువల్ చేసుకోవాల్సిందిగా కోరారు. రైతులకు నాసిరకం నారు అందించిన ఎడల అటువంటి నర్సరీలపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అధిక ధరలకు నారును రైతులకు విక్రయించిన ఎడల వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా మిరప నారును విక్రయించే నర్సరీలపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు లైసెన్స్ లేని నర్సరీలకు, రిజిస్టర్లు లేని నర్సరీలకు నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో నర్సరీ యజమానులు, రైతులు విహెచ్ఎ కరుణ నాయక్, ఎంపిఈవో శ్రావణి పాల్గొన్నారు.



# నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళామందిర్ సెంటర్‌లో 2వ అన్నక్యాంటిన్ ప్రారంభం

**చిలకలూరిపేట, జులై6, ప్రభాతవార్త:** పట్టణంలో నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతుబజారు ఎదురుగా భాష్యం ప్రవీణ్ ఆర్ధిక సహకారంతో నిర్వహిస్తున్న అన్న క్యాంటిన్‌కు పట్టణ ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తుందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. మరింత మందికి పేదలకు ఉచితంగా అన్నదానం చేయాలని ఫౌండేషన్ నిర్వాహకులు నిర్ణయించడంతో కళామందిర్ సెంటర్‌లో భాష్యం ప్రవీణ్ ఆర్ధిక సహకారంతో 2వ అన్నక్యాంటిన్‌ను గురువారం ప్రారంభించారు. రెండవ అన్న క్యాంటిన్‌ను నెడ్‌కాప్ మాజీ డైరక్టర్ మిరియాల రత్నకుమారి ప్రారంభించారు. రైతుబజార్ ఎదురుగా ఉన్న మొదటి అన్న క్యాంటిన్‌లో 500మందికి భోజనవసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో కుర్రా రత్తయ్య, దగ్గుమల్లి సాంబశివరావు, పొన్నం రామాంజనేయులు, పోపూరి రాఘవయ్య , అబ్దుల్ మజీద్, కుంటా సదాశివరావు, పావులూరి శ్రీనివాసరావు, పాపసాని రాజేశ్వరి, కొండ్రగుంట శ్రీనివాసరావు, కాటా శ్రీధర్, ఎస్‌కె బాజీవలి, దివ్వెల వెంకటరత్నం, గాలం కోటేశ్వరరావు, భక్తవత్సలం, ఎలికా రాఘవులు, దగ్గుమల్లి కోటేశ్వరరావు, పారా హరిబాబు, కల్లూరి శ్రీరాములు, నాగబైరు శ్రీరామమూర్తి, వి వాసు, పెంట్యాల శివశంకర్, గొట్టిపాటి రామారావు, ఎన్టీఆర్ రఫీ, జాన్‌పీరా, కె వసంత్, సాయి, యశ్వంత్, పండుసురేష్ పాల్గొన్నారు.



# షేక్ ఉమర్‌కు రూ10వేలు ఆర్ధిక సహాయం

**చిలకలూరిపేట, జులై6, ప్రభాతవార్త:** పట్టణంలోని 24వవార్డులో నివాసం ఉంటున్న టిడిపి వార్డు అధ్యక్షుడు ఎస్ఎం ఉమర్ అనారోగ్యానికి గురిఅయ్యారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా రూ 10వేలు ఆర్ధిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో యల్లమందల శ్రీనివాసరావు, కాకరపర్తి సాంబశివరావు, యల్లమందల పోతురాజు, రజనీ, సుంకర లీలావతి, సయ్యద్ మస్తాన్‌వలి, షేక్ కరిముల్లా తదితర టిడిపి వార్డు నాయకులు పాల్గొన్నారు.



# నోరు జారి చిక్కుల్లో పడిన నేపాల్ ప్రధాని

**ఖట్మాండు, జులై 6:** నేపాల్ ప్రధాని ప్రచండ పుష్పకమల్ దహల్ నోరు జారీ చిక్కుల్లో పడ్డారు. తాను ప్రధాని పీఠం ఎక్కడానికి తెరవెనుక ఏం జరిగిందో చెప్పి సమస్యలను ఆహ్వానించారు. రోడ్స్ టు ద వ్యాలీ ద లెగాసీ ఆఫ్ సర్దార్ ప్రీతమ్ సింగ్ ఇన్ నేపాల్ అనే పుస్తకా విష్కరణ కార్యక్రమానికి ప్రధాని ప్రచండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.



నేపాల్‌లో స్థిరపడిన భారత వ్యాపారవేత్త సర్దార్ ప్రీతమ్ సింగ్‌పై ఈ పుస్తకం తీసుకు వచ్చారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ప్రధాని ప్రచండ మాట్లాడుతూ, తాను ప్రధానమంత్రి కావడానికి కారణం సర్దార్ ప్రీతమ్ సింగ్ అని వెల్లడించారు. తనను ప్రధాని పీఠం ఎక్కించడానికి సర్దార్ ప్రీతమ్ సింగ్ అనేక పర్యాయాలు ఢిల్లీ వెళ్లి సంప్రదింపులు జరిపారని, ఖాట్మండులోని రాజకీయ వర్గాలతో చర్చలు జరిపారని తెలిపారు. తాను ప్రధానిగా రావడం వెనుక సర్దార్ ప్రీతమ్ సింగ్ కృషి చాలా ఉందని కొనియాడారు. నేపాల్-భారత్ సంబంధాలను మెరుగు పరిచేందుకు ఆయన తన వంతు సహకారం అందించారని వివరించారు. అయితే ప్రధాని ప్రచండ వ్యాఖ్యలతో విపక్షాలు భగ్గుమన్నాయి. ప్రధాని రాజీనామా చేయాలంటూ ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు. నేపాల్ ప్రధానిని న్యూఢిల్లీ నియమించినట్లు స్పష్టమవుతోందని ప్రధానిగా కొనసాగేందుకు ప్రచండ అనర్హుడని మండిపడ్డారు. నేపాల్ కమ్యూనిస్ట్ పార్టీ పార్లమెంటులో దీనిపై నిరసనలు వ్యక్తం చేసింది. సభా సమావేశాలకు అడ్డుతగిలిన సిపిఎన్-యుఎంఎల్ పార్టీ ప్రధాని పదవి నుంచి ప్రచండ తప్పుకోవాల్సిందేనని డిమాండ్‌చేసింది. మాజీ ప్రధాని కేపీ ఓలీ కూడా ప్రచండ వ్యాఖ్యలను తప్పుబట్టారు. దేశ సమగ్రత, పార్లమెంటు, రాజ్యాంగ వ్యవస్థలకు భంగకరం అని పేర్కొన్నారు. అయితే తన వ్యాఖ్యల పట్ల ప్రధాని ప్రచండ వివరణ ఇచ్చారు. నేపాల్ అంతర్గత వ్యవహారాల్లో భారత్ జోక్యం చేసుకుందని చెప్పడం తన అభిమతం కాదని, సర్దార్ ప్రీతమ్ సింగ్ రాజకీయాల పట్ల కూడా ఆసక్తి చూసేవారని చెప్పడమే తన ఉద్దేశమని స్పష్టం చేశారు. 60వ దశకంలో నేపాల్‌లో అడుగుపెట్టిన సర్దార్ ప్రీతమ్ సింగ్ అక్కడ ట్రాన్స్ పోర్ట్ కింగ్‌గా పేరు తెచ్చుకున్నారు. రవాణా రంగంలో స్థానిక సంస్థలను వెనక్కి నెట్టి తాను స్థాపించిన సంస్థను నంబర్ వన్‌గా నిలిపారు.

# అమెరికా పౌరసత్వ పరీక్ష కఠినతరం

**వాషింగ్టన్, జులై6:** అమెరికాలో పౌరసత్వం పొందదలచిన వారికి నిర్వహించే పరీక్షలో మార్పులు చేయబోతున్నారు. ఆంగ్ల భాషా పరిజ్ఞానం బాగా తక్కువగా ఉండే విదేశీ అభ్యర్థులకు ఇది అవరోధంగా పరిణమించవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. 2008లో తగు మార్పులు చేర్పులతో పౌరసత్వ పరీక్ష విధానాన్ని ఖరారు చేశారు. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడైన తరువాత 2020లో ఈ పరీక్షను మహా కఠినంగా మార్చి విదేశీ అభ్యర్థులను నిరుత్సాహపరిచారు. జో బైడెన్ అధ్యక్షుడైన తరువాత పరీక్షను మళ్లీ 2008 నమూనాకు మార్చారు.



అయితే ప్రతి 15 ఏళ్లకు ఒకసారి పౌరసత్వ పరీక్షలో మార్పులు చేయాలని నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. కొత్త పరీక్షా విధానం వచ్చే ఏడాది నుంచి అమలులోకి వస్తుంది. నాచురలైజేషన్ పరీక్షగా వ్యవహరించే ఈ పరీక్ష అమెరికా పౌరసత్వం పొందడానికి తొలిమెట్టు. నెలరోజులపాటు సాగే ఈ పరీక్షలో నెగ్గినవవారు మాత్రమే పౌరసత్వం కోసం దరఖాస్తుకు అర్హులు. కొత్త విధానంలో అభ్యర్థులు దైనందిన కార్యకలాపాలు, వాతావరణం, ఆహారానికి సంబంధించిన ఫొటోలు చూసి ఆంగ్లంలో వాటిని వివరించాల్సి ఉంటుంది. నైజీరియా వంటి దేశాల నుంచి వచ్చే వారు మౌఃక ప్రశ్నలకు తడుముకొంటూ ఎలాగోలా సమాధానం చెప్పగలిగినా ఫొటోలు చూస్తూ జవాబులివ్వడానికి చాలా కష్టపడతారు. అధికారులను చూడగానే అభ్యర్థులకు బెరుకు వస్తుంది. దాంతో సరైన సమాధానాలు చెప్పడానికి బాగా ఇబ్బందిపడతారు. అమెరికా చరిత్రపై ప్రశ్నలకు గతంలో మౌఃకంగా చిన్న చిన్న జవాబులిస్తే సరిపోయేది. కొత్త విధానంలో ప్రశ్నలకు ఐచ్ఛిక సమాధానాలుగా ఇచ్చిన వాటిలో ఖచ్చితమైన జవాబును మాత్రమే చెప్పాలి. అమెరికా చరిత్రపై ఎక్కువ పరిజ్ఞానం ఉంటేనే సరైన జవాబులివ్వగలుగుతారు. ఇది వర్ధమాన దేశాల అభ్యర్థులకు కష్టసాధ్యం కావచ్చు. ముఖ్యంగా యుద్ధ సంక్షుభిత దేశాల నుంచి శరణార్థులుగా వచ్చేవవారు స్వదేశాలలో పాఠశాల విద్యకు నోచుకొని ఉండరు. వారు అమెరికా చరిత్ర గురించి తెలుసుకునే అవకాశం లేదు. అలాంటటి శరణార్థులకు అమెరికాలో ఆశ్రయం దుర్లభమవుతుంది. కొత్త పరీక్షా పత్రంపై అమెరికా ప్రభుత్వం ప్రజలు, నిపుణుల నుంచి సలహాలు సూచనలు ఆహ్వానించ దలచింది. వాటిలో ఉత్తమమైన వాటటిని స్వీకరించి వచ్చే ఏడాది పరీక్షా పత్రంలో పొందుపరుస్తారు. 2022లో 10 లక్షల మందికి పైగా అమెరికా పౌరసత్వం పొందారు.




# మెక్సికోలో ఘోర ప్రమాదం 27 మంది మృతి

**మెక్సికో, జులై 6:** మెక్సికోలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రయాణికుల బస్సు ఒకటి అదుపు తప్పి లోయలో పడిపోయింది. దీంతో బస్సులోని ప్రయాణికులలో 27 మంది అక్కడికక్కడే చనిపోగా, తీవ్ర గాయాలతో మరో 17 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందులో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. మెక్సికో సిటీ నుంచి ఓ బస్సు శాంటియాగో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. కొండ ప్రాంతంలో బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో రోడ్డు పక్కనే ఉన్న లోయలో పడిపోయిందని చెప్పారు. సుమారు 25 మీటర్ల ఎత్తునుంచి కిందపడడంతో బస్సు నుజ్జునుజ్జు అయిందని అధికారులు తెలిపారు. ప్రమాద విషయం తెలిసి వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు బస్సులో చిక్కుకుపోయిన ప్రయాణికులను బయటకు తీసి ఆసుపత్రికి తరలించాయన్నారు. ఈ ప్రమాదంలో గాయపడ్డవారిలో ఆరుగురు ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు.

# గెహ్లాట్‌పై కేంద్రమంత్రి పరువు నష్టం దావా

**న్యూఢిల్లీ,జులై 6:** కేంద్రమంత్రి గజేంద్రసింగ్‌షెకాతవ్ దాఖలుచేసిన పరువునష్టం దావాకు సంబంధించి రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్‌కు సమన్లు జారీ అయ్యాయి. ఈ పిటిషన్‌పై విచారణజరిపిన ఢిల్లీకోర్టు ఆగస్టు



7వ తేదీ గహ్లోత్ న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. రాజస్థాన్‌లో నాలుగేళ్ల కిందట భారీ కుంభకోణం వెలుగుచూసింది. సంజీవని క్రెడిట్ కోఆపరేటివ్‌సొసైటీ, ఫోర్జరీచేసిన అకౌంట్‌షీట్లు, పేమెంట్‌రికార్డులు, వార్షిక లావాదేవీలనుచూపించి దాదాపు లక్షన్న మంది ఇన్వెస్టర్లను మోసగించింది. 900 కోట్లమేర కుంభకోణానికి పాల్పడింది. దీనిపై రాజస్థాన్ పోలీసులు 2019లో కేసునమోదుచేసి ఆ సొసైటీ వ్యవస్థాపకుడు విక్రమ్‌సింగ్‌ను అరెస్టుచేసారు. ఈ సంఘటన అప్పట్లో రాజకీయ దుమారం రేపింది. అయితే ఈఏడాది ఫిబ్రవరిలో సంజీవని కుంభకోణం బాధితులను పరామర్శించిన ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ కేంద్రమంత్రి గజేంద్రసింగ్‌షెకావత్‌పై తీవ్ర ఆరోఫణలుచేసారు. ఈ కుంభకోణంలో షెకావత్ ఆయన కుటుంబసభ్యుల పాత్ర ఉందని ఆరోపించారు. ప్రజల సొమ్మును వారుదోచుకున్నారని దుయ్య బట్టారు. దీనితో ఈ ఏడాదిమార్చిలో కేంద్ర మంత్రి షెకావత్ ఢిల్లీకోర్టులో పరువునష్టం దావావేసారు.

రాజకీయంగా తన పరువుప్రతిష్టలకు భంగం కలిగించేందుకే గెహ్లోత్‌ఇలాంటి నిరాధార ఆరోపణలుచేసారని మండిపడ్డారు. ఈ పిటిషన్‌పై కోర్టునేడు విచారణజరిపి గహ్లోత్‌కు సమన్లుజారీచేసింది.

# ఐస్లాండ్‌రాజధానిలో 1600 భూప్రకంపనలు!

**రేక్‌జావిక్(ఐస్‌ల్యాండ్), జులై 6:** ఐస్లాండ్ రాజధాని రేక్జావిక్‌నగరంలో 1600 సార్లు భూమి కంపించిందని, ఈప్రకంపనలు సత్వరమే అగ్నిపర్వతం బద్దలయి లావా వెలువడుతుందన్న సంకేతాలిస్తున్నట్లు ఆదేశ వాతావరణశాఖ ప్రకటించింది. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఫగ్రదాల్‌షజాల్ పర్వత శ్రేణుల్లో ముందు భూమి కంపించిందని తెలిపారు. ఈ పర్వతశ్రేణుల్లో అత్యున్నత శిఖరం వద్ద అగ్నిపర్వ లావా వ్యవస్థలున్నాయని మరో రెండుసార్లు ప్రకంపనలు సంభవించినట్లు వాతావరణశాఖ ప్రకించింది. గడచిన ఏడాదిలోనే రెండుసార్లు భూమి కంపించిందని, దీన్నిబట్టిచూస్తే రానున్న కాలంలో రేక్‌జాన్ ప్రాదేశిక ప్రాంతంలో ఐస్‌ల్యాండ్ దక్షిణ ప్రాంతంలో ఈ ప్రకంపనలుమరింతగా ఉంటాయని హెచ్చరించింది. రాజధాని ప్రాంతంలోనే సుమారు 1600 భూకంపాలు సంభవించే ఆస్కారం ఉందని ఈప్రాంతంలోనే అతిపెద్ద భూప్రకంపనల ప్రమాదం కూడా ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. రిక్టర్‌స్కేలుపై నాలుగు డిగ్రీల అయస్కాంత ప్రభావంతో ఉన్నందున తేలికపాటి భూకంపాలుగానే ధృవీకరించారు. అయితే ముందస్తు హెచ్చరికల నిమిత్తం రాజధాని ప్రస్తుతం ఉన్న ఆకుపచ్చ సంకేతాలను ఆరెంజ్ రంగు హెచ్చరికలకు మార్చింది. ఐస్‌ల్యాండ్‌ప్రాంతం యూరోప్ ఖండంలోనే అతిపెద్ద అగ్నిపర్వతశ్రేణులున్న ప్రాంతం. ఉత్తర అట్లాంటిక్ ఐస్లాండ్ సరిహద్దులు, ఆర్కిటిక్ వలయం, అట్లాంటిక్ మధ్య ప్రాంతాల్లో యూరేసియన్; ఉత్తర అమెరికా టెక్టానిక్‌ప్లేట్లను వేరుచేస్తూ బీటలు వెలువడినట్లు వాతావరణశాఖ, భూకంపాల సర్వే విభాగంప్రకటించింది. గతంలో 2021, 2022 సంవత్సరాల్లో అగ్నిపర్వతం బ్రద్దలయి 40 కిలోమీటర్లమేర లావాప్రవహించిందని, రాజధాని రేక్‌జావిక్‌ప్రాంతంనుంచి సుదూర ప్రాంతం వరకూ ఈ లావా ఎగజిమ్మిందని సీస్మాలజీ విభాగం హెచ్చరించింది.



# అసెంబ్లీ ఎన్నికల కోసం రాజస్థాన్‌నేతలతో ఖర్గేభేటీ



**న్యూఢిల్లీ,జులై 6:** రాజస్థాన్‌శాసనసభ ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధం అవుతోంది. మరోసారి విజయం సాధించడంకోసం వ్యూహరచనకోసం రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో ఆ పార్టీ అగ్రనేతలు గురువారం సమావేశం అయ్యారు. ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్, యువనేత సచిన్ పైలట్‌ల మధ్య సయోధ్యకుదిర్చేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్‌గాంధీ, ఎఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్, రాజస్థాన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి సుఖ్‌జిందర్ సింగ్ రణధవా, రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ గోవిండ్‌సింగ్ దోత్సారా, సచిన్‌పైలట్ మరికొందరు సీనియర్‌నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. శాసనసభ ఎన్నికలు జరిగే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, మిజోరామ్ రాష్ట్రాల కాంగ్రెస్ నేతలతో ఎఐసిసి అద్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే వరుసగా సమావేశం అవుతున్నారు. ఎన్నికల్లో గెలుపుకోసం వ్యూహఅచనపై చర్చిస్తున్నారు. సచిన్‌పైలట్ చాలాకాలంనుంచి అశోక్‌గెహ్లోత్‌ప్రభుత్వంపై విమర్శలుచేస్తున్న సంగతి తెలిసిందే.



# శరద్‌పవార్ సమావేశానికి చట్టబద్ధత లేదన్న అజిత్ కూటమి

## ఎన్నికల సంఘం నిర్ణయమే వివాదానికి పరిష్కారం

**ముంబయి,జులై 6:** ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి ఎలాంటి హేతుబద్ధత లేదని రెబెల్‌నేత అజిత్‌పవార్‌ప్రకటించారు. అయితే ఢిల్లీలోనిర్వహించిన భేటీలో శరద్‌పవార్ ప్రఫుల్‌పటేల్, సునీల్ తత్కారే, మరో తొమ్మిది మంది ఎమ్మెల్యేలను బహిష్కరించినట్లు శరద్‌పవార్‌ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని 27 యూనిట్లు కూడా శరద్‌పవార్‌తోనే ఉన్నాయని, అన్ని యూనిట్లు శరద్‌పవార్‌కు మద్దతుగా నిలిచాయని, మహారాష్ట్ర యూనిట్‌కూడా పవార్‌కే మద్దతునిచ్చిందని భేటీ తర్వాత ఎన్సీపీ నేతలుప్రకటించారు. ఇపుడు నిజమైన ఎన్సీపీ ఎవరిది అన్న అంశంపైనే వాడివేడి చర్చలుజరుగుతున్నాయి. ఎన్నికల సంఘానికి అజిత్‌పవార్ లేఖరాస్తూ గుర్తు, పేరు వంటివి తమకే కేటాయించాలని అభ్యర్థించారు. ఇపుడు ఎన్నికల సంఘం పరిధిలో ఉందని, ఏ ఒక్కరూ కూడా నేషనల్ ఎగ్జిక్యూటివ్,నేషనల్ వర్కింగ్ కమిటీ, నేషనల్ ఆఫీస్ బేరర్స్, రాష్ట్రపార్టీ అధ్యక్షులను పిలిచి సమావేశం నిర్వహించే అధికారాలు ఉండవని, ఎన్నికల సంఘం ఈ వివాదం పరిష్కరించేంద వరకూ యధాతథ స్థితి కొన సాగుతుందని అజిత్‌పవార్ వర్గం వాదిస్తోంది. దీనితో భవిష్యత్తు కార్యాచరణపై శరద్ పవార్ అటు న్యాయ పరంగాను, ఇటు పార్టీ సీనియర్ల అభిప్రాయాలను తీసుకుంటున్నారు. మరోవైపు రెబెల్‌వర్గం నేతలు కూడా ఢిల్లీలోనే మకాంవేసారు. అయితే పార్టీ ఆఫీస్‌కు దూరంగా ఉన్నారు. ఇక ఢిల్లీలో 83 ఏళ్ల శరద్‌పవార్‌కు మద్దతుగా అనేక పోస్టర్లు వెలిసాయి. అజిత్‌వర్గం ఎన్సీపీ అధినేతగా గతనెల 30వ తేదీనే తాము అజిత్‌పవార్‌ను ఎన్నుకునామని, అధికార కూటమిలోకి చేరేముందే తాము ఈ ఎన్నిక నిర్వహించినట్లు ఎన్నికల సంఘానికి కూడా తెలిజయేశామని చెపుతున్నారు. అలాగే 40 మందిపార్టీనాయకులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అఫిడవిట్లుకూడా అందచేసినట్లు చెపుతున్నారు. ఈ ఆధారాలతోనే అజిత్‌పవార్ డిప్యూటిసిఎంగా పదవీ ప్రమాణంచేసారు. అంతేకాకుండా ఎన్నికల సంఘానికి పార్టీగుర్తు,పేరు,జెండా తమకే కేటాయించాలని డిమాండ్‌చేసారు. 53 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేల్లో 36 మంది ఎమ్మెల్యేల మద్దతు ఆయనకు అవసరం అవుతుంది. మొత్తం 32 మంది ఎమ్మెల్యేల మద్దతు అజిత్‌కు ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా కూడా ఒక ముంబయి హోటల్‌లోనే భేటీ అయ్యారు. వారిని అక్కడే ఉంచారు. కొందరు అజిత్‌వర్గంలోని ఎమ్మెల్యేలు కూడా మనసు మార్చుకున్నట్లుప్రకటించినా వారి అఫిడవిట్లు అప్పటికే ఎన్నికల సంఘానికి వెళ్లాయి. రెండు ఎన్సీపీ వర్గాలుకూడా వేరువేరు సమావేశాలునిర్వహించడంతో ఇపుడు మహారాజకీయాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి. 14 మంది ఎమ్మెల్యేలుశరద్‌పవార్ సమా వేశానికి హాజరయితే మెజార్టీ ఎమ్మెల్యేలు రెబెల్ సమావేశానికి వెళ్లారు. అంతేకాకుండా అజిత్‌పవార్ తనకు సిఎం కావాలన్న లక్ష్యం ఉందని, వృద్ధనేతగా మీరు ఇక విశ్రాంతి తీసుకోవాలంటూ హితోక్తులు విసిరారు. ఇపుడు అజిత్‌పవార్ వర్గం ఎమ్మెల్యేలు సీఎం ఏక్‌నాథ్‌షిండే కూటమి ప్రభుత్వంతో చేరడంతో షిండే వర్గం ఎమ్మెల్యేల్లో మంత్రివర్గ ఆశావహులకు నీళ్లుచల్లినట్లయింది. అజిత్‌తోపాటే తొమ్మిది మందికి కేబినెట్‌పదవులు దక్కడంతో మంత్రిపదవులపై ఆశలుపెట్టుకున్నషిండేవర్గం శివసేన ఎమ్మెల్యేల ఆశలపై నీళ్ల చల్లినట్లయింది. దీనితో షిండే అన్ని అపాయింట్ మెంట్లను రద్దుచేసుకుని తన నివాసంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. షిండేవర్గం ఎమ్మెల్యేలు ఈ కూటమిని వ్యతిరేకిస్తున్నట్లు తేలింది. సేనా వ్యవస్థాపకుడు బాలాసాహెబ్‌థాకరే ఎప్పుడూ ఎన్సీపీతో కలవలేదని గుర్తుచేస్తూ వారు అభ్యంతరాలుపెడుతున్నారు.

# షిండే రాజీనామా యోచన లేనేలేదు

## శివసేన నేత ఉదయ్‌సావంత్

**ముంబయి, జులై6:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రాజీనమా చేసే ఆలోచన చేయడం లేదని, తమ కూటమిలో అజిత్ పవార్ వర్గం ఎన్సీపి చేరడంతో తమ పార్టీలో ఎలాంటి గందరగోళం లేదని శివసేన తెలిపింది. షిండే రాజీనామా చేస్తారంటూ వస్తున్న వార్తలను శివసేన నేత ఉదయ్ సావంత్ కొట్టిపారేశారు. తాము రాజీనామా లేఖలు వచ్చేవాళ్లం కాదని, తీసుకునేవాళ్లమన్నారు. ముంబైలో ఆయన మీడియాతో మాట్లాడుతూ షిండే



ప్రతి ఒక్కర్ని కలుపుకుని వెళతారని చివరి వరకు ఓపిక పట్టడమే ఆయన నాయకత్వ లక్షణమన్నారు. ముఖ్యమంత్రి షిండే తన అధికారిక కార్యక్రమాలు అన్నింటినీ రద్దు చేసుకుని ఎమ్మెల్యేలు, ఎంపిలతో తన నివాసంలో భేటీ అయ్యారు. అజిత్ పవార్ వర్గం ఎన్సీపి అధికార కూటమిలో చేరడంశివసేనకు నచ్చలేదని, అందుకే సిఎం పదవికి ఆయన రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారని ప్రచారం సాగింది. దీనిపై చర్చించేందుకే నిన్న సమావేశమైనట్లుగా వార్తలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఉదయ్ సావంత్ అలాంటిదేమీ లేదన్నారు. నిన్న ఎమ్మెల్యేలు అందరూ ఏక్‌నాథ్ షిండేకు మద్దతు పలికారని, రాజీనామా అనే ప్రచారం షిండే ప్రతిష్టకు మసకబార్చేందుకు అన్నారు. ఎన్సీపీతో వెళ్లకూడదని ఓ ఎమ్మెల్యే చెప్పినట్లుగా వార్తలు వస్తున్నాయని, అలాంటిదేమీ లేదన్నారు. ప్రస్తుతానికి తమ ప్రభుత్వానికి 200 మంది ఎమ్మెల్యేలతో సంపూర్ణ మెజార్టి ఉందన్నారు. ఇప్పుడు అజిత్ పవార్ తమతో కలవడం అంటే శివసేన, కాంగ్రెస్, ఎన్సీపి కూటమి సరిగ్గా లేదనే అర్థం చేసుకోవచ్చని చెప్పారు.




# ప్రిగోజిన్ స్థావరాల నుంచి బంగారం స్వాధీనం!

**మాస్కో, జులై6:** కిరాయి సైన్యం వాగ్నర్ గ్రూప్ అధిపతి ప్రిగోజిన్ కార్యాలయం, ఇంటటిపై రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్‌లో దాడులు జరిగాయి. దాడులు నిర్వహించిన వివిధ ప్రాంగణాల నుంచి భారీగా బంగారం, నగదు, విగ్గులు, ఆయుధాలు, పాస్‌పోర్టులు, ఓ స్లెడ్జి హ్యామర్‌ను స్వాధీనం చేసుకొన్నట్లు క్రెమ్లిన్ అనుకూల మీడియా సంస్థ ఇజ్వెస్టియా పేర్కొందది. ఈ మేరకు ఓ భవనంలోని ఫొటోలు, వీడియోలను పబ్లిష్ చేసిందది. ఈ నెల 5వ తేదీన ఈ దాడులు జరిగినట్లు వెల్లడించింది. ప్రిగోజిన్ బెలారస్‌లో లేదని వెల్లడించిన సమయంలో ఈ కథనాలు వెలువడటం గమనార్హం. అతడు సెయింట్ పీటర్స్‌బర్గ్ లేదా మాస్కోలో ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అత్యంత విలాసవంతమైన ఇంట్లో ప్రిగోజిన్ ఉంటున్నట్లు ఫొటోలను చూస్తే తెలుస్తుంది. మార్బుల్‌తో నిర్మించిన ఇంటిలో అత్యంత ఖరీదైన పియానో, స్పా, ప్రైవేట్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్, కీలకమైన చర్చల్లో వాడటానికి అని రాసి ఉన్న భారీ సుత్తి బిలియర్డ్స్ రూమ్, ప్రైవేట్ ప్రార్థనామందిరం వంటివి ఉన్నాయి. దీంతోపాటు భారీగా పతకాలతో అలంకరించచిన సైనిక యూనిఫామ్, పెద్ద మొత్తంలో నగదు కూడా ఉన్నట్లు ఎఫ్ఎస్‌బి పేర్కొంది. మరోవైపు వాగ్నర్ దళాలు ఇప్పటికీ ఉక్రెయిన్ సరిహద్దుల్లో పోరాటం చేస్తున్నాయి. వీటిల్లో చాలా భాగం రష్యా దళాల్లో విలీనం చేశారు. వాగ్నర్ తిరుగుబాటు విరమణ సమయంలో జరిగిన ఒప్పందం ప్రకారం ఈ సేనలు రష్యా సైన్యంతో ఒప్పందంపై సంతకాలు చేశాయి.

# హిందూ దేశం కోసమే ఉమ్మడి పౌరస్మృతి

## మూర్ఖపు ఆలోచనగా అభివర్ణించిన అమర్త్యసేన్

**న్యూఢిల్లీ, జులై 6:** దేశవ్యాప్తంగా ఉమ్మడి పౌరస్మృతి అమలు కోసం జరుగుతున్న ప్రయత్నాలపై నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ గురువారం మండిపడ్డారు. కోల్‌కతాలోని విశ్వభారతి విశ్వవిద్యాలయంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో అమర్త్యసేన్ కామన్ సివిల్ కోడ్ అమలు కోసం కేంద్రం చేస్తున్న ప్రయత్నాల్ని తీవ్రంగా తప్పుబట్టారు. హిందూ దేశం ఆలోచనలో భాగంగానే కేంద్రం సివిల్ కోడ్ తేవాలనుకుంటోందని, ఇదో తెలివి తక్కువ ఆలోచన అని సేన్ విమర్శించారు. యూనిఫాం సివిల్ కోడ్‌ని అమలు చేసే ప్రయత్నాలను నోబెల్‌గ్రహీత అమర్త్యసేన్ తప్పుబట్టారు. ఇలాంటి ప్రయత్నాల వల్ల ఎవరికి లాభం అని ప్రశ్నించారు. ఈ కసరత్తు కచ్చితంగా హిందూ రాష్ట్ర ఆలోచనతో ముడిపడి ఉందని, తెలివి తక్కువ ఆలోచన కూడా అని అన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ అమలులో ఇక జాప్యం జరగకూడదని కేంద్రం చెబుతున్నట్లుగా గురువారం పేపర్లలో చూశానన్నారు. ఇంత తెలివితక్కువ ఆలోచన ఎక్కడి నుంచి వచ్చిందని సేన్ ప్రశ్నించారు. తాము వేలాది సంవత్సరాలుగా సివిల్ కోడ్ లేకుండానే ఉన్నామని, భవిష్యత్తులో కూడా అది లేకుండా బతకగలమని అమర్త్యసేన్ తెలిపారు. దేశం పురోగమించే ఏకైక మార్గం' హిందూ రాష్ట్రం' కాదని, ఈ ప్రశ్నలను విశాల దృక్పథంతో చూడాలని ప్రొఫెసర్ సేన్ అన్నారు. కచ్చితంగా హిందూమతాన్ని దుర్వినియగం చేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేసే



ప్రయత్నాలు ప్రజల మధ్య చాలా వ్యత్యాసాలతో ఉన్న సంక్లిష్టమైన సమస్యను బహిరంగంగా సరళీకృతం చేయడమేనని ఆయన అన్నారు. మైనారిటీ హక్కులపై భారతదేశాన్ని విడదీయవచ్చంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా చేసిన వ్యాఖ్యల్ని గుర్తుచేస్తూ, దేశంలో కుల, మత, లింగ బేధాలు ఉన్నాయని, అవి అన్నింటికీ దారితీయగలవని అమర్త్యసేన్ తెలిపారు. ఒబామా వ్యాఖ్యలు తనకు సంతోషం కలిగించాయన్నారు. కానీ మనలో చాలా మంది వాటిని తప్పుబట్టారని సేన్ గుర్తుచేశారు. మరోవైపు విశ్వభారతి యూనివర్సిటీ విద్యార్థుల బృందాన్ని తన ఇల్లు 'ప్రతిచి'లో కలుసుకున్న సేన్, తన పూర్వీకుల ఆస్తి నుంచి తనను గెంటేయడానికి ప్రయత్నిస్తున్న విశ్వభారతి యూనివర్సిటీ యాజమాన్యం తీరును ప్రశ్నించారు. ఇంత మంది తమ వైఖరిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో యూనివర్సిటీ అధికారులు తమను తాము ప్రశ్నించుకోవాలన్నారు.

# దక్షిణాది ప్రపంచ శాంతి సుస్థిరతకు కట్టుబడి ఉన్న భారత్

## ఐఎన్ఎస్ త్రిసూల్ డెక్‌రిసెప్షన్ వేడుకలో విదేశాంగమంత్రి జైశంకర్

**జాంజిబార్‌సిటీ,జూన్ 6:** టాంజానియాలో పర్యటిస్తున్న యుద్ధనౌక ఐఎన్ఎస్ త్రిశూల్ జాంజిబార్ రాకసందర్భంగా నిర్వహించిన డెక్‌రిసెప్షన్‌లో భారత విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్‌పాల్గొన్నారు. ఐఎన్ఎస్ త్రిశూల్ ఈ ప్రాంతంలో మొహరించడం ఎంతో అవసరమని, ఈ ప్రాంతంలోని వ్యవస్థలకు పూర్తిభద్రత కల్పించేందుకు భారత్ ఉన్న చిత్తశుద్ధి అంకితభావాలకు నిదర్శనమే ఐఎన్ఎస్ త్రిశూల్ జాంజిబార్‌లో మొహరింపు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాంజిబార్ అధ్యక్షుడు హుస్సేన్ ఆలీ ఎంవిన్యీకూడా పాల్గొన్నారు. భారత్ యుద్ధవాహిక నౌక ఇక్కడ మొహరించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. సాగర్‌ప్రణాళిక కింద గ్లోబల్‌సౌత్ కార్యాచరణలోభాగంగానే ఐఎన్ఎస్ త్రిశూల్ టాంజానియా, జాంజిబార్ ప్రాంతాల్లో పర్యటిస్తోందనిఅన్నారు. అదేవిధంగా జాంజిబార్‌లో ఐఐటి మద్రాస్ క్యాంపస్ ఏర్పాటుకు జరిగిన ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలుచేసాయి. భారత్‌కు పశ్చిమతీరప్రాంతం, ఆఫ్రికా తూర్పు తీరంతో ఉన్న సంబంధాలకు గొప్పవారధిగా నిలుస్తుందన్నారు. జైశంకర్ మాట్లాడుతూ జి20 భారత్‌ప్రాధాన్యతలను కూడా ఏకరువుపెట్టారు. అభివృద్ధిచెందుతున్న దేశాల అవసరాలు ప్రత్యేకించి ఆఫ్రికా ప్రాంత దేశాల అభివృద్ధి కీలక అజెండాగా ఉంచినట్లు తెలిపారు. టాంజానియా రాజధాని దారేసలామ్‌ను కూడా సందర్శించారు.

టాం జానియా విదేశాంగ మంత్రితో సమావేశం అయి ఉన్నతస్థాయి చర్చలు నిర్వహించనున్నట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. టాంజానియాతో పదవ జాయింట్‌కమిషన్ సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి.



# విషవాయువు లీక్: 16మంది మృతి మరో పది మంది పరిస్థితి విషమం

**జోహాన్స్‌బర్గ్,జులై 6:** దక్షిణాఫ్రికా రాజధాని జోహాన్స్ బర్గ్ మురికివాడల్లో ప్రమాదకర విషవాయువు వెలువడటంతో 16 మంది చనిపోయారు. వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ముందురోజు రాత్రి ఈ ప్రమాదం సంభవించిందని, అక్రమ మైనింగ్ కార్యకలాపాలవల్లనే ఈ ప్రమాదంజరిగిందని స్థానికులు చెపుతున్నారు. ఏంజెల్లో ఇన్‌ఫార్మల్ సెటిల్‌మెంట్ ప్రాంతంలో ఈ ప్రమాదం సంభవించింది. జోహాన్స్ బర్గ్‌కు తూర్పు వైపున ఉన్న బోక్స్ బర్గ్ జిల్లాలో ఈగనులున్నాయి. ఇప్పటివరకూ 16 మంది అక్కడికక్కడే చనిపోయినట్లు తేలిందని, మరికొందరిని ఆసుపత్రికి తరలించామని, వారిపరిస్థితి విషమంగా ఉన్నట్లు మెడికల్ సేవల ప్రతినిధి విలియమ్ ఎంట్లాడి ప్రమాద ప్రాంతంలో తెలిపారు. ఆసుపత్రిలో నలుగురి పరిస్థితి విషమిస్తే మరో 11 మందికి ఇప్పటికీ సీరియస్‌గానే ఉన్నట్లు తేలిందన్నారు. చనిపోయిన వారిలో ఐదుగురు మహిళలు, ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు.



అత్యవసర సర్వీసులకు రాత్రి ఎనిమిది గంటలప్రాంతంలో గ్యాస్‌పేలుడు జరిగిందని సమాచారం వచ్చిం దని, వెంటనే ఆప్రాంతానికి వెళ్లామని అధి కారులు తెలిపారు. ఒక సిలిండర్‌నుంచి గ్యాస్ లీక్ అవుతున్నదని, ఈ గ్యాస్ విషపూరితమైనదని ఎంట్లాడి వెల్లడించారు. ఈగ్యాస్‌ను అక్రమ మైనింగ్‌కోసం వినియోగిస్తారని ఆయన తెలిపారు. దక్షిణాఫ్రికాలో నిరుద్యోగిత 32శాతం కాగా వేలాది అక్రమ మైనర్లు వీరికి ఉపాధినిస్తారు. వీరిని జమజమాస్‌గా పిలుస్తుంటారు. రిజిస్టరు కాని వేలాదిమంది అక్రమ గనుల యజమానులు కూడా బంగారం కోసం కష్టమైన వాతావరణంలో కూడా తవ్వకాలు జరుపు తుంటారు. 1880నుంచి కూడా జోహాన్స్ బర్గ్‌పరిసర ప్రాంతాల్లో గనులనుంచి తవ్వితీసిన మట్టిగుట్టలు పర్వతాల్లా కనిపిస్తుంటాయి.

బోక్స్ బర్గ్ జిల్లా ఒక మధ్యతరగతి సబర్బన్‌గా ఉంటుంది. గత ఏడాది క్రిస్మస్ సందర్భంగా జరిగిన తవ్వకాల్లోనే 41 మంది చనిపోయారు. ఎల్పీజీని తీసుకు వెళుతున్న ట్రక్ ఒక వంతెన కింద చిక్కుకుని పోయి లీక్ అయి పేలి పోవడంతో అతిపెద్ద ప్రమాదం సంభవించింది.

# జగన్ ప్రభుత్వం మోసాల మయం

## – చార్జిషీట్‌లో పేరు తప్పించుకునేందుకే ఢిల్లీ పయనం
## – సతీమణి భారతీరెడ్డి పేరు తప్పించేందుకు ఢిల్లీకి వెళ్లిన జగన్
## – యువగళం పాదయాత్రలో నారాలోకేష్

**బుచ్చి(నెల్లూరు), జులై 6 ప్రభాతవార్త:** జగన్‌మోహన్‌రెడ్డికి బటన్‌కి కరెంట్‌లేకుండా పోయిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవ చేశారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెంలో పాదయాత్రలో భాగంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 1982 లో తెలుగుదేశం పార్టీ పెట్టిన తరువాత మొట్టమొదట పార్టీలో చేరిన వ్యక్తి బెజవాడ పాపిరెడ్డి అని బుచ్చిరెడ్డిపాళెం ఎంతో చరిత్ర గలిగిన గ్రామం అని అన్నారు. సైకో జగన్ కటింగ్‌మాస్టార్, పిటింగ్ మాష్టార్ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 7 సార్లు కరెంటు చార్జిలు పెంచాడు. 4 సార్లు బస్సు చార్జిలు పెంచాడు. జగన్‌బ్రాండ్ పేరుతో కోట్లకుకోట్లు దోచుకున్నాడని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరికి అమ్మఒడి వేస్తానని చెప్పి నేడు ఒక్కరికే వేస్తున్నాడు. అందులో కూడా 2 వేలు కోత జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిదే ఒకటి చేసిది ఒకటి అని ఆయన విమర్శించారు. తల్లికి వందనం కింద ఎంత మంది బిడ్డలు ఉంటే అందరికి 15 వేల వంతున టిడిపి ప్రభుత్వం రాగానే ఇస్తుందని అన్నారు. బిసిలపైన దొంగ కేసులు పెట్టిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. బిసిల యువకుడు అమరనాద్‌ని దారుణంగా చంపారు. డాక్టర్ సుధాకర్‌ని దారుణంగా చంపారు. తాడిపత్రి సిఐ ఆనందరావు ఉరివేసుకునే విధంగా చేశారని, వైకాపా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి జెసి అనుచరులపైన కేసులు పెట్టనందుకు ఒత్తిడి తేస్తే ఒత్తిడి తట్టుకోలేక ఉరివేసుకొని మృతి చెందాడని అన్నారు. దళితులంటే జగన్‌కి చిన్నచూపు, సిఐ ఆనందరావుని ఆదుకునే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు తెలిపారు. వైసిపి హయాంతో ఎంతో మందిని దారుణంగా హత్య చేశారు. 2014లో బిజెపితో టిడిపి పొత్తుపెట్టుకున్నప్పుడు మైనార్టీలపైన ఏనాడైనా దౌర్జన్యాలకు దిగిందా అని ప్రశ్నించారు. 2019లో నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి గెలిపిస్తే ఏమైనా అభివృద్ధి జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ముద్దుగా ఒక పేరు పెట్టానని ఆపేరే నల్లత్రాచు అని అన్నారు. ల్యాండ్‌మాఫియా, ఇసుకమాఫియా, వైన్ మాఫియా, గంజాయి, క్రికెట్ బెట్టింగ్ అన్ని దోచుకోవడంలో దిట్ట అని ఆయన విమర్శించారు. నియోజకవర్గంలో ఇసుక మాఫీయాతో కోట్లు దోచుకున్నాడని విమర్శించారు. గోవా, పాండిచ్చేరి నుండి మద్యం తెప్పించి అనీల్ అనే వ్యక్తి చేత అమ్మిస్తున్నాడని ఆరోపించారు. కనిగిరి రిజర్వాయర్‌ని దోచుకున్నాడు, టీచర్‌పోస్టులు అమ్ముకున్నాడు, మలిదేవి డ్రైన్‌లో 25 శాతం నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వాటా అని అన్నారు. రియల్‌ఎస్టేట్ మాఫియా ద్వారా వందల కోట్లు దోచుకున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాలలో 15 వందల కోట్లు దోచేసేడు, వంద కోట్ల రూపాయాలతో కోవూరు షుగర్ ఫ్యాక్టరీని కొట్టేసేందుకు ప్రయత్నిస్తున్నాడని తీవ్రంగా విమర్శించారు. నీరు –చెట్టు కింద వాగులు వంకలు అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని చెప్పారు.

తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని అన్నారు. కోవూరు నియోజకవర్గం ప్రజలు పాలిచ్చే ఆవును వదలివేసి తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని అన్నారు. టిడిపి ప్రభుత్వం రాగానే కనిగిరి రిజర్వాయర్ అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. అలాగే జొన్నవాడ కామాక్షితాయి దేవస్థానం అభివృద్ధి చేస్తామని తెలిపారు. చేనేత కార్మికులను ఆదుకుంటాం, చేనేత కార్మికులకు సొంత మగ్గాలు ఉంటే 2 వందల యూనిట్లు ఫ్రీగా ఇస్తాం అని చెప్పారు. ఆక్వారైతుకు పవర్ సబ్సిడి ఇస్తాం, చంద్రన్న భీమా, అన్నాక్యాంటిన్, అన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి రక్తం ఉందని



చెప్పుకేనే ప్రసన్న వారి తండ్రిలాగా రాజకీయం చేశాడా అని ఆయన ప్రశ్నించారు. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి గొప్ప నాయకుడని ప్రశంసించారు. టిడిపికి 10కి పదిసీట్లు ఇవ్వండి అభివృద్ధి చేస్తామని అన్నారు. టిడిపి ప్రభుత్వం వస్తే వైసిపి ఎమ్మెల్యే తిన్న డబ్బుని కక్కిస్తామని అన్నారు. వేదింపులకు గురి చేసిన అధికారులందరి పేర్లు ఎర్ర బుక్కులో రాసుకున్నాని హెచ్చరించారు. జ్యూడిషియల్ విచారణ చేస్తామని అన్నారు. కేసులకు భయపడమని, తగ్గేదేలేదని చెప్పి ప్రజలలో జ్యోష్ పెంచారు. 2024లో కోవూరు నియోజకవర్గంలో టిడిపిని అఖండ మోజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కోవూరు నియోజవకర గ్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి మాట్లాడుతు 4 వందల రోజులు 4 వందల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తు ప్రజలలో జోష్ నింపుతున్న నాయకుడు నారా లోకేష్‌బాబు అని ఆయన ప్రశంసించారు. నాలుగు సంవత్సరాలు కోవూరు నియోజకవర్గంలో ప్రజలు అన్ని విధాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పాదయాత్రకు ప్రజల వద్ద నుండి విశేష స్పందన లబిస్తుందని అన్నారు.

# పేదలకు భూమి పంపిణీకి ఏర్పాట్లు : ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త** సుదీర్ఘకాలం తర్వాత రాష్ట్రంలో నిరుపేతలకు జగన్ ప్రభుత్వం వ్యవసాయ భూములను పంపిణీ చేయనుందని వైఎస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ విజయసాయిరెడ్డి చెప్పారు. సోషల్ మీడియా వేదికగా ఆయన పలు అంశాలపై గురువారం స్పందించారు. 23 జిల్లాల్లో 54 ఎకరాలను అర్హులైన పేదలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలిపారు. ఇందుకోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలో అర్హులైన సుమారు 47వేల మంది లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేసిందని చెప్పారు. రాష్ట్రంలో మరో మూడు వైద్య కళాశాలలు కొత్తగా ప్రారంభించం కానున్నాయని విజయసాయిరెడ్డి చెప్పారు. అందులో భాగంగా ప్రభుత్వం 2,118 పోస్టులను మంజూరు చేసిందని ఈమేరకు వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు కూడా జారీ చేసిన అని తెలిపారు. పిల్లలు ఎత్తు తగ్గుతున్నారు. బ్రిటన్‌లో జరిపిన ఒక అధ్యయనం నుంచి షాకింగ్ ఫలితాలు వెలువడ్డాయిని దీనినుంచి ప్రతి ఒక్కరూ చాలా విషయాలు తెలుసుకున్నారు. బ్రిటన్‌లో ఐదేళ్లలోపు పిల్లల సగటు ఎత్తు తగ్గినట్లు బ్రిటన్‌లోని థింక్ ట్యాంక్ ఫుడ్ ఫౌండేషన్ అధ్యయనంలో తేలిందన్నారు. 1285 నాటి 200 దేశాల హైట్ ర్యాంకింగ్‌లో ఈ వయస్సులో ఉన్న బ్రిటిష్ పిల్లలు 89వ స్థానంలో ఉన్నారని చెప్పారు. ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పు వల పిల్లల సగటు ఎత్తు తగ్గిపోయి దుష్ప్రభావాలకు జంక్‌ఫుడ్ ప్రధాన కారణమని ఈ దేశ నిపుణులు చెబుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# కట్టుకున్న భార్యను కడతేర్చి ఆత్మహత్యాయత్నం చేసుకున్న భర్త

**వెంకటాచలం(నెల్లూరు), జూలై06 ప్రభాతవార్త:** కట్టుకున్న భార్యను అతి కిరాతకంగా కత్తితో పొడిచి హత్య చేసి తాను కత్తితో పొడుచుకోని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండల పరిధిలోని చెముడుగుంట పంచాయితీలో చోటు చేసుకోంది. పోలీసుల కధనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. కుంకమపూడి గ్రామానికి చెందిన తాటిపర్తి శ్రీనివాసులుకు ముత్తుకూరు మండలం లింగాయపాళెం గ్రామానికి చెందిన మనెమ్మతో వివాహం జరిగింది. వారిద్దరికి ఇద్దరు సంతానం. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య వివాదాలు చోటుచేసుకోవడంతో శ్రీనివాసులు నిత్యం మద్యం సేవించి భార్యపై దాడి చేసేవాడు. దీంతో మణెమ్మ తన పుట్టింటికి వెళ్లి తల్లిదండ్రుల వద్ద ఉండేది. కుటుంసభ్యులు, గ్రామస్తులు, ఇద్దరి మధ్య సర్దుబాటు చేసి కాపురానికి పంపినా శ్రీనివాసులులో ఎలాంటి మార్పు కనిపించలేదు. భార్యను నిత్యం వేదించి పుట్టిన బిడ్డలు తనకు పుట్టలేదంటూ అననుమానిస్తూ శారీరకంగా వేదించేవాడు. దీంతో రెండున్నర సంవత్సరాలు శ్రీనివాసులు భార్యను ఇంటినుండి తరిమివేయగా ఆమె నెల్లూరు గాంధీనగర్‌లో వున్న తల్లితండ్రుల వద్ద పిల్లలతో ఉంటుంది. వారం రోజుల నుండి చంపేస్తానంటూ ఇంటికి వెళ్లి బెదిరించేవాడు. బుధవారం మణెమ్మ కుంకమపూడిలో చీటి డబ్బులు కట్టేందుకు రాగా దీంతో విషయం తెలుసుకున్న భర్త శ్రీనివాసులు ముందస్తు ప్రణాళికతో ముందుగా కత్తిని సిద్దం చేసుకున్నాడు. మనం కాపురం చేసు కుందామంటూ మణెమ్మకు మాయమాటలు చెప్పి నమ్మించి సుమారు రాత్రి 10 గంటల సమయంలో జామాయిల్ చెట్టువద్దకు తీసుకువచ్చి తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణా రహితంగా గొంతు, మెడ, రెండు భుజాలు, కుడిచేయి కిందభాగంలో అతి దారుణంగా కత్తితో పొడిచి హత్య చేశాడు. సంఘటనా స్థలంలోనే మణెమ్మ మృతి చెందింది. తరువాత తాను కూడా ఆదే కత్తితో విచక్షణా రహితంగా పొడుసుకోని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అటుగా వెళుతున్న వారు గుర్తించి అతనిని చికిత్స నిమిత్తం 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో మెరుగైన వైద్యం నిమిత్తం నారాయణ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. సంఘటనా స్థలన్ని రూరల్ డిఎస్పీ వీరాంజనేయ రెడ్డి, సిఐ గంగాధర్, ఎస్ఐ అయ్యప్ప పరిశీలించి కేసు నమొదు చేసి, మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని క్లూస్ టీం సిబ్బంది, డాగ్‌స్క్వాడ్ హత్య జరిగిన ప్రదేశంలో క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనువాసులు

# ఆస్తి తగాదాలే హత్యలకు కారణం : పల్నాడు ఎస్పీవై.రవిశంకర్‌రెడ్డి

సత్తెనపల్లి (పల్నాడు జిల్లా). జూలై 6 ప్రభాతవార్త : ఆస్తి తగాదాలే హత్యలకు కారణమని పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. గురువారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ధూళిపాళ్ళ గ్రామంలో పెద్ద మీరాసాహెబ్, చిన్న మీరాసాహెబ్‌లు అన్నదమ్ముల పిల్లలకు ఆస్తి తగాదాలు ఉన్నాయన్నారు. పెద్ద మీరాసాహెబ్ కొడుకు ఖాశింకు, చిన్నమీరాసాహెబ్ కొడుకు రెహమాన్ రూ.5 వేలు నగదు ఇచ్చారని తెలిపారు. దీని గురించి రెహమాన్ ఖాశిం గట్టిగా అడిగారన్నారు. దీనిని మనస్సులో పెట్టుకొని వారిని చంపితే మిగిలిన ఆస్తి కూడా తమకే వస్తుందని ఖాశిం తన కొడుకు జాకీర్ సహాయంతో ఈ నెల 5న ఉదయం సమయంలో రెహమాన్‌ను హత్య చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ధూళిపాళ్ళ వెళ్ళి రెహమూన్‌ను, ఆమె కుమార్తె మాలింబిని హత్య చేశారని తెలిపారు. డిఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈ కేసులను దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశామని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో సి.ఐ.లు ప్రభాకర్, కోటేశ్వరరావు, శోభన్‌బాబు, ఎస్ఐలు పాల్గొన్నారు.



# టిడిపి భాస్కరరావు మృతికి చంద్రబాబు సంతాపం

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా యలమంచిలికి చెందిన తెదేపా నేత లాలం భాస్కరరావు మృతికి తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తన సంతాపం తెలిపారు.. భాస్కరరావు మృతి పార్టీకి తీరనిలోటని అన్నారు. కొద్ది రోజుల క్రితం గుండెకు శస్త్ర చికిత్స చేయించుకున్న భాస్కరావు కోలుకుంటున్నారు అనుకుంటున్న సమయంలోనే ఇలా దూరం అవ్వటం తనను ఎంతగానో బాధించిందని అన్నారు. జిల్లాలో కీలకనేతగా పార్టీ అభివృదిధకి భాస్కరరావు నిరంతరం పనిచేశారని కొనియాడారు.. భాస్కరారవు సతీమణి భవానీకి ఫోన్‌చేసి చంద్రబాబు పరామర్శించారు.. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# చిల్లకల్లు - మక్కపేట మధ్య రోడ్డు ప్రమాదం

## - ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ట్యాంకర్ - మృతి చెందిన భార్యాభర్తలు - స్వల్పగాయాలతో బయటపడ్డ మూడేళ్ల చిన్నారి

**జగ్గయ్యపేట, జూలై 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు, వత్సవాయి మండలం మక్కపేట గ్రామాల మధ్య ద్విచక్రవాహనాన్ని లారీ ట్యాంకర్ ఢీ కొట్టటంతో ఇరువురు భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. మూడేండ్ల వయసుగల వారి కుమార్తె స్వల్పగాయాలతో బయటపడింది. గురువారం రాత్రి ఈప్రమాదం జరిగింది. సేకరించిన సమాచారం ప్రకారం తెలంగాణాలోని మధిర పట్టణానికి చెందిన సిద్ధశెట్టి రాధాకృష్ణ–లీల వారి కుమార్తె లక్ష్మీ మ్రకార్తీక ద్విచక్రవాహనంపై చిల్లకల్లు వైపు నుండి మధిర వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ట్యాంకర్ ఢీకొట్టింది. ప్రమాదంలో భార్యభర్తల దేహాలు ఛిద్రం కాగా బాలిక మాత్రం సురక్షితంగా రోడ్డుపై పడిపోయింది. తలిదండ్రుల మృత దేహాల నడుమ ఏడుస్తూ రోడ్డుపై ఉన్న బాలిక దృశ్యం హృదయవిదారకంగా ఉంది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను సంఘటన స్థలానికి చేరుకుని అంబులెన్స్‌లో మృత దేహాలను జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలకు తరలింపజేశారు. గాయపడిన బాలికను పరామర్శిస్తూ మెరుగైన చికిత్స చెయ్యాలని ఆదేశించారు. చిల్లకల్లు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు. మృతుల బంధువులకు తక్షణ సమాచారం అందజేయాలని పోలీసులకు ఉదయభాను సూచించారు. ప్రమాదంపై ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు.



# బిసి గురుకుల డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లకు 12 వరకు అవకాశం

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ ఏడాది అనుమతి ఇచ్చిన 14 బీసీ గురుకుల డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ఈ నెల 12 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలంగాణ మహాత్మాజ్యోతిబా పూలే బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని ఆర్‌సీవో ఆఫీసులో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఆయా కాలేజీల్లో అతిధి అధ్యాపకుల నియామకాల కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులను సైతం స్వీకరిస్తున్నట్టు తెలిపారు. దరఖాస్తులను కూడా 12 తేదిలోపు సమర్పించాలని సూచించారు.

# నేడు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు!

## ఫలితాలను వెబ్‌సైట్‌లో పెట్టే అవకాశం

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్ 12 నుంచి 18 వరకు జరిగిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను నేడు(శుక్రవారం) విడుదల చేయనున్నారు. అయితే ఫలితాల విడుదలను అధికారికంగా మీడియా ద్వారా చేపట్టకుండా ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చాలనే ఆలోచనలో ఇంటర్ బోర్డు అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది. ఫలితలను మధ్యాహ్నం 3 గంటలకు లేదా 4 గంటలకు ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 14 కేంద్రాల్లో జనరల్ క్యాంపులతోపాటు ఒక కేంద్రంలో ఒకేషనల్ విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనాన్ని కొనసాగించారు. జూన్ 18న ప్రారంభమైన మూల్యాంకనం ప్రక్రియ నెలాఖరుతో ముగిసింది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 12 నుంచి 18 వరకు జరిగాయి. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 933 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 2,70,583 మంది విద్యార్థులు.. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 1,41,742 మంది కలిపి మొత్తంగా 4,12, 325 మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. సుమారు 80 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

**మధ్యాహ్నం ఎస్ఎస్‌సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు**

10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను నేడు(శుక్రవారం) మధ్యాహ్నం 2 గంటలకు విడుదల చేయనున్నారు. ఫలితాలను ఎస్ఎస్‌సీ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చ నున్నారు. పరీక్షలకు 52వేల మంది దరఖాస్తు చేసుకోగా..వారిలో సుమారు 40వేల మంది పరీక్షలకు హాజరయ్యారు.

# ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పనిచేయండి

## ప్రధాని పర్యటన భద్రతా ఏర్పాట్లపై డిజిపి అంజనీకుమార్ సమీక్ష

## వరంగల్ సిపి రంగనాథ్‌తో విడియో కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 6:** ఈనెల 8వ తేదీన రాష్ట్రంలో పర్యటించనున్న దేశ ప్రధాని నరేంద్రమోడీ పర్యటనకు విస్తృత స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు డిజిపి అంజనీకుమార్ తెలిపారు. ఈనెల 8న ప్రధాని మోడీ హన్మకొండలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వస్తున్న నేపథ్యంలో బందోబస్తు, భద్రతా పరమైన అంశాలపై గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్, ఇతర సీనియర్ పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిజిపి సమీక్షించారు. అడిషనల్ డిజి సంజయ్‌కుమార్ జైన్, ఐజి షా నవాజ్ కాసీం, సంప్రీత్‌సింగ్ ఈ విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రధాని పర్యటనలో ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ, రైల్వే, రోడ్లు భవనాలు తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని, అయితే, సామాన్య ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ప్రధాని పర్యటన రోజు ఒకవేళ భారీ వర్షమంటే తగు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. బహిరంగ సభకు హాజరయ్యేవారు ఏ మార్గంలో చేరుకోవాలని, ఎక్కడ పార్కింగ్ సౌకర్యం కల్పించామన్న వివరాలను ముందస్తుగానే తెలియజేయాలని చెప్పారు. వరంగల్‌లో ప్రధాని దిగే హెలిపాడ్‌తో పాటు వేదిక వద్దకు చేరుకునే మార్గాల్లో ప్రధాని పాల్గొనే బహిరంగ సభ వేదిక వద్ద పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బ్లూబుక్‌లోని నియమ నిబంధనలను అనుసరించి తగు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ, 8వ తేదీన ఉదయం ప్రధాని కార్యక్రమాలు ఉన్న మామునూర్, భద్రకాళి ఆలయం, ఆర్ట్స్ కాలేజీలో సీనియర్ పోలీసు అధికారులను ఇన్‌చార్జిలుగా నియమించి పకడ్బందీగా సెక్యూరిటీ ఏర్పాట్లను చేశామని వెల్లడించారు. ఇప్పటికే హన్మకొండ పౌరులకు ట్రాఫిక్, సెక్యూరిటీ ఏర్పాట్లపై అడ్వయిజరీలను జారీ చేశామని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ నుంచి సీనియర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పర్యటనకు ఓరుగల్లు సిద్ధం

- ఉత్సాహంగా ఏర్పాట్లలో బిజెపి శ్రేణులు
- ఏర్పాట్లను పరిశీలించిన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల

**ప్రభాతవార్త-హన్మకొండ:** ప్రధాని నరేంద్ర మోడీ ఓరుగల్లుకు విచ్చేయనున్న సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లలో అధికారులు, ప్రజాప్రతినిధులు తల మునుకలయ్యారు. గురువారం బహిరంగ సభ జరిగే ఆర్ట్స్ అండ్ సైన్ కాలేజీ గ్రౌండ్ హనుమకొండలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రావు పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఓరుగల్లు గడ్డమీద ముప్పై సంవత్సరాల తర్వాత దేశ ప్రధాని అడుగు పెట్టబోతున్నారు. వరంగల్ జిల్లా బిజెపిని అక్కున చేరుకొని అండగా నిలిచిన జిల్లా దేశంలో ఇద్దరే ఎంపీలు ఉన్న రోజు హన్మకొండ నుంచి ఎంపి అందించారు. ఆ ప్రేమను, ప్రజల రుణం తీర్చుకోవడానికి, వరంగల్ అభివృద్ధిలో భాగంగా పంచుకోవాలి అని ప్రధాన నరేంద్రమోడి వస్తున్నారన్నారు. ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్, నిజామాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వరంగల్లో పార్టీ ఉవ్వెత్తున ఎగిసింది. ప్రజలకు విశ్వాసాన్ని ధైర్యాన్ని కల్పించడానికి నేనున్న అనే భరోసా కల్పించబోతుందన్నారు. ఎన్నో సంవత్సరాల కల వ్యగన్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేయబోతున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బిజెపి అధికారంలోకి వచ్చే వరకు కేవలం 2450 కిలోమీటర్ల హైవే మాత్రమే ఉండగా.. బిజెపి వచ్చాక అది డబుల్ అయ్యాయి. ప్రధాని మోదీకి ఈ ప్రాంత ప్రజలు ఘన స్వాగతం పలకాలని వినమ్రంగా కోరుతున్నా. సమయానికి రావాలి అని విజ్ఞప్తి చేస్తున్న మోది ఉదయం 9.30 కే వస్తారు. మోదీకి మేము ఉన్నాం అని ఆశీర్వాదం ఈ ప్రాంత ప్రజలు ఇవ్వాలని కోరుతున్నా బిజెపిని ప్రేమించే ప్రజలు ఇక్కడ ఉన్నారు. మా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మీటింగ్ బాధ్యులను ఏర్పాటు చేశారన్నారు. మా పార్టీ యంత్రాంగం ఆ పనిలో నిమగ్నం అయ్యింది. సమయం తక్కువ ఉన్నా కనీవిని ఎరుగని రీతిలో స్వాగతం పలుకుతామన్నారు. మా మీద గుడ్డి ద్వేషంతో... వారి కాళ్ల కింద భూమి కదిలిపోతుందని కుట్రలు చేస్తున్నారు. కొన్ని మీడియా సంస్థలు, పేపర్లు, యూట్యూబ్ చానళ్ల కూడా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజలారా ఆలోచన చేయడండి బీఆర్ఎస్‌ను ఎదురొడ్డి నిలిచిన పార్టీ బిజెపి. 2019 నుండి బిజెపి విజయపరంపర మొదలయ్యింది. 4 పార్లమెంట్ స్థానాలు గెలిచింది. అదే ప్రజలు బిజెపికి ఇచ్చిన సంకేతం. జీహెచ్‌ఎంసీ, దుబ్బాక, హుజురాబాద్ గెలిచాం. మునుగోడులో కూడా నైతికయం సాధించాం. కాంగ్రెస్ ఎక్కడ గెలువలేదు. బిజెపి ఎవరితో కలవలేదు. కలగదు. ప్రధాని హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ ఎక్సిక్యూటీవ్ కమిటీ మీటింగ్లోనే నడ్డా, అమిత్‌షాలకు తెలంగాణలో గెలిచేందుకు ప్రణాళిక చేయాలని దిశా నిర్దేశం చేశారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ కేసిఆర్ కుటుంబ పాలనను దోపిడిని వదిలపెట్టేది లేదు. తప్పించుకోలేరన్నారు. దేశంలో ఉన్న స్వారద్యపరుల పట్ల మా పార్టీ వైఖరి చాలా స్పష్టంగా ప్రధాని చెప్పారు. 20 లక్షల కోట్ల ప్రజల ధనాన్ని అక్రమంగా దోచుకున్నారు. అలాంటివారికి గెలిస్తే వారి కుటుంబాలు బాగుపడుతాయని. బిజెపి గెలిస్తే ప్రజలకు లాభం కలుగుతుందన్నారు. పార్టీల గ్రాఫన్న టక్కుమని పెరగడానికి సిన్సెక్స్ కాదు. భారతీయ జనతా పార్టీని కాపాడుకునేలా వేలాది మంది నాయకులు లక్షలాది మంది కార్యకర్తలు పనిచేస్తున్నారు. చాపకింద నీరులా మా పని కొనసాగుతుంది. ప్రజాక్షేత్రంలో వెల్లువలా వచ్చి మీకే ఓట్లు వేస్తామని చెప్పున్నారని, కావాలని సృష్టించే వార్తలు తిప్పి కొట్టండి. ప్రజలు అమయాకులు కాదు వారిని మభ్య పెట్టలేరు. మాయ చేయలేరు. అప్రమత్తంగా ఉండండి. నిశితంగా గమనించాలన్నారు. నాలుగు ఏళ్ల అయినా రుణమాఫీ ఎందుకు ఇవ్వలేక పోయారని, రైతులు మీద ఇష్టం లేకనా? డబ్బులు లేకనా? తనది కాకపోతే ఢిల్లీ దాక దేక మున్నట్లు.. ఎన్నికల హామీలు ఇస్తున్నారు.



గురువారం హన్మకొండలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

తెలంగాణలో పెన్షన్లు, జీతాలు, ఇవ్వలేనీ పరిస్థితి ఉంది. అయినా ప్రజల కష్టం తెలిసిన పార్టీగా వారికి కావలసినవి చేస్తాం. కేంద్రం అండదండలు ఉంటే అన్ని చేసే శక్తి ఉంటుందన్నారు. కేసిఆర్‌లాగే మేము మాట్లాడలేము. 57 ఏళ్ల పెన్షన్ అందిస్తాం,

# బీహార్‌లో పిడుగుల వానకు 32 మంది మృతి

**పాట్నా, జులై 6:** బీహార్‌లో గడచిన కొన్ని రోజులనుండి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో చాలాచోట్ల పిడుగులు పడటంతో ఒక్క మంగళవారం రోజే 32 మంది మృత్యువాతపడ్డారు. 14 జిల్లాలపరిధిలో పిడుగుపాటుమరణాలు సంభవించాయని అధికారులు తెలిపారు. మృతులు కుటుంబాలకు సీఎం నితీష్‌కుమార్ నాలుగు లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని అదికారులకు ఆదేశాలు జారీచేసారు. మరో నాలుగురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణసంస్థ వెల్లడించింది.

ఈశాన్య, నైరుతి ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతోకూడిన భారీ వర్షాలు కురుస్తాయంటూ ఈమేరకు పసుపురంగు హెచ్చరికలు కూడా జారీచేసింది.

# ఓటరు జాబితా సరిగా ఉంటే సగం ఎన్నికలు గెలిచినట్లే



గురువారం ఇందిరాభవన్‌లో టిపిసిసి ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్‌డిఎం బూత్ లెవల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర చీఫ్ రేవంత్‌రెడ్డి

## బూత్‌ల వారీగా లిస్టులను క్షుణ్ణంగా పరిశీలించాలి

## బిజెపి, బిఆర్ఎస్‌ను వేర్వేరుగా చూడొద్దు: రేవంత్‌రెడ్డి

## ఇందిరాభవన్‌లో టిపిసిసి ఎస్సీ విభాగం

## బూత్‌లెవల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఎన్నికల చట్టాల్లో మార్పులను ఉపయోగించుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నాయని, దీన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడిడన బూత్‌లెవల్ కార్యకర్తలకు సూచించారు. గురువారం ఇందిరాభవన్‌లో టిపిసిసి ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో ఎల్‌డిఎం బూత్ లెవల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, జాతీయ నాయకులు కొప్పుల రాజు, ఏఐసిసి కార్యదర్శి విష్ణునాత్, సంపత్‌కుమార్, జాతీయ నాయకులు శశికాంత్ సింథిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, హర్కర వేణుగోపాల్, డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ నాయకుల పాల్గోన్నారు. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇతర పార్టీలను ఎన్నికల్లో ధీటుగా ఎదుర్కొనేందుకు మనం సంసిద్ధంగా ఉండాలన్నారు.

గాంధీభవన్ నుంచి, గ్రామ స్థాయి వరకు అందరూ అప్రమత్తంగా పనిచేయాలన్నారు. బిఆర్ఎస్, బిజెపిలను ఎదుర్కొనేందుకు మన శ్రేణులను ఎన్నికలను సంసిద్ధులను చేసుకోవాలన్నారు. మండల, డివిజన్, జిల్లా, పట్టణ అధ్యక్షులకు బోయిన్‌పల్లిలోని రాజీవ్ నాలెడ్జ్ సెంటర్‌లో జూలై 18న ట్రెనింగ్ ఉంటుందన్నారు. ఈనెల 15వ తేదిలోగా మండలాలు, డివిజన్ అధ్యక్షుల నియామకాలు పూర్తిచేస్తామన్నారు. పరిపాలన ముసుగులో రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుదంన్నారు. రాష్ట్రంలో 34,654 పోలింగ్ బూతులు ఉన్నాయన్నారు. గతంలో పార్టీ బూత్ ఎన్‌రోలర్సే బిఎల్ఏలు అన్నారు. యాక్టీవ్‌గా ఉన్న బూత్ ఎన్‌రోలర్స్‌ను బిఎల్ఏలుగా నియమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఓటరు జాబితాలో అవతకవలను జరిగాయన్నారు. ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు వచ్చే 12వేల ఓట్లను తొలగించారన్నారు. కుటుంబానికి ఐదు ఓట్లు ఉంటే రెండు ఓట్లను తొలగించారన్నారు.

బూత్‌లు మార్చి ఓటరును గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వీటన్నింటిని ఎదుర్కొవడంలో బూత్ లెవల్ ఏజెంట్‌లే కీలకం అన్నారు. బూత్‌ల వారీగా ఓటరు లిస్తును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటరు జాబితా సరిగా ఉంటే సగం ఎన్నికలు గెలిచినట్లే అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలను విడిగా చూడవద్దన్నారు. ప్రతిపక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. 120 రోజులు ఇంటికి సెలవు పెట్టి కష్టపడి పనిచేయాలని, రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకుని రావాలన్నారు. జాతీయ నాయకులు కొప్పు రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు బిఎల్ఏలు కీలకం అన్నారు. బిఎల్ఓలు వీలైనంత త్వరగా బిఎల్ఏలను నియమించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోగా అందరికి ట్రెనింగ్ ఇవ్వాలన్నారు. ఆగస్టు 2లోగా ప్రతి బిఎల్ఏ చేతికి డ్రాఫ్ట్ ఓటరు జాబితా ఉండాలన్నారు. అక్టోబరులోగా జాబితాలో అవకతవకలను గుర్తించి సరిచేయాలన్నారు. అమ్రత్తంగా పనిచేసి బిజెపి, బిఆర్ఎస్ కుట్రలను ఎదుర్కొవాలన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి జయంతి

**చిలకలూరిపేటటౌన్, జులై6, ప్రభాతవార్త:** డాక్టర్ శ్యామ్ ప్రసాద్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలో బిజెపి కార్యాలయంలో 162, 22 బూత్ కమిటీల ఆద్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకులు, ఓబిసి ప్రొగ్రాం కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశం మొత్తం ఒకే రాజ్యాంగం ఉండాలని, ఒకే జెండా ఉండాలని స్వాతంత్ర్య పోరాటంలో ముందుండి అనేక సందరాబ్ఫలలో జైళ్ల జీవితం అనుభవించిన జనసంఘ పార్టీ స్థాపించి ఈనాటి బిజెపి పార్టీకి మూలస్థంభం అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు అడుసుమల్లి వెంకటేశ్వరరావు,



పట్టణ ఓబిసి ముఖ్య అధ్యక్షుడు కుప్పం కళ్యాణ దుర్గారావు, ఓబిసి మోర్చాసెక్రటరి రాయుడు, క్రియాశీల సభ్యులు సాల్మన్, ఊటికొండ నాగేశ్వరరావు, బిసి నాయకులు మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ శ్యామ్ ప్రసాద్ 122వ జయంతిని పురస్కరించుకొని స్ధానిక బిజెపి కార్యాలయంలో గురువారం నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో శ్యామ్‌ప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1901వ సంవత్సరంలో జన్మించిన డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి దేశంలో ఒకే రాజ్యంగం, ఒకే జెండా ఉండాలని 1951వ సంవత్సరంలో జనసంఘ్ పార్టీని స్థాపించారని, అప్పటి జనసంఘ్ పార్టీనే 1980వ సంవత్సరంలో బిజెపిగా రూపొందిందని అన్నారు. ఆయన దేశానికి అందించిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దడబడ పుల్లయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ అన్నపురెడ్డి లక్ష్మణ్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, యువ నాయకులు పులుగుజ్జు మహేష్, ఎక్స్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్లెల శివనాగేశ్వరరావు, మాజీ బిజెపి పట్టణ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మనందం, కస్తూరి వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## టిఎస్‌పిఎస్‌సి కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయం దగ్గర తీవ్రఉద్రికత్త చోటుచేసుకుంది. పిఈటి ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు కార్యాలయాన్ని ముట్టడించారుతమకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఈ మార్గంలో భారీగా ట్రాఫిక్‌జాం కలిగింది. దీంతో రంగంలోకి దిగిన బేగంబజార్ పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులు పిఈటి అభ్యర్దుల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ఉద్రిక్తతంగా మారడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో సిట్ అధికారుల దర్యాప్తు కొనసాగుతుంది. ఈ కేసులో తాజాగా మరో ఇద్దరు అరెస్ట్ అయ్యారు. పూల రమేష్‌కు హైటెక్ మాస్ కాపీయింగ్‌లో సహకరించేలా ఒప్పందం కుదుర్చుకున్న ఇద్దరిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ప్రశ్నపత్రాలు లీకేజీ, హైటెక్ మాస్‌కాపీయింగ్ నిందితులు ఉన్నట్లు సిట్ అధికారులు అనుమానిస్తున్నారు.

## విజిలెన్స్ అధికారుల దాడిలో కనుగొన్న నకిలీ బయోమెట్రిక్ ప్లాస్టిక్ తొడుగు

### - ఇద్దరిపై కేసు నమోదు

**నాదెండ్ల, జులై6, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో పెంట్యేల వీరయ్యకు చెందిన ఎండియూ రేషన్ వాహనాన్ని బుధవారం విజిలెన్స్ అధికారులు తనిఖీచేశారు. ఆపరేటర్లకు బదులు వీరాంజనేయులు అనే డీలరు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలుసుకున్నారు. వీరాంజనేయులు వద్దనుండి వీరయ్య చేతివేలును పోలిన నకిలీ బయోమెట్రిక్ రబ్బరు తొడుగును స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు వీరాంజనేయులు, ఎండియూ ఆపరేటర్ ఇరువురిపై విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సోషల్ మీడియాలో పార్టీ వ్యతిరేక ప్రచారానికి అడ్డుకట్ట వేయాలి

### మోడీ బహిరంగసభకు భారీఎత్తున తరలిరావాలంటూ కార్యకర్తలకు పిలుపు

### శంషాబాద్ నుంచి నేరుగా బర్కత్‌పుర సెంట్రల్ కార్యాలయానికి బండి సంజయ్



గురువారం బర్కత్‌పురలోని బిజెపి సెంట్రల్ జిల్లా కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని సత్కరిస్తున్న రాష్ట్ర మాజీ చీఫ్ బండి సంజయ్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్న తరువాత తొలిసారిగా నగరానికి వచ్చిన బండి సంజయ్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. భారీ ఎత్తున కార్యకర్తలు స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్టు నుంచి బర్కత్‌పుర పార్టీ సెంట్రల్ జిల్లా కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్ నూతన అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వద్దకు వెళ్లి అభినందనలు తెలిపి, శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షుడు కిషన్‌రెడ్డితో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. మొదటి నుంచి పార్టీ కోసం కమిట్‌మెంట్‌తో కష్టపడి పనిచేసిన నాయకుడు కిషన్‌రెడ్డి అన్నారు. కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు అనేక బాధ్యతలు నిర్వహించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణ ఏర్పడిన కూడా పార్టీని శక్తివంతంగా తయారు చేశారు. పోరు యాత్రతో అనేక ఉద్యమాలు నిర్వహించారు.

పార్లమెంటులో తెలంగాణ బిల్లుకు బిజెపికి మద్దతు తెలపడంతో క్రియాశీల పాత్ర పోషించిన నేత కిషన్‌రెడ్డి అన్నారు. మా ఇద్దరి మధ్య సాన్నిహిత్య ఉందన్నారు. వారి నాయకత్వంలో పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి, అమిత్ షా, జెపి నడ్డా స్పూర్తితో కుటుంబ, అవినీతి పాలనకు చరమగీతం పాడి, బిజెపిని అధికారంలోకి తీసుకుని వస్తామన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈనెల 8న వరంగల్‌లో అనేక అభివృద్ధి కార్యక్రమల్లో పాల్గొంటున్నారన్నారు. ఈ సందర్భంగా హన్మకొండలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. దీంతో పాటు నాకు వ్యతిరేకంగా, కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగా, పార్టీకి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనికి అడ్డుకట్టవేయాలన్నారు. నా మీద అభిమానంతో, కోపంతోనే పార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పెట్టడం ముమ్మాటికి ద్రోహం అవుతుందని, అలాంటి వాటిక అడ్డుకట్ట వేయాలన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమంలో దృవపత్రాలు అందచేసిన మున్సిపల్ చైర్మన్

**చిలకలూరిపేట, జులై6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని పట్టణంలోని 9,27 వార్డు సచివాలయాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావులు అర్జిదారులకు దృవపత్రాలు



అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, సొసైటీ మాజీచైర్మన్ తొట బ్రహ్మాస్వాములు, 27వ వార్డు కౌన్సిలర్ ఈశ్వర శ్రీలక్ష్మి, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, కన్వీనర్లు, వైసిపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోఠి మహిళా వర్సిటీ విసిని దుర్భాషలాడిన బిఆర్ఎస్ నేత గడ్డం శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్ (గోషామహల్), జులై 6, ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ పై సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కోఠి మహిళా విశ్వ విద్యాలయం వీసి విజ్జులత ఫిర్యాదు చేయడంతో గడ్డం శ్రీనివాస్ యాదవ్‌పై పోలీసులు చేశారు. సుల్తాన్‌బజార్ ఎస్.ఐ మధు సూధన్ కథనం ప్రకారం...జూలై 1వ తేదిన తనకు తాను సోషల్ వర్కర్ నంటూ బాలికలకు ఉచిత విద్య, స్కాలర్ షీప్‌లను అందిస్తున్నట్లు వీసి విజ్జులతకు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ చెప్పారు. మహిళా విశ్వ విద్యాలయం అభివృద్ధికి ఆర్ధికంగా సహకారం అందించాలని వీసి విజ్జులత కోరారు. దీంతో తాను గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలో ఉన్నానని వీసిపై అ గ్రహం వ్యక్తం చేసినట్లు తాను పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. నువ్వు ఏమైనా ఐఎస్, ఐపిఎస్ అధికారిణి అనుకుంటున్నావా వీసి అయ్యాక నీ కళ్లు నెత్తికెక్కెయి అంటూ మరింత గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ కేసును సుల్తాన్‌బజార్ ఎస్ఐ మధుసూదన్ దర్యాప్తు చేస్తున్నారు.

## పాలీసెట్ కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకు 11 వరకు అవకాశం

### 14న సీట్ల కేటాయింపు.. 17లోపు కాలేజీల్లో చేరాలి

### సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాలీసెట్ కౌన్సెలింగ్‌లో వెబ్ ఆప్షన్లకు గడువును పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎస్ఎస్‌సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు నేడు వెలువడనున్న నేపథ్యంలో పాలీసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో ప్రభుత్వం మార్పులు చేసింది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ గురువారం జారీ చేశారు. 8, 9 తేదిల్లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 10వ తేదిన సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయనున్నారు. 8 నుంచి 11 వరు వెబ్ ఆప్షన్లు ఇవ్వడాకికి అవకాశం కల్పించారు. 14న సీట్ల కేటాయింపు చేస్తారు. 14 నుంచి 16 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశమిచ్చారు. సీటు పొందిన విద్యార్థులందరూ ఈ నెల 17లోపు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఈ నెల 15 నుంచి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని ప్రకటించారు. ఈ నెల 14 నుంచి 20 వరకు ఒరియంటేషన్ ప్రొగ్రామ్‌ను కొనసాగిస్తారు. జులై 21 నుంచి క్లాసులను ప్రారంభించనున్నట్టు వాకాటి కరుణ ప్రకటనలో పేర్కొన్నారు.

## 152 మందిపై పెట్టిన 'ఉపా' కేసులను ఎత్తివేయాలి

### ● జర్నలిస్టులు, మేధావులపై మతోన్మాదులు, ప్రభుత్వాల దాడులు: ప్రొ. హరగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 6, ప్రభాతవార్త:** పాత్రికేయులపై మతోన్మాదుల దాడి, మానసిక హింస, యూపీలో భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్‌పై కాల్పులు, రాష్ట్రంలో ప్రజాసంఘాల నాయకులు, మేధావులపై అక్రమంగా పెట్టిన 'ఉపా' కేసులను రద్దు చేయాలని గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ రమేశ్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ గత రెండు వారాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ, సామాజిక అంశాలపై చాలా మార్పు వచ్చిందనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మతోన్మాదులు చేస్తున్న హింసపై విశాలంగా ఐక్యమై పోరాడాలన్నారు. నేడు రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేస్తున్న నిర్బంధాన్నీ ఎలా ఎదుర్కోవాలో ఆలోచించాలని అన్నారు. నేడు రాష్ట్రంలో ఉద్యమకరులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులపై ఉపా కేసులు పెటన్టడం నియంతృత్వ చర్యలకు పరాకాష్ట అన్నారు. జర్నలిస్ట్ తులసీచంద్, పివోడబ్ల్యు సంధ్య ఇంకా అనేక మంది మహిళలపై మానసిక వేదింపులు, దాడి, ప్రభుత్వ నిర్భంధంకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం 152 మంది పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలని, ఉపా చటాన్టన్ని రద్దు చేయాలని, ఇందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, పివోడబ్ల్యు నాయకురాలు సంధ్య, కెవిపిఎస్ రాష్ట్ర నాయకుడు స్కైలాబ్‌బాబు, బిఎస్‌పి రాష్ట్ర అధికారప్రతినిధి సాంబశివగౌడ్, పివోడబ్ల్యు కావేరి, అరుణ, పీడీఎస్‌యు మహేష్, శ్రీకాంత్, ప్రదీప్, సాగర బేగం తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఘన నివాళులు

**చిలకలూరిపేట, జులై6, ప్రభాతవార్త:** డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి పురస్కరించుకొని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు మేరకు పట్టణంలో ఉన్న టిడిపి కార్యాలయంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి నిర్వహించారు. జగ్జీవన్‌రామ్‌చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ గొప్ప సంఘసంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, విద్యా, రాజకీయవేత్త అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం, కులరహిత సమాజం కోసం పోరాడిన గొప్ప ఆదర్శనేత అని తెలిపారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం బాబు జగ్జీవన్‌రామ్ ఎనలేని కృషి చేశారన్నారు. పేద కుటుంబంనుంచి వచ్చి జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని జాతీయ స్థాయి రాజకీయాలవరకు ఎదిగి కార్మికశాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా, దేశ ప్రజలకు తన సేవలను అందించారని తెలిపారు. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలకు, ఆలోచనలకు, సిద్ధాంతాలకు అనుగుణంగా ఆనాడు ఎన్టీఆర్, ఈనాడు చంద్రబాబు నాయుడు అణగారిన వర్గాల అభ్యున్నతికి, పేదరికం లేని సమాజం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారన్నారు. జగ్జీవన్‌రామ్ వంటి మహనీయుల ఆశయాల సాధన దిశగా టిడిపి కృషిచేస్తుందిని, దళిత సమాజాభివృద్ధికి చిత్తశుద్ధితో టిడిపి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, ఇనగంటి జగదీశ్‌బాబు, కొండా వీరయ్య, ఎస్ఎస్ సుభాని, గుర్రం నాగపూర్ణచంద్రరావు, కుమీర్, జానీభాష, మద్దిబోయిన శివ, జరీనా సుల్తానా, పోపూరి లక్ష్మి, పులిపాటి ఆంటోని, మద్దుమాల రవి, బడుగు జాకబ్‌రాజు, శానం శ్రీనివాసరావు, తన్నీరు పుల్లారావు, అడపా రాజు, గట్టుపల్లి మాణిక్యాలరావు, చంద్రాజుపల్లి ఏసయ్య, బెజ్జం రవి, కారుమంచి రవీంద్ర, గొట్టిపాటి బాబు, కేసానుపల్లి రమేశ్, కొండెపాటి రమేశ్, నాగరాజు, పిల్లి కోటి, అరిగెల కొటి, వడియాల పుల్లారావు, నెల్లూరి సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.





## సిపిఎస్ సంకల్పయాత్రకు టిజిఓ సంపూర్ణ మద్ధతు

### సిపిఎస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాత పెన్షన్ స్కీమ్(ఓపీఎస్)ను అమలు చేయాలనే డిమాండ్‌తో కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) యూనియన్ ఈ నెల 16 నుంచి ప్రారంభించనున్న సంకల్ప యాత్రకు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీజీవో) సంపూర్ణ మద్ధతు ప్రకటించిందని సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ తెలిపారు. తమ యూనియన్ చేస్తున్న సంకల్ప యాత్రకు రాష్ట్రంలోని చాలా సంఘాలు మద్ధతు ప్రకటించాయని తెలిపారు. తమ సంకల్ప యాత్రకు టీజీవో సెంట్రల్ యూనియర్ అధ్యక్షురాలు మమత, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ సంపూర్ణ మద్ధతు తెలిపారని చెప్పారు. వారితోపాటు పలు సంఘాల నేతలు తమ యాత్రకు మద్ధతు తెలిపినట్టు చెప్పారు. తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, అగ్రికల్చర్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్, ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్, క్లాస్‌ఫోర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మద్దతు తెలిపినట్టు వారు చెప్పారు. సీపీఎస్ ఉద్యోగులకు సామాజిక భద్రత కొరకు చేపట్టే ఈ యాత్ర మరియు ఆగస్టు 12న చేపట్టే ఛలో హైదరాబాద్‌కు సంపూర్ణ మద్ధతు తెలపడంతోపాటు.. తమ సంఘాల సభ్యులు పాల్గొంటారని ఆయా సంఘాల నేతలు స్పష్టం చేసినట్టు సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 నుంచి 31 వరు ఓపీఎస్ సాధన సంకల్పయాత్రను సీపీఎస్ యూనియన్ చేపట్టనున్న విషయం తెలిసిందే. జులై 16 నుంచి 31 వరు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అభీ నహీతో.. కభీనహీ అనే నినాదంతో సంకల్పయాత్రను చేపడుతున్నట్టు స్థితప్రజ్ఞ తెలిపారు.

# రియల్ ఎస్టేట్ సమస్యలను పరిష్కరించనున్న సర్కారు


### ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రియల్ ఎస్టేట్ రంగంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశం గురువారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షతన జరిగింది. క్రెడాయ్, నారెడ్కో, తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్, తెలంగాణ డెవలపర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు అయ్యారు. మున్సిపల్, రెవెన్యూ ఇరిగేషన్, కమర్షియల్ టాక్స్, కార్మిక శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సభ్యులు సిఎస్‌కు విన్నవించారు. వాటిని త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్‌లోని కొన్ని అంశాలు రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని, కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించే వరకు మున్సిపల్ శాఖలో కమిటీ వేసి ప్రస్తుతం మాస్టర్ ప్లాన్‌లోని ఆ అంశాలను మార్చాలన్నారు. ఇతర పరిశ్రమల మాదిరిగానే నిర్మాణ స్థలంలో తాత్కాలిక వాటర్ కనెక్షన్‌ను కూడా ఇవ్వాలని ప్రతినిదులు సూచించారు. భవన నిర్మాణ అనుమతితో పాటు టిఎస్‌బిపాస్ కింద బోర్‌వెల్‌కు అనుమతి ఇవ్వాలన్నారు. అదేవిధంగా, భవన నిర్మానానికి తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ కూడా టిఎస్‌బిపాస్ అప్లికేషన్‌లో భాగంగా ఇవ్వాలన్నారు.

దరఖాస్తు దారులు లేవనెత్తిన సందేహాను పరిష్కరించడానికి జిహెచ్‌ఎంసి, హెచ్‌ఎండిఎ కార్యాలయాల్లో టెక్నికల్ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని ప్రతినిధులు కోరారు. సాధారణ సిస్టం వైఫల్యాన్ని నివారించడానికి ప్రస్తుత, భవిష్యత్తు సిస్టంలకు అనుగుణంగా టిఎస్‌బిపాస్‌లో ఇప్పటికే ఉన్న ఐటి మౌలిక సదుపాయాలను మెరుగపరచాలని కోరారు. తనఖా నమోదు, నీటి పారుదల శాఖ ద్వారా హెచ్‌ఎండిఏ పరిధిలోని వివిధ చెరువుల రీసర్వే తదితర అంశాలను కూడా సమావేశంలో ప్రస్తావించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరిస్తుందని సిఎస్ తెలిపారు.

రాష్ట్రంలో మంచి పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి బిల్డర్ల సోదరభావంతో ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ రంగం తన వ్యాపారాన్ని సజావుగా నిర్వహించేలా చూడడమే ప్రభుత్వ ప్రయత్నమని ఆమె తెలిపారు. పరిశ్రమకు అనుమతులు త్వరితగతిన పొందేందుకు ప్రభుత్వం టిఎస్‌ఐపాస్, టిఎస్‌బిపాస్ వంటి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కారానికి విధానపరమైన సమస్యలన్ని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవిందకుమార్ తెలిపారు. టిఎస్ రేరా చైర్మన్ డా. సత్యనారాయణ, సిసిఎల్ కమిషనర్, రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్, జలమండలి ఎండి దానకిషోర్, కమర్షియల్ టాక్స్ కమిషనర్ నీతూ ప్రసాద్‌లు పాల్గొన్నారు.



గురువారం సచివాలయంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

# ధోనీ బర్త్‌డేకు భారీ కటౌట్లు



**హైదరాబాద్:** మహేంద్రసింగ్‌ధోనీ అంటేనే మిస్టర్‌కూల్ అని అందరూ ఠక్కున చెపుతారు. ఈ కెప్టెన్సీ హీరో 42వ ఏట శుక్రవారం అడుగిడుతున్నాడు. ఈతనికి దేశవ్యాప్తంగా ఉన్న ఫ్యాన్స్ ఆతని బర్త్‌డే వేడుకలకు భారీ ఏర్పాట్లుచేస్తున్నారు. టీమిండియా జెర్సీ బ్యాట్‌పట్టుకుని ఉన్న ధోనీ ఉన్న కటౌట్‌లను భారీ ఎత్తున ఏర్పాటుచేస్తున్నారు. నగరంలోని ఆర్టీసీక్రాస్‌రోడ్స్ ప్రాంతంలో 52 అడుగు లపొడవైన కటౌట్‌ను అభిమానులు ఏర్పాటుచేస్తున్నారు. ఇక అంధ్రప్రదేవ్‌లో కూడా 77 అడుగుల పొడవు ఉన్న ధోనీ కటౌట్‌ను ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది. ఏపిలోనినందిగామలో ఈకటౌట్ పెట్టినట్లుసమాచారం. సినీ హీరోలకు తీసిపోనివిధంగా ధోనీకి కటౌట్ ఏర్పాటుచేయడం ఆతనికి క్రేజ్ ఏంటనేది తెలుపుతోంది. ఇక క్రికెటర్లకు ఇప్పటివరకూ ఏర్పాటుచేసిన వాటిలో ఇదే అదిపెద్ద కటౌట్ అంటూఫ్యాన్స్ చెబుతున్నారు. చెన్నై సూపర్‌కింగ్స్ డ్రెస్‌లో ధోనీ ఉన్నట్లుగా ఈకటౌట్ ఉంది. దీనికి సంబంధించిన సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధోనీ కటౌట్‌లకు సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తెలుగురాష్ట్రాల్లో ధోనీ క్రేజ్ మామూలుగా లేదంటూ నెటిజన్లు కామెంట్లుచేస్తున్నారు. ధోనీ అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా నిలిచాడు. మిస్టర్‌కూల్‌ధోనీ సారథ్యంలో టీమిండియా 2007 టి20 ప్రపంచకప్, 2011 వన్డేప్రపంచకప్, 2103 ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ టైటిళ్లు గెలిచింది. మూడు ఐసిసి టైటిళ్లను సాధించిన ఏకైక భారత కెప్టెన్‌గా ధోనీ కీర్తినార్జించాడు. 2004లో టీమిండియాలో కీపర్‌బ్యాటర్‌గా అరంగేట్రంచేసిన ధోనీ సుమారు 15ఏళ్లపాటుఅంతర్జాతీయ కెరీర్‌లో జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించాడు. ధోనీ కెరీర్‌లో 90 టెస్టుల్లో 4876 పరుగులు, 350 వన్డేల్లో 10,773 పరుగులు, 98 టి20ల్లో 1617 పరుగులుచేసాడు.

# 350వ విక్టరీతో నొవాక్‌జకోవిచ్



**వింబుల్డన్:** అగ్రశ్రేణి టెన్నిస్ ఆటగాడు నొవాక్ జకోవిచ్ అరుదైన ఘనత సాధించాడు. గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో 350వ విజయం సాధించి రోజర్‌ఫెదరర్, సెరెనా విలియమ్స్‌కు సమం అయ్యాడు. వింబుల్డన్‌లో జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో థాంప్సన్‌పై 6-3, 7-6, 7-5 సెట్ల తేడాతో జకోవిచ్ గెలిచాడు. దీనితోమూడో రౌండ్‌కు చేరాడు. ఇప్పటివరకూ గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో రోజర్ ఫెదరర్ 369 విజయాలతో అగ్రస్థానంలో ఉన్నాడు. మ్యాచ్ తర్వాత జకోవిచ్ మాట్లాడుతూ వయసు గురించి తానెప్పుడూ పట్టించుకోలేదని, ఎల్లవేళలా కుర్రాడిగానే భావిస్తానని, నాపిల్లలే అలాగుర్తుచేస్తారని అన్నాడు. వారితో గడిపే సమయం ఎంతో బాగుంటుందని, వారిప్రేమ కల్మషం లేనిదన్నాడు. ప్రతిసారి టోర్నీ బరిలోకి దిగితే ఇప్పటికీ కుర్రాడిగానే భావించి ఆడతానన్నాడు. అప్పుడే రిఫ్రెషింగ్‌గా అనిపించి మరింత ఉతానసహంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని జకోవిచ్ అన్నాడు.

# వందోటెస్టు రికార్డు సాధించిన స్టీవ్‌స్మిత్



**లండన్:** యాషెస్ సిరీస్‌లో భాగంగా లీడ్స్‌వేదికగా ఇంగ్లండ్‌తోజరుగుతున్న మూడో టెస్టులో ఆస్ట్రేలియా కష్టాల్లోపడింది. లంచ్‌విరామసమయానికి ఆసీస్ నాలుగు వికెట్లనష్టానికి 91 పరుగులేచేసింది. మిచెల్‌మార్ష్ ఐదు ట్రావిస్‌హెడ్‌పదిపరుగులతో ఉన్నారు. అంతకుముందు ఆసీస్ బ్యాటింగ్‌లో మార్నరస్‌లబుషేన్ 21, స్టీవ్‌స్మిత్ 22 పరుగులుచేసాడు. ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్‌బ్రాడ్ రెండు వికెట్లుతీస్తే మార్క్‌వుడ్, క్రిస్‌వోక్స్ చెరొక వికెట్‌తీసారు. ఆసీస్ స్టార్ స్టీవ్‌స్మిత్ ఇపుడు మంచి ఫామ్‌లో ఉన్నాడు. రెండో టెస్టులో సెంచరీతో మెరిసాడు. మూడో టెస్టులో మాత్రం 22 పరుగులకే ఔట్‌అయ్యాడు. స్మిత్ ఔట్ అయినా అరుదైన రికార్డుసాధించాడు. యాషెస్ చరిత్రలో అత్యధికపరుగులుచేసిన బ్యాటర్ల జాబితాలో మూడోస్థానంలో నిలిచాడు. స్మిత్‌కంటేముందు ఆసీస్ దిగ్గజం అలెన్‌బోర్డర్ 3222 పరుగులు చేసిన రికార్డును స్మిత్ అధిగమించాడు. 3226 పరుగులు సాధించాడు. స్మిత్‌కంటేముందు జాక్‌హాబ్స్ 3636 రెండోస్థానంలో ఉంటే ప్రథమ స్థానంలో ఆస్ట్రేలియన్ దిగ్గజం సర్‌డాన్‌బ్రాడ్‌మన్ 5028 పరుగులు చేసి ఎవ్వరూ సాధించలేనిస్థాయిలో ఉన్నాడు. కాగా స్మిత్‌కు ఇది వందో టెస్ట్‌మానయచ్. ఆసీస్‌తరపున ఈమైలురాయిని గతంలో14 మందిచేరుకోగా స్మిత్ 15వ క్రికెటర్‌గా రికార్డుసాధించాడు. 100వ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి మరింత స్పెషల్‌గా మార్చుకోవాలని స్మిత్ ధీమాతో ఉన్నాడు. ఈమ్యాచ్‌లో ఆసీస్ గెలిస్తే సిరీస్‌నుసైతం సొంతంచేసుకుంటుంది. స్మిత్‌జట్టులోకి వచ్చాక ఆసీస్ ఇంగ్లండ్‌లోయాషెస్ సిరీస్ గెలిచిందిలేదు. దీనితో ఈమ్యాచ్‌లో ఎలాగైనాగెలిచి చిరకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని స్మిత్ భావిస్తున్నాడు. కెరీర్‌లో ఇప్పటివరకూ 99 టెస్టులు ఆడిన స్మిత్ 32 సెంచరీలు 37 అర్థసెంచరీల సాయంతో 59.56 సగటున 9113 పరుగులుచేసాడు.

# మార్క్‌వుడ్ షాట్‌కు ఖవాజా మైండ్ బ్లాంక్

## ఆసీస్ మూడో టెస్టులో ఆటతీరేవేరు

**లండన్:** ఇంగ్లండ్‌పేసర్ మార్క్‌వుడ్ షాట్‌కు ఉస్మాన్‌ఖవాజా మైండ్ బ్లాంక్ అయింది. యాషెస్ సిరీస్‌లోభాగంగా లీడ్స్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లు మూడో టెస్టు ఆడుతున్నాయి. తొలిరోజు ఆటలోభాగంగా టాస్‌గెలిచిన స్టోక్స్ ఆసీస్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. స్టోక్స్ నమ్మకాన్ని నిజంచేస్తూ ఇంగ్లండ్ బౌలర్లు తొలిసెషన్‌లోనే చెలరేగిపోయారు. లంచ్‌విరామసమయానికి నాలుగు వికెట్లు తీసి ఆసీస్‌ను దెబ్బతీసారు. స్టువర్ట్ బ్రాడ్ రెండు వికెట్లు తీసినప్పటికీ హైలైట్ అయిందిమాత్రం మార్క్‌వుడ్ అనిచెప్పాలి. యాషెస్‌సిరీస్‌లో మార్క్‌వుడ్‌కు ఇదే తొలిమ్యాచ్. తొలిమ్యాచ్‌లోనే గంటకు 90 మైళ్ల వేగంతో బంతులు విసురుతూ ఆసీస్‌కు ఛాలెంజ్ విరుసుతున్నాడుఈనేపథ్యంలోనే



ఆసీస్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాను ఔట్‌చేసిన విధానం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఖవాజాను ఔట్‌చేసిన 13వ ఓవర్‌లో మార్క్‌వుడ్ ప్రతి బంతిని గంటకు 90 మైళ్ల వేగంతో విసిరాడు. గుడ్‌లైన్ అండ్ లెంగ్త్‌తో వేసిన మార్క్‌వుడ్ చివరి బంతిని ఇన్‌స్వింగర్‌చేసాడు. బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుని ఖవాజా కాళ్ల సందుల్లోనుంచి వెళ్లి లెగ్‌స్టంప్‌ను గిరాటేసింది. 96.5 మైళ్ల వేగం అంటే గంటకు 152 కిలోమీటర్లవేగంతో వచ్చిన బంతి దెబ్బకు స్టంప్ ఎగిరి కిందపడింది. ఇక యాషెస్ సచరిత్రలో మార్క్‌వుడ్‌వేసిన బంతి రెండో ఫాస్టెస్ట్ డెలివరీగా నిలిచింది. అంతకుముందు ఆసీస్ స్టార్ మిచెల్ జాన్సన్ 2013 యాషెస్ సిరీస్‌లో గంటకు 97 మైళ్లవేగం అంటే 156.7 కిలోమీటర్లవేగంతో విసిరాడు. ఇప్పటికీ రికార్డు యాషెస్‌చరిత్రలో అలాగే ఉంది. అంతకుముందు స్టువర్ట్‌బ్రాడ్ వార్నర్‌ను నాలుగే నాలుగుపరుగులకు ఔట్‌చేసాడు. వందో టెస్టు ఆడుతున్న స్టీవ్‌స్మిత్ 22 పరుగులవద్ద ఔట్‌కాగా మార్నస్ లబుషేన్‌ను 21 పరుగులకు, క్రిస్‌వోక్స్ పెవిలియన్‌చేర్చాడు. లంచ్ అంనతరం బ్యాటింగ్ ఆరంభించిన ఆసీస్ మరో వికెట్ నష్టపోకుండా జాగ్రత్తగా ఆడుతోంది. ప్రస్తుతం 33 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 123 పరుగులుచేసింది మిచెల్‌మార్ష్ 30, ట్రావిస్‌హెడ్ 17పరుగులతో ఉన్నారు.

# అంతర్జాతీయ క్రికెట్‌కు బంగ్లా కెప్టెన్ గుడ్‌బై



**ఢాకా:** మూడునెలల్లో వన్డేప్రంచకప్‌జరగనుండగా అర్హతసాధించి, జట్లు ఆటగాళ్లను సమాయత్తం చేస్తుంటే కొన్ని జట్లు క్వాలిఫయర్స్‌తో తలపడుతున్నాయి. ఈసమయంలో బంగ్లాదేశ్ వన్డే జట్టు కెప్టెన్ తమిమ్ ఇక్బాల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌నుంచి వీడ్కోలుపలుకుతున్నట్లుప్రకటించాడు. దీనితో బంగ్లాక్రికెట్ అభిమానులు షాక్‌కు గురయ్యారు. ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా తొలి వన్డే మ్యాచ్‌లో డక్‌వర్త్‌లూయిస్ పద్దతిప్రకారం బంగ్లాదేశ్ 17 పరుగుల తేడాతో ఓడింది. మ్యాచ్ తర్వాత మీడియాతో తమిమ్ భావోద్వేగానికి గురయ్యాడు. తమ జట్టుకు కొత్తకెప్టెన్‌ను ఎంపికచేయాల్సిన తరుణం వచ్చిందన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. తమిమ్ ఇక్బాల్‌స్థానంలో కొత్తకెప్టెన్‌ను బంగ్లా క్రికెట్‌బోర్డు ఇంకా ప్రకటించలేదు. మళ్లీ షకిబ్ అల్‌హసన్‌కుగాని లిటన్‌దాస్‌కు కానీ కెప్టెన్సీ దక్కే ఛాన్స్ ఉంది. బంగ్లా ఆఫ్ఘనిస్తాన్ రెండోవన్డే మ్యాచ్ జులై 8న జరగనుంది. బంగ్లాదేశ్‌జట్టుకు 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించిన తమిమ్ ఇక్బాల్ అనతికాలంలో స్టార్‌గా ఎదిగాడు. అదే ఏడాదిజరిగిన వన్డే ప్రపంచకప్‌లో భారత్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించడంలో తమిమ్ కీలక పాత్రపోషించాడు. గత ఏడాది ఇదే సమయంలో అంతర్జాతీయ టి20 కెరీర్‌కు వీడ్కోలుపలికాడు. ఇప్పటివరకూ 70 టెస్టులు, 241 వన్డేలు, 78 టి20లను ఆడి మొత్తం 15వేలకుపైగా పరుగులుచేసాడు. అంతర్జాతీయంగా ప్రస్తుతం యాక్టివ్‌క్రికెటర్లలో వన్డేల్లో అత్యధికపరుగులుచేసిన మూడో ఆటగాడు తమిమ్‌ఇక్బాల్. కోహ్లీ 12,898, రోహిత్‌శర్మ 9825 పరుగులుమాత్రమేచేసారు.

# విండీస్ టి20 జట్టులోకి తిలక్‌వర్మ!



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ సిరీస్‌కు వెళుతున్న భారత్ జట్టులో తొలిసారి తెలుగు కుర్రోడు తిలక్‌వర్మకు ఛాన్స్ లభించింది. బిసిసిఐ చీఫ్‌సెలక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే అజిత్ అగార్కర్‌జట్టు ఎంపికలో తనదైన మార్కుచూపించాడు. వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌కు యువ ఆటగాళ్లతోకూడిన జట్టును ఎంపికచేసారు. సీనియర్ బ్యాటర్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీలకు మరోసారి టి20లనుంచి విశ్రాంతి కల్పించగా టీమిండియాకు హార్థిక్ పాండ్య నాయకత్వం వహించనున్నాడు. ఐపిఎల్ 2023లో ఆకట్టుకునేప్రదర్శనచేసిన యువప్లేయర్లు తిలక్‌వర్మ, యశస్వి జైస్వాల్‌లను వెస్టిండీస్‌తో టెస్టులకు కూడ ఆఎంపికచేయగా తిలక్‌వర్మకు మాత్రం టీమిండియానుంచి పిలుపు అందడం ఇదే తొలిసారి. గత ఐపిఎల్‌సీజన్‌లో రాజస్థాన్‌రాయల్స్ తరపున ఓపెనర్‌గా జైస్వాల్ చెలరేగిపోయాడు. ముంబయి ఇండియన్స్ విజయాల్లో తిలక్‌వర్మకీలకంగా ఉన్నాడు. యువపేసర్లు ముకేష్‌కుమార్, ఉమ్రాన్ మాలిక్‌లకు కూడా సెలక్టర్లు విండీస్ టూర్‌కు అవకాశం కల్పించారు. ఐపిఎల్‌లో సత్తాచాటిన రుతురాజ్ గైక్వాడ్, రింకూసింగ్, జితేశ్‌శర్మ, నితీష్‌రాణాలకు మాత్రం నిరాశే ఎదురయింది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ట్రిడాడ్‌లోని బ్రియాన్ లారా క్రికెట్ స్టేడియంలో ఆగస్టు 3న ఇరుజట్ల మధ్య తొలి టి20 మ్యాచ్‌జరగనుంది. తర్వాత రెండు మ్యాచ్‌లు గయానాలోని ప్రావిడెన్స్ స్టేడియంలోను, చివరి రెండుమ్యాచ్‌లె ఫ్లోరిడాలోజరగనున్నాయి.

# వాణిజ్యం

# టాటా గ్రూప్‌లో 38 మంది తొలగింపు

**ముంబై, జులై 6:** క్రమశిక్షణ విషయంలో అసలు రాజీపడని సంస్థ టాటా గ్రూప్. గత నెలలో ఉద్యోగాలు పొందేందుకు కొందరు తాయిలాలు తీసుకున్న విషయం బయటకు రావడంతో టిసిఎస్ చర్యలు చేపట్టింది. దేశీయ స్టీల్ దిగ్గజం టాటా స్టీల్ గత ఆర్థిక సంవత్సరంలో దుష్ప్రవర్తనకు పాల్పడిన 38 మంది ఉద్యోగులను తొలగించిందని టాటా గ్రూప్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ కంపెనీ ఎజిఎంలో తెలిపారు.




వీరిలో 35 మంది సైతిక ప్రవర్తన కారణంగా తొలగించబడగా, మిగిలిన ముగ్గురిని లైంగిక దుష్ప్రవర్తన కారణంగా ఉద్యోగాల నుంచి టాటా స్టీల్ తొలగించిందని వెల్లడించారు. విజిల్‌బ్లోయర్ ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత లోపాలను కంపెనీ దృష్టికి తీసుకువెళ్లామని టాటా గ్రూప్ చైర్మన్ పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 875 ఫిర్యాదులు అందగా వాటిలో 158 విజిల్‌బ్లోయర్‌లకు సంబంధించినవి. 48 భద్రతకు, 669 హెచ్‌ఆర్ అండ్ ప్రవర్తన సంబంధమైనవిగా వెల్లడైంది. ఉద్యోగులు తాము ఎదుర్కొనే ఎలాంటి సమస్య గురించైనా ఫిర్యాదు చేసేందుకు తాము ప్రోత్సహిస్తున్నామని చంద్రశేఖరన్ ఈ సందర్భంగా వెల్లడించారు. గత కొన్ని వారాలుగా టాటా గ్రూప్ కంపెనీ అయిన టిసిఎస్‌లో 100 కోట్ల రూపాయలకుపైగా విలువైన ఉద్యోగాల కుంభకోణం బయటపడిన సంగతి విదితమే. ఆర్‌ఎంజి గ్లోబల్ హెడ్, ఇఎస్ చక్రవర్తి, ఇతర ఉన్నత హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్‌లు ఉద్యోగాలకు బదులుగా స్టాఫింగ్ సంస్థల నుంచి కమీషన్‌లను స్వీకరిస్తున్నట్లు కంపెనీలోని ఒక విజిల్‌బ్లోయర్ కంపెనీ సిఇఒ, సిఒఒకి లేఖ రాయడంతో అసలు విషయం బయటపడింది. దీంతో టిసిఎస్ ఆరు స్టాఫింగ్ సంస్థలపై వేటు వేసింది.

# లిక్విడిటీ కోసం అదానీ వాటాల కుదింపు




**ముంబై, జులై 6:** చాలా కాలంగా అదానీ గ్రూప్ నిధుల కోసం వేటాడుతూనే ఉంది. హిండెన్‌బర్గ్ నివేదికతో కొన్నిరుణాలను ముందస్తుగా చెల్లించడంతో నిధులు అత్యవసరంగా మారాయి. ఈ క్రమంలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇతర వ్యాపార యూనిట్లలో పెట్టుబడి పెట్టడానికి లిక్విడిటీ బఫర్‌ను రూపొందించడానికి గ్రూప్ ప్రమోటర్లు ప్లాన్ చేస్తున్నారు. ఈ క్రమంలో అదానీ కంపెనీలో తమకు ఉన్న హోల్డింగ్‌లను తగ్గించడాన్ని కొనసాగించడంపై దృష్టి సారిస్తున్నారు. అదానీ ప్రమోటర్లు ఇప్పటికే దాదాపు 3 బిలియన్ డాలర్ల విలువైన హోల్డింగ్‌లను అమెరికాకు చెందిన జిక్యూజి భాగస్వాములకు విక్రయించారు. సెప్టెంబర్ నాటికి పూర్తి కావాల్సిన పశ్చిమాసియా ఆధారిత ఫండ్‌తో చర్చలతో సహా అదనపు వాటాల విక్రయం గురించి వారు ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లతో చర్చలు జరుపుతున్నారు. ప్రైమరీ అండ్‌సెకండరీ సేల్ ప్రాతిపదికన వాటాల విక్రయం చేయాలని ప్రమోటర్లు సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు అంతర్గత తెలిసిందే. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా కొనసాగుతున్న అనిశ్చితపెట్టుబడి వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరాలకు తగిన నగదు నిల్వలు ఉండేలా చూసుకునే క్రమంలో ఈ చర్యలను ప్రారంభించినట్లు తెలుస్తోంది. తద్వారా లిక్విడిటీ బఫర్ కొత్త అవకాశాలను ఉపయోగించుకోవడానికి, వివిధ కంపెనీలలో ఈక్విటీని నింపడానికి, కంపెనీలు రుణంపై ఆధారపడడాన్ని తగ్గించడానికి ఉపయోగించపడుతుందని వారు భావిస్తున్నారు. అదానీ గ్రీన్ ఎనర్జీ, ఎసిసి లిమిటెడ్ మినహా అన్ని గ్రూప్ లిస్టెడ్‌కంపెనీల్లో అదానీ కుటుంబానికి 60శాతానికిపైగా వాటాలున్నాయి.

# 37% పెరిగిన పేటిఎం లాభాలు




**న్యూఢిల్లీ, జులై 6:** పేటిఎం బ్రాండ్ ఫిన్‌టెక్ దిగ్గజం వన్97 కమ్యూనికేషన్ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ప్రోత్సాహక పనితీరు ప్రదర్శించింది. ఏప్రిల్-జూన్‌లో స్థూల వాణిజ్య విలువ (జిఎంవి) 37శాతం పెరిగి రూ.4.05 లక్షల కోట్లకు చేరినట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది మొదటి త్రైమాసికంలో రూ.2.96 లక్షల కోట్లుగా నమోదైంది. కంపెనీ ప్లాట్‌ఫామ్ ద్వారా వ్యాపారస్తులకు జరిగిన చెల్లింపుల విలువను జిఎంవిగా పేర్కొనే విషయం విదితమే. కాగా పేటిఎం ద్వారా పంపిణీ అయిన రుణాలు 2.5 రెట్లు పెరిగి 14,845 కోట్ల రూపాయలకు చేరినట్లు కంపెనీ పేర్కొంది. గతేడాది మొదటి త్రైమాసికంలో 5,554 కోట్ల రూపాయలు రుణాలు పంపిణీ కాగా, వీటి పరిమాణం కూడా 85 లక్షల నుంచి 51శాతం పెరిగి 1.28 కోట్ల రూపాయలకు చేరినట్లు తెలియచేసింది.

# లక్షలు దాటుతున్న మెటా థ్రెడ్స్ యూజర్లు




**వాషింగ్టన్, జులై 6:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అధీనంలోని ప్రముఖ మైక్రోబ్లాగింగ్ సైట్ 'ట్విట్టర్'కి పోటీగా సోషల్ మీడియా దిగ్గజం మెటా ఓ కొత్త యాప్‌ను పరిచయం చేసిన విషయం విదితమే. థ్రెడ్స్ పేరుతో విడుదలైన ఈ యాప్ ఇటీవలే అందుబాటులోకి వచ్చింది. దీనిని ప్రస్తుతం ఐఒఎస్, ఆండ్రాయిడ్ వినియోగదారులు ఉపయోగించవచ్చు. నివేదికల ప్రకారం, థ్రెడ్స్ యాప్ విడుదలైన కేవలం 2 గంటల్లో 20 లక్షల మంది, 4 గంటల్లో 50 లక్షల మంది అకౌంట్స్ ఓపెన్ చేశారు. ఈ విషయాన్ని మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ స్వయంగా వెల్లడించారు. ట్విట్టర్ మాదిరిగా ఉండే ఫీచర్స్ కలిగిన మెటా కొత్త యాప్ ఇన్‌స్టాగ్రామ్‌ను అనుసంధానంగా ఉంటుంది. కావున ఇన్‌స్టాగ్రామ్ యూజర్లు తమ యూజర్ నేమ్ కొనసాగించొచ్చు. పరిస్థితులను చూస్తుంటే థ్రెడ్స్ యాప్ ఖాతాదారుల సంఖ్య త్వరలోనే ట్విట్టర్‌ను అధిగమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఇన్‌స్టాలో ఫాలో అవుతున్న అకౌంట్స్ కొత్త యాప్‌లోనూ అనుసరించే అవకాశం ఉంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జులై 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. తాజాగా మరో సరికొత్త మైలురాయిని అందుకున్నాయి. రిలయన్స్, మహీంద్రాఅండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు ముందుకు నడిపించాయి. దీంతో బిఎస్‌ఇలో నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.300 లక్షల కోట్లు దాటింది. చివరికి సెన్సెక్స్ 339.60 పాయింట్లు పెరిగి 65,785.64 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 98.80 పాయింట్లు పెరిగి 19,497.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 25 పైసలు పెరిగి 82.50 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టాటా మోటార్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సెంకో గోల్డ్ ఐపిఒకు అనూహ్య స్పందన లభించింది. చివరి రోజైన గురువారం మార్కెట్ ముగిసే సమయానికి 59 రెట్ల అధికంగా బిడ్లు దాఖలయ్యాయి. క్యూఐబి కేటగిరీలో 137 రెట్లు, ఎన్ఐఐ కోటాలో 62 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కోటాలో 14 రెట్లు చొప్పున బిడ్లు దాఖలయ్యాయి. ఈ ఐపిఒ ద్వారా రూ.405 కోట్లను సేకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. షేర్ల ధరల శ్రేణిని రూ.301-317గా కంపెనీ నిర్ణయించింది.

# ప్రభుత్వానికి బ్యాంకు ఆఫ్ ఇండియా డివిడెండ్

**న్యూఢిల్లీ, జులై 6:** గత ఆర్థిక సంవత్సరానికి గాను పిఎస్‌యు, బ్యాంకు ఆఫ్ ఇండియా (బిఒఐ) ప్రభుత్వానికి డివిడెండ్ చెల్లించింది. షేరుకి రూ.2 చొప్పున ప్రభుత్వానికి రూ.668 కోట్లకుపైగా అందించింది. బ్యాంకు ఎండి రజనీష్ కర్ణాటక ఆర్థిక సర్వీసుల కార్యదర్శి వివేక్ జోషి సమక్షంలో డివిడెండ్ చెక్కును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అందచేశారు. 2023 మే 30న బ్యాంకు డైరెక్టర్ల బోర్డు షేరుకి 20 శాతం చొప్పున డివిడెండ్ చెల్లించేందుకు అంగీకరించింది. గతేడాది బిఒఐ నికర లాభం 18శాతానికిపైగా పెరిగి 4,023 కోట్ల రూపాయలకు చేరింది. అంతకుముందు యేడాదిలో 3,405 కోట్ల రూపాయలు మాత్రమే ఆర్జించింది. మార్చితో ముగిసిన




గతేడాది బ్యాంకు నిర్వహణ లాభం 34శాతం పెరిగి 9,988 కోట్ల రూపాయలకు చేరింది.

# ఫార్మసీ బిజినెస్‌లోకి రిలయన్స్!

**న్యూఢిల్లీ, జులై 6:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని భారీ వ్యాపార సమ్మేళనం రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వివిధ రంగాలకు విస్తరిస్తోంది. పెద్ద పెద్ద అంతర్జాతీయ బ్రాండ్‌లను భారత్‌కు తీసుకొస్తోంది. వాటితో భాగస్వామ్యం చేసుకుని విభిన్న వ్యాపారాల్లోకి అడుగు పెడుతోంది. ఈ సారి యుకెకి చెందిన వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ అనే భారీ ఫార్మాస్యూటికల్ కంపెనీతో ఒప్పందాన్ని చేసుకుంటోంది. వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ అనేది యునైటెడ్ కింగ్‌డమ్ కేంద్రంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న మల్టీ ఒలియన్ డాలర్ల కంపెనీ. దీన్ని కొనుగోలు



చేసిన మెడికల్ స్టోర్‌లు, ఫార్మా వ్యాపారాన్ని భారతదేశానికి తీసుకురావడానికి ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎత్తుగడలు వేస్తోంది. ఈ మేరకు వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్‌తో ఒప్పందం కుదుర్చుకుని దానికి సంబంధించిన అంతర్జాతీయ మెడిస్టోర్‌లను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉంది. ఇందుకోసం యుకే కంపెనీకి అంబానీ భారీ మొత్తంలోనే ఆఫర్ చేసినట్లు ఒక నివేదిక వెల్లడించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ బ్రిటన్, యుఎస్‌లో ఉన్న ప్రముఖ ఫార్మాస్యూటికల్ చైన్ స్టోర్‌లను కొనుగోలు చేయడానికి యుఎస్ ఆధారిత ప్రైవేట్ ఈక్విటీ సంస్థ అపోలో గ్లోబల్ మేనేజ్‌మెంట్ ఐఎన్‌సి సంస్థతో ఒక కన్సార్టియంను ఏర్పాటు చేస్తోంది. ఫార్మా బ్రాండ్ స్టోర్‌లను కొనుగోలు చేయడానికి వాల్‌గ్రీన్స్‌తో భారీ ఒప్పందాన్ని కుదుర్చుకున్న రిలయన్స్, ఇందుకోసం భారీ మొత్తాన్ని ముట్టజెప్పేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వాల్‌గ్రీన్స్ కంపెనీ విలువ సుమారు 6.5 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే ఇది భారతీయ కరెన్సీలో దాదాపు రూ.53,600 కోట్లు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14